

ఆమె రాచరిక
సౌందర్య రహస్యం
ఐటెక్స్
సౌందర్య సాధనములు
ముప్పై
సంవత్సరములకు
పైగా ప్రసిద్ధి
చెందిన సౌందర్య
పరికరాలు
EYETEX
EYETEX BINDI
EYETEX BINDI
EYETEX-DELUXE BINDI PENCIL
Aravind Laboratories
MADRAS-33


# ఎంబ్రాయిడరీ చేసి ఏవస్తువైనా సరే మనోహరంగా రూపొందించవచ్చు.

## ఆ ఎంబ్రాయిడరీని కోట్సు ఎంకర్ దారాలు సంవత్సరాలు గడచినా తళతళగా క్రొత్తగానే ఉంచుతాయి!



శ్రేష్ఠమైన ప్రత్తినుండి మాత్రమే లభ్యమయే తళతళలు, బలముతో కూడిన కోట్సు ఎంకర్ ఎంబ్రాయిడరీ దారాలు అద్భుతమైన ఫలితాలనిస్తాయి. ఎన్నిసార్లు ఉతికినా సరే, చెక్కు చెదరకుండా తళతళగా శోభించే రకరకాల అందమైన, మనసుకు హత్తుకుపోయే ముదురు రంగులలోనుండి మీరు ఎన్నిక చేసుకోవచ్చు.

కోట్సు ఎంకర్ అనేక ప్రయోజనాలుగలది. చేతితోనూ, మెషీన్‌తోనూ కూడా ఎంబ్రాయిడరీ చేసేందుకుగాను అనేక రకాల ప్రత్యేకమైన దారాలు లభిస్తాయి. అంతే కాదు, కోట్సు ఎంకర్ ప్రచురణలలో భావనోద్దీపితమైన ఎన్నో క్రొత్త క్రొత్త నమూనాలు కూడా! మీరు ఎంబ్రాయిడరీ చేసుకోవటానికి గాసీ లేక ఎంబ్రాయిడరీ చేసిన వస్తువులను, బట్టలను కొనేటప్పుడు గానీ కోట్సు ఎంకర్ దారాలనే కోరండి.





ఎంకర్

ఎంబ్రాయిడరీ దారాల ఉత్పత్తిదారులు

కోట్సు

ఉత్తమమైన దారములను ఉత్పత్తిచేయువారు

# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 24-5-1974
శ్రీఆనందనామ సం. జ్యేష్ఠమాస శు. తదియ
సంపుటము : 67 సంచిక : 39
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3
సంవత్సర చందా – రు. 31-20 పై.
ఆరుమాసాల చందా – రు. 15-60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

## విషయానుక్రమణిక

ముఖచిత్రం :
'అల్లూరి సీతారామరాజు'లో మంజుల

**కథలు :**



**సీరియల్ కథలు :**



**వ్యాసాలు, శీర్షికలు :**







# తక్షణము సౌఖ్యమునిచ్చే పౌడరు:




క్రొత్త జాన్సన్స్*

## మెంథొలేటెడ్ పౌడరు


వేసవి కాలము వచ్చింది. దానితో బాధలనూ తెచ్చింది. మీకు చెమటపడుతుంది, ఉక్కపోస్తుంది, చికాకుతో గిలగిలలాడతారు. ఇప్పుడు, వేసవి వేడిని పోగొట్టుటకు ఒక సత్వరమైన, క్రొత్త పద్ధతి ఉంది. అదే జాన్సన్స్ మెంథొలేటెడ్ పౌడరు. వెంటనే ఉపశమనమును కలిగిస్తుంది. కొంచెము పౌడరును జల్లుకోండి, ఒళ్లంతా జల్లుకోండి. మెంథాల్ యొక్క చల్లదనపు అనుభవము మీకు తక్షణమే కలుగుతుంది ఎందుకంటె, అది చెమటను పీలుస్తుంది, వేసవిలో కలిగే చెమటకాయల మరియు యితర అసౌఖ్యములనుండి మీ చర్మమునకు ఉపశమనము కలుగుతుంది. జాన్సన్స్ మెంథొలేటెడ్ పౌడరు— తక్షణము సౌఖ్యమునిచ్చే క్రొత్త పౌడరు. రోజంతా సౌఖ్యముగా ఉండుటకు దానిని క్రమంగా వాడండి. జాన్సన్స్ మెంథొలేటెడ్ పౌడరును నేడే కొనండి. ఇంత మంచి పౌడరు ఉండగా వేసవిలో ఎవరూ బాధ పడనక్కరలేదు.

**తక్షణము సౌఖ్యమునిచ్చే పౌడరుతో వేసవి బాధలను పోగొట్టుకోండి.**

* ట్రేడ్ మార్కు కాపిరైట్ జాన్సన్ & జాన్సన్

జాన్సన్ & జాన్సన్

—లోకం పోకడ——ఊమెన్—




# ఉత్తరాలు

## వివస్త్ర వినోదం

నేడు పలుచోట్ల నగ్న సంచారము ఎక్కువ అయినది. దీనికి కారణము తెలియదు. వీరుమన పూర్వీకులను గుర్తు చేస్తున్నారు. నగ్నసంచారము కూడ ఫాషన్‌లలో ఒక భాగముగా తయారుకాకముందే మన ప్రభుత్వమువారు సత్వర చర్యలు తీసుకుంటే బాగుండును. లేక పోతే నగ్నసంచారము వాడవాడలా వ్యాపించి ఒక ఫాషన్‌గా తయారగును.

ఆర్వేటి జగదీష్‌గుప్త, (కర్నూలు)

## పరీక్షల్లో కల్తీ

3—5—74 ఆంధ్రసచిత్రవారపత్రికలో శ్రీ మద్దిసెట్టి పీతాంబరరావుగారు వ్రాసిన ఉత్తరం. "పరీక్షలలో కల్తీ" విమర్శ చదివేక, యీ ప్రతివిమర్శ వ్రాస్తున్నాను.

శ్రీ తిరుమల రామచంద్రగారు. ఉత్తమ సంస్కారంతో లోకపుతీరు తెన్నులు తెలుసుకున్నవారు. మంచి రచయిత! అంతేకాదు నగ్నసత్యాలను. తెలిపేవక్కాని వ్యాసరచయిత! వీరి హైదరాబాద్ నోట్‌బుక్ శీర్షిక పత్రికకే మకుటాయమానం!

ఇక.....పరీక్షలలో కల్తీ జరిగిన దానికి,ఇంకా ఇతర రంగాలలో కల్తీ జరిగిన దానికి చాలా వ్యత్యాసముంది అంటూ పరీక్షల కల్తీని గుర్తించికూడ శ్రీ రావుగారు "విద్యార్థులకు ప్రోత్సాహ రహితమైన వాక్కులు రాయటం శ్రీ తిరుమల రామచంద్రగారికి సమంజసముకాదు" అంటూ వ్రాసి దానిని బట్టి వారి భావవైరుధ్యం స్పష్టంగా కనిపిస్తుంది.

యీ నాడు దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న విద్యావిధానాలలోని లోపాలు, విద్యార్థులలోని (అందరూకారు! గాని ఎక్కువ సంఖ్యలో) విశృంఖలత గమనించినప్పుడు శ్రీ తిరుమలవారి వ్యాసం ఉచితమైనదని అంగీకరించక తప్పదు. ఈ అనిశ్చిత పరిస్థితి తొలగించుకునేందుకు శ్రీ బి రామరాజుగారి వంటి అధ్యాపక శిరోమణులు, విద్యా సంరక్షకులు ఎందరైనా అవసర మనిపిస్తుంది. వ్యక్తిపరంగా గాని సమాజపరంగా గాని "పతనం" సంభవించినప్పుడు పరోక్షంగా కారకులు అనేకులుంటారు.

ఎం. ఎ. రావు, (ఖరగ్‌పూర్.)

## మినీ ఇంటర్‌వ్యూ

3—5—'74 పత్రికలో "మినీ యింటర్‌వ్యూ" శీర్షికలో మానేపల్లి బాలకృష్ణగారు అమ్మాయిలను ఏడ్పించడంలో తనకున్న ప్రతిభను, ఆ ప్రతిభకు "హాబీ" అని పేరుపెట్టడం శోచనీయం. ప్రొఫెసర్ కావాలనే ఆశయుండున్నవారికి ఈ 'హాబీ' హా స్పెషల్ క్వాలిఫికేషన్ కాబోలు!

గుమ్మడి ప్రేమచంద్ (వేమూరు) ●

# హైదరాబాద్ నోట్ బుక్

— తిరుమల రామచంద్ర.

### ఆచార్య సింగారవేలనార్ :

"ఆర్య ద్రావిడ భేదాలు నేనునమ్మను. ఆర్యులు ద్రావిడులు ఒకే వర్గంవారు. అందువల్లనే ఇద్దరి మతమూ, సంస్కృతీ ఒక్కటే. ఆసేతు శీతనగం వ్యాపించిన సంస్కృతే దీనికి తార్కాణం. ద్రావిడులు, ఆర్యులు కొంచెం ముందువెనుకలుగా మన దేశానికి వచ్చివుంటారు. కాని ఒకవర్గంవారే" అన్నారు. ఆచార్య సింగారవేలనార్ దృఢమైన గొంతుకతో, మెరిసే కన్నులతో, ప్రశాంత పద్ధతితో. అవును! ఈ ఆర్య ద్రావిడభేదాలు పాశ్చాత్య పాలకులు విభజించి పాలించాలనే రాజనీతితో సృష్టించినవి కాక మరేమిటి? సింగారవేలనార్‌వంటి తత్వజ్ఞులు ఈ విభేదాలు పోగొట్టటానికి ఎంతో చేయాలి అనిపించింది. చామనఛాయ మేను, గుబురు మీసాలు, స్థిరమైన సిద్ధాంతాలతో మెరిసేకళ్ళు, తమిళజాతికి సహజమైన, పాండిత్యంతో పరిపక్వమైన వినయభరం, తమిళసాహిత్యానికి సహస్రాబ్దాలుగా సేవచేసిన పిళ్ళయి వంశపరంపరతో వచ్చిన విశిష్ట సంస్కార కాంతి రేఖలవంటి ధవళధవళ విభూతి రేఖలతో వెలిగే విశాలఫాలం వీటన్నిటివల్ల సహజంగాపొట్టి అయినా ఎంతో ఎత్తుగా కనిపిస్తారు సింగారవేలనార్. ఉస్మానియా విశ్వవిద్యాలయం తమిళ ప్రొఫెసర్ సింగారవేలనార్ దక్షిణఆర్కాటు జిల్లా అరియకొట్టి గ్రామంలో జన్మించి 1951 లో అణ్ణామలై విశ్వవిద్యాలయంలో తమిళ ఎం.ఏ లో ఉత్తీర్ణులై, ఆ సంవత్సరమే హైదరాబాద్‌కు వచ్చి తమిళోపన్యాసకులుగా చేరి, ప్రస్తుతం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసరుగా సేవచేస్తున్నారు. దాదాపు తరంగా తెలుగుదేశంలో ఉన్నందున తెలుగు, హిందీ బాగా వచ్చు. మలయాళం, మాట్లాడగలరు. సంగం సాహిత్యంతో అపారపరిశోధనచేసినారు. "తిరుక్కురల్ చారిత్రక వ్యాకరణం" అనే విషయమై సిద్ధాంత వ్యాసంవ్రాసి 1930 లో డాక్టరేట్ పొందారు. శిలప్పదికారకావ్యం పరిశోధించి "శిలంబువోలి" అనే పేరు మూడు గ్రంథాలు వెలువరించారు. తులసీదాస్ వాల్మీకి—కంబరామాయణాల తులనాత్మక పరిశీలన చేశారు. సంగం సాహిత్యం పదకోశం సిద్ధపరిచారు. ప్రస్తుతం మణిమేఖలై కావ్యపరిశీలన చేస్తున్నారు. ఈయనకు ఆంధ్రప్రదేశ్‌లోని తమిళ సంఘాలు "శిలంబుమణి" అని బిరుదమిచ్చారు. తమిళసాహిత్యంలోని వీరరసం, శృంగార రసం, ఆర్యాద్రావిడులు ఒక్కటే మొదలయిన వీరి అపూర్వ వ్యాసాలు తెలుగు మరాటీలలో ప్రచురితమయాయి. "500 పదాలు 30 విభిన్న వాక్య పద్ధతులు తెలుసుకొంటే ఏ భాషనైనా సాధారణ వ్యవహారానికి నేర్వవచ్చు. తమిళభాష నేర్వడానికి కాంటెక్స్ట్ పద్ధతి—సంభాషణ పద్ధతులతో కొత్త విధానం కనిపెట్టాను. పాటాలు వ్రాశాను. దీనిని మాస్కో విశ్వవిద్యాలయం ఆమోదించింది." అన్నారు ఈయన దీనిని ఆంధ్రులు వినియోగించుకోవాలి. "ఈ విశ్వ విద్యాలయంలో అన్ని భారతీయ భాషల శాఖలగా వున్నాయి. కనుక పరిశోధనకు ఇంతమంచి స్థలం మరొకటి లేదు. అంతేకాక తెలుగువారి సహజమైన సద్గుణాలు నాకు బాగా నచ్చాయి. అందువల్ల ఇక్కడే స్థిరపడ దలిచాను" అన్నారు సింగారవేలనార్. సతీమణి శ్రీమతి సత్యభామాదేవి అదే మాటే అన్నారు. ఉదయం స్నానాదికాలు ముగించి పూజచేయనిదే ఇల్లుకదలరు "మనస్సుకు ప్రశాంతికలిగించేది పూజకు మించి మరొకటిలేదు" అంటారు ఆస్తిక్యమూర్తి సింగారవేలనార్.

### భువన విజయం ఎందుకు ?

జంటనగరాలలో "భువన విజయం" అనే పేర కృష్ణరాయల సాహిత్య గోష్టి అనుకరణం జరుగడం పరిపాటి అయింది. చారిత్రకంగా భట్టుమూర్తి, తెనాలి రామలింగడు కృష్ణరాయల ఆస్థాన కవులు కాకపోయినా, పండితులు భువన విజయంలో వారిని చేర్చడం ప్రజలను పెడదారి పట్టించడమే చారిత్రక సత్యాలను జనానికి చెప్పడం, సరైన మార్గంలో వారిని నడపడం లక్ష్యం కావలసిన విద్వాంసులు గొర్రెదాటుగా, ఇలాటి పనులు చేయడం న్యాయం కాదు.

### 'సబ్‌వే'లు అవసరం :

రాకపోకల ఒత్తిడిని తొలగించడానికి ఆబిద్ షాప్ చౌరస్తాను వెడల్పు చేయడానికి పురపాలక సంఘంవారు ఆలోచించడం సముచితమే. కాని ఇలాటివి తాత్కాలిక దృష్టితోకాక, శాశ్వతదూర దృష్టితో చూడాలి. ఆబిద్‌చౌరస్తా, సుల్తాన్ బజార్ చౌరస్తా, గౌళిగూడ చౌరస్తా, మదీనచౌరస్తా, సెక్రటేరియట్ తీన్‌రస్తాలలో "సబ్‌వే"లు అవసరం. వ్యయ సాధ్యమయినా ఈ విషయం ఆలోచించాలి.

### తులనాత్మక దృష్టి ఎప్పుడు ?

కేంద్రమంత్రిణి శ్రీమతి సరోజినీ మహిషి ఏప్రిల్ 28న భారతీయ విద్యాభవన్ స్నాతకోపన్యాసంలో

(46 వ పేజీ చూడండి)

## * ఆంధ్రపత్రిక సిబ్బంది జరుపుకున్న వజ్రోత్సవ వేడుకలు *

ఆంధ్రపత్రిక (డైలీ) స్థాపించి 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా విజయవాడలోని రోటరీ ఆడిటోరియంలో మే 1న ఆంధ్రపత్రిక సిబ్బంది నేత్ర పర్వంగా వజ్రోత్సవాలు జరుపుకున్నారు.

ఉత్సవాల వేదికపై శ్రీయుతులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, శివలెంక శంభుప్రసాద్‌గార్ల ఛాయాచిత్రాలను పూలమాలలతో అలంకరించారు.

శాసన మండలి మాజీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథులుగా రాష్ట్ర మంత్రులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీ భట్టం శ్రీరామమూర్తి, ఆకాశవాణి విజయవాడ కేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు, డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

అధ్యక్షులకు ప్రధాన అతిథులకు సిబ్బంది తరపున శ్రీ వి. వి. నరసింహారావు స్వాగతం పలికారు.

శ్రీ పి. వెంకటరావు, శ్రీ ఎం. మాధవరావు, శ్రీ కె. రంగారావు, శ్రీ టి. ఎం. శేషశయనరాం నాయుడు పుష్పమాలలు సమర్పించారు.

ఆంధ్రపత్రిక సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. డి. వీరభద్రం వందన సమర్పణ చేశారు.

ఆరోజు సాయంత్రం రోటరీ ఆడిటోరియంలో ఆంధ్రపత్రిక కళాసమితికి శ్రీ రజనీకాంతరావు ప్రారంభోత్సవముచేశారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, మద్రాసు ప్రెస్‌లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ప్రసంగించారు. శ్రీ శిష్ట్ల బ్రహ్మానందం పంచరత్నాలను చదివారు.

శ్రీమతి ఎ. సుశీల పాట పాడగా చిరంజీవులు హేమ, శ్యామ, శశి నృత్యం చేశారు. తదుపరి ఆంధ్రపత్రిక సిబ్బంది "మేమూ బ్రతకాలి" నాటకం ప్రదర్శించారు. రచయిత శ్రీ సి. కనకాంబరరాజు దర్శకత్వం నిర్వహించారు. నాటకంలో శ్రీ వి. వి. నరసరాజు, శ్రీ ఇ. కృష్ణారావు, శ్రీ ఎం. విజయకుమార్, శ్రీ టి. ఆర్. నాయుడు, శ్రీ యు. సాంబశివరాజు, కుమారి విజయ, చక్కగా నటించారు. మైక్సు, లైటింగ్‌ను రాజు బ్రదర్సు బాగా నిర్వహించారు. ఆర్కెస్ట్రా శ్రీయుతులు జి గనేశ్, పి. ఆంతోనిరాజు, సుందర్‌రాజు నిర్వహించారు. శ్రీ కె. సూర్యనారాయణ మంచి నేపధ్యగానం చేశారు.

# జీవితమా-నటనా

## ఆనందమోహన్

“నిజం మామయ్యా, నాకు క్రిందటి వారమే ఆ సూచనలు కనబడ్డాయి. కాని కొన్ని రోజులాగితే మంచిదని ఈ వారందాకా ఆగాను. అది ఈ రోజు స్పష్టంగా కనపడు తున్నది. అందుకే....యిప్పుడు నాకు తెలిసిన సీనియర్ డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్తున్నాను...”

ఆయన కుర్చీలోంచి లేచి సురేష్ చేతులు పట్టుకున్నారు.

“. ... ... బాబూ!...ఎంత శుభవార్త చెప్పావు! ...ఇదే గనుక నిజమైతే..”

“బావా!”లత పిలుపుతో ఆయన వాక్యం పూర్తి చేయలేదు.

సురేష్‌లేచి ఆయనతో ఏదో మాట్లాడి బయటకు వెళ్ళిపోయాడు.

హాస్పిటల్‌లోకి అడుగు పెడుతుంటే “ఎందుకు” అని అడిగింది లత.

“మాట్లాడక చెప్పిందల్లా చేయి” అన్నాడు సురేష్.

లత బుద్ధిగా డాక్టరు చేత పరీక్ష చేయించుకుంది. ఫలితం సురేష్ వూహించింది నిజమయింది.

* * *

“నీ సలహా సమస్యయింది”— సురేష్ అన్నాడు.

“ఏమిటి?” మను అన్నాడు ఆశ్చర్యంగా.

“లతకు జబ్బు నయమయింది. ఇకామె మామూలుగా జీవించగలదు.” కుర్చీలో కూర్చుని తలపట్టుకున్నాడు సురేష్.

“నిజమే !” అతని నోట్లో సిగరెట్ జారింది.

“నిజం మనూ! ఇప్పుడు నాకేం చేయాలో తోచటంలేదు. ” చూపుడు వేలితో బల్లకొనప్రాస్తూ అన్నాడు.

“ఏమిటి నువ్వంటున్నది?” మను కనుబొమలు ముడుచుకున్నాడు.

“అవునురా . లత ఆరోగ్యంలో మార్పు వచ్చింది. బహుశా అది ఆనందంగా ఉండటం వలన వచ్చింది. ఏది ఏమయినా ఇకామె ఆరోగ్యకరమైన స్త్రీ. కలకాలం బ్రతుకుతుంది.” కాసేపు ఆగిపోయాడు సురేష్. తిరిగి, “ ఇప్పుడు కాకపోయినా కొన్నాళ్ళకయినా నన్ను పెండ్లి చేసికోమని అడుగుతుంది. నేనేమని సమాధానం చెప్పగలను? ఆమె ప్రేమనుండి నేనే విధంగా విముక్తుడనవుతాను? ఆ సంకెళ్ళనుండి నన్ను నేనెలా విడిపించుకోగలను? ఆ నాడూ నువ్వే సలహా యిచ్చావు. . . ఈ రోజూ నీవే యివ్వాలి..” ఆగి పోయాడు సురేష్. ఎన్నడూ లేనంత దిగులు అతనిలో నిండింది. వూహ తెలిసినప్పటినుండి అతడి

(గత సంచిక తరువాయి)

కింత, సమస్య ఎదురు కాలేదు. బహుశా ఆ దిగులు చాలా రోజులనుంచి ఉన్నట్టుంది!

—అన్నీ అతనిలో చూశాడు మను.

“నీలో వున్న బేలతనమే, అది! ఏదయినా సంతోషము కలిగితే యిట్టే ఉప్పొంగి పోతావు. ఏదయినా దుఃఖం వస్తే యిట్టే నీర్సపడి పోతావు. అదే. ..అదే . . పనికి రాదు. జీవితంలో నువ్వు నడవటానికి అదే మాత్రం తోడ్పడదు. ముందు నీవు సంతోషంగా వుండు. ఏదో దారి ఉండకపోదు. నెమ్మదిగా అన్నాడు మను.

“కాదు మనూ! నీవేమైనా చెప్పు. ఇది నాకు పెద్ద దిగులై కూర్చుంది. నిన్ను ప్రార్థిస్తున్నాను ఈ వూబిలోనుంచి నన్ను బయటకు లాగు.”

“అరే!? యూ పూల్! నేను చెప్పేదేమిటి? నువ్వు ముందా దిగులులోంచి బయటకు రా. ” చిరాగ్గా మందలిస్తూ అన్నాడు మను.

సురేష్ వుస్సూరుమంటూ కుర్చీలో జారగిలపడ్డాడు.

మను ఆలోచిస్తూ సిగరెట్లు ఏకధాటిగా తాగుతున్నాడు. చాలా సేపు యిద్దరూ మవునంగా వుండి పోయారు.

“నాకొకటి తడుతున్నది.” సురేష్ వంక చూస్తూ అన్నాడు, మను.

“ఏమిటి? ” ఆత్రంగా అడిగాడు సురేష్.

“తిరిగి నీవు నటించాల్సి ఉంది”— సందేహంగా అన్నాడు మను.

“తిరిగి నేనా. . . ఇంక నాకు నటించే శక్తి. . . వోపికా లేవు. నాకేమి బాధలేకుండా. . . ఆ బంధం నుండి విముక్తుడనయ్యే సలహా యివ్వు”—బాధగా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చుకున్నాడు సురేష్.

“లేదు ... సురేష్. . ఇంకొక మార్గం లేదు. నీవు ప్రేమించిన మా చెల్లిని వివాహం చేసుకోవాలంటే నేను చెప్పే సలహా పాటించు”—నీరసంగా కూర్చుండి పోయాడు సురేష్.

“చెప్తా విను సురేష్, నీవు లతనుండి వేరు కావాలంటే, ఆమెకు నీ మీద అసహ్యం కలగాలి. అంటే నీవు చెడుగా ప్రవర్తించాలి. దీనివలన ఆమెకు సడన్‌గా షాక్ కూడ తగలదు.

చూడు సురేష్... “ఈ ప్రపంచంలో మంచివాడివని అనిపించుకోవడం ఎంత కష్టమో, చెడ్డవాడివనిపించుకోవడం అంత తేలిక .” ఆగి సురేష్‌వంక చూశాడు మను. అతడు ఎటో శూన్యంలోనికి చూస్తున్నాడు సర్వం కోల్పోయిన మనిషిలాగ.

‘చూడ్రా. . సంతోషంగా కలతలేని మనసుతో జీవించే జీవితం బ్రతుకు కాదు. ఒక లెక్క మనం చేశామంటే దానికి వెంటనే సమాధానం వస్తే అప్పటికి బాగానే వుంటుంది. ఆ సంతోషం వేరు. అదే లెక్కకు ఆన్సర్ అపుడు రాక, దాని ఆన్సర్ కోసం ట్రై చేసి చేసి చేయగా వచ్చిందనుకో. . అప్పటి ఆనందం వేరు. అదీగాక ఆ లెక్క జీవితంలో ఎపుడు చేయమన్నా చేయగల అనుభవాన్ని కలిగి ఉంటావు. జీవితం అంతా . . ఎగుడు, దిగుడు లేకుండా సాగిపోతె అందులో తీపెలేదు. అనుభవం పొందలేవు. యిపుడు కష్టాలు వస్తేనే, తిరిగి అవి రాకుండా ముందుచూపులో భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోగలవ్. నాకా అదృష్టం లేదు. అందుకే నిన్ను అభినందిస్తున్నాను.” అతని భుజంమీద చరిచాడు మను. మనూ కుదింపుకు ఉలిక్కి పడ్డ సురేష్ అతనివైపు చూశాడు.

“ఇంతకీ నేనేం చేయాలి”—సురేష్.

“నీవు తాగుబోతువయినట్లు, పేకాట నీకు అలవాటున్నట్లు, ఎవర్తినో వెంటబెట్టుకుని తిరుగుతున్నట్లు, తరుచూ. . వేశ్యల దగ్గరకు వెళ్తున్నట్లు కథలు సృష్టించాలి”— సురేష్‌లో చలనం లేదు

“ఎలా” అదో రకంగా అన్నాడు సురేష్.

“చెప్తా”— కుర్చీలో కూర్చున్నాడు మనూ.

* * *

“లతా”— హాల్లోంచి కేకేశాడు సురేష్. బావకేక వినగానే చెంగున మంచం మీదనుండి కిందకు గెంతింది లత. లేడి పిల్లలాగా పరిగెత్తుకుంటూ వచ్చింది. అతన్ని ఏదో ఏదో చేయాలని ఉత్సాహంగా వచ్చిన లత, సురేష్ ప్రక్కన ఎవరో ఉండడంతో టక్కున ఆగి పోయి తల దించుకుంది.

“రా. . . లతా. . . నా ప్రియ స్నేహితుడు మను చిరునవ్వుతో అన్నాడు సురేష్. తలెత్తి అతనివంక చూసి పలకరింపుగా నవ్వి తల దించుకుంది లత.

“రా. లతా. . కూర్చో”— సురేష్ అనడంతో గత్యంతరంలేక కూర్చుంది లత. మను ఆమెవంక చూశాడు.

“మనూ నా చిన్నప్పటి నుండి ఫ్రెండ్. అతడు నాకెంతో. . నీకూ అంతే. సిగ్గుపడవలసిన పనిలేదు సరదాగా మాట్లాడుతాడు. మాట్లాడు.”— కుర్చీలో వెనక్కి వాలాడు సురేష్. కాసేపు మవునంగా వుండిపోయారు ముగ్గురు.

“సురేష్. . మీ గురించి చెప్తుంటే. . ఏమో అనుకున్నాను. రియల్లీ యూ ఆర్ ఏ బ్యూటీ”— చిన్నగా అన్నాడు మనూ. సమాధానం యివ్వలేదు లత

“అందంగా ఉన్నారని అన్నానని కోపం తెచ్చుకోవాకండి. అందాన్ని ఆరాధించే హృదయం, ఏ అందమయిన వస్తువును చూచినా ఇట్టే హృదయంలో నాటుకు పోతుంది. చిత్రలేఖనం చేస్తాను. అందంగా ఉన్న ప్రతి దృశ్యాన్ని వేసే దాక నాకు నిద్ర పట్టదు” —అన్నాడు మనూ. తలెత్తి అతడి వైపు సూటిగా చూసింది లత. ముఖం స్వచ్ఛంగా, నిజాయితీగా కనపడింది. ఆ క్షణంలోనే అతడంటే ఆమెకు ఒక సదభిప్రాయం ఏర్పడింది.

“కవిత్వం కూడా వ్రాస్తారా”—నవ్వుతూ అంది లత.

'చంపావ్ పో. . .అదే ఆర్ట్వాడికుంటే వాడికి, నాకు అసలు స్నేహమే ఉండేది కాదు''— రెండు అరచేతులతో క్లాప్ కొట్టి నవ్వుతూ అన్నాడు సురేష్.

''పోరా. . . కవిత్వంలో ఉన్న హాయి, ఏకాగ్రత... ఇంకో దాంట్లో లేదు.''—దృఢంగా అన్నాడు మనూ.

''కాదనను''— చిన్నగా నవ్వింది లత

''థాంక్స్ ... మీరయినా నాలో ఏకీభవించినందుకు''— మనూ ఆమెవైపు ప్రేమ పూరితమయిన కనులతో చూశాడు.

''పోరా. . ఆపరేషన్ చేయడంలో ఉన్నంత ఏకాగ్రత ఇంకోదాంట్లో ఉండదు''— వారిని అల్లరి పెట్టాలని అన్నాడు సురేష్.

''అవ్కోర్స్, కావచ్చు. . వారి వారి టేస్ట్నిబట్టి ఉంటుంది'' అన్న మనూ. . .తిరిగి .. లత వైపు చూసి

''మీకు సంగీతం వచ్చా''— అని అడిగాడు.

''రాదు. . నేర్చుకోడానికి అవకాశం లేక పోయింది'' అంది లత.

''మీరేమి అనుకోనంటే ఒక మాట చెప్తా''— సందేహంగా అన్నాడు మనూ.

''ఫరవాలేదు చెప్పండి''— లత.

''నా ఉద్దేశ్యంలో. . . సంగీతం రాని స్త్రీ. . తీగ తెగిన వీణ ఒక్కటేనని'' ఏమనుకుంటుందోనని అనుమానంగా చూశాడు మనూ. కానీ లతలో ఏ మార్పు లేదు

''నేనొకటి అడగనా''—లత మనూవైపు చూసింది

''అడగండి''— మను.

''అడుగబోయే ముందు ఒక షరతు. మనసులో మాట సూటిగా చెప్పాలి''— ఆతడి కళ్లలోకి సూటిగా చూసింది లత.

''బాగుంది . విషయం చెప్పకుండా. విప్పపాలు ఎందుకు. . '' అతడి ముఖంలో నవ్వు వచ్చినప్పటి నుండి వుంది.

''స్త్రీ గురించి మీ అభిప్రాయం''— లత.

''చిక్కు ప్రశ్నే వేశారు .అడిగింది ఒక స్త్రీ కాబట్టి చెప్తున్నాను. అసలు స్త్రీ మనసులను ఆడించడానికి దేవుడు సృష్టించిన ఆకర్షణ అని నా అభిప్రాయం. మీకో కథ చెప్తా వినండి.

పూర్వం ఒక జడ్జి వుండేవాడు. ఎంత కేసు నయినా. . అవలీలగా తీర్పే బుద్ధి అతనిది. ఒక రోజు అతని దగ్గరకి ఎన్నో రాత్రింపగళ్ళు కష్టపడి తయారు చేసుకొచ్చిన ఒక కేసుని తీసుకొచ్చాడు ఒక ప్లీడర్. ఆ కేసునంతా చదివిన జడ్జి. .నాలుకచప్పరించి. .

''ఇదంతా నేను నమ్మనయ్యా! ఎందుకో తెలుసా. . ఈ కేసులో ఎక్కడా ఒక్క స్త్రీ కూడా తగుల లేదు. మళ్లీ జాగ్రత్తగా చేసి చూడు. ఎక్కడో అక్కడ స్త్రీ తగలక మానదు'' అన్నాడు.

''అంటే. . నీ వుద్దేశ్యం''— సురేష్.

''అంటే. . . కలహాలకి, నిర్మలమయిన మనసుని కల్మషం చేయడానికి. . ఒకటుని ఏమిటి రేగిన ప్రతి సంఘర్షణ వెనకాల ఒక స్త్రీ ఉంటుందని''

''భలే. . . అది నమ్మశక్యం కావడం లేదు''— సురేష్ లేచి నుంచున్నాడు.

''ఎక్కడికి''— మను ప్రశ్న.

''చెప్పకూడదు''— నవ్వాడు సురేష్.

''చూశారా లతగారు. . వీడెప్పుడూ ఇంతే. స్నేహానికి విలువ ఇవ్వడు''— నవ్వాడు మను, లత వైపుచూసి.

''ఎక్కడికి బావా''—లత సురేష్ వైపు చూసింది

''చెప్పకూడదు, కానీ చెప్పమంటే చెప్తా''— నవ్వాడు సురేష్.

''చెప్పు. .''— దృఢంగా అంది లత.

రెండు వేళ్ళు చూపించి నవ్వుతూ చకచకా లోపలికి వెళ్లి పోయాడు సురేష్. గట్టిగా నవ్వాడు మను. నవ్వును ఆపుకుంది లత. కాసేపు ఇద్దరు మౌనంగా ఉండిపోయారు.

''చూడండి లత. . వివాహం పై మీ అభిప్రాయం ఏమిటి''— లత వైపు చూశాడు మనూ. కాసేపు మౌనంగా ఉండి పోయిన లత.

''సారీ. . . చెప్పలేను. . కానీ ఒక్కటి మాత్రం నిజం. దాంపత్యంలో సుఖం లేక పోతే జీవితమంత నరకమని స్పష్టంగా చెప్పగలను''—

'అవునా, మరి మీరు ఆ దాంపత్యాన్ని కోరుకుంటున్నారే''— మను.

''మనూగారు— ఏమిటి మీరంటున్నది'' — కోపంగా కళ్ళు పెద్దవి చేసి, అర్థం కాక అతని వైపు చూసింది లత. చిన్నగా నవ్వాడు మను.

''చూడండి లతా, నిజం ఎప్పుడూ చేదే. పైగా అది నిప్పులాంటిది. అది తెలియగానే ఆ వేడికి మన సులో సంఘర్షణ రగలడం తథ్యం.

మీ జీవితం గురించి నాకు అనవసరం. నిజమే! కానీ మీ అమాయకమయిన ముఖం చూసిన తరువాత, వివాహం అనంతరం మీ భవిష్యత్ నాకళ్ల ముందర కదులు తుంటే నేను మీకు ఏమీ చెప్ప కుండా ఉంటే , మీకు ఏదో ద్రోహం చేస్తున్న వాడిలా ఫీల్ అవుతున్నాను.

లతగారు, సురేష్ గురించి నాకు తప్ప పూర్తిగా







# జీవితమూ — నటనా

ఎవరికీ తెలియదు. ఆఖరికి మీకు, అతని జన్మకు కారకులయిన తల్లి తండ్రులకు కూడ. అతడువిలాంటి వాడయినా, అతడి మీద ఉన్న నాస్నేహం చెక్కు చెదరదు. కారణం అతని మీద నాకు ఉన్న జాలి, సానుభూతే. అయితే ఎవరికీ అర్థం గాని అతనినీ అతని అంతరంగాలలో యింతకాలం అజ్ఞాతవాసం చేస్తున్న రహస్యాలను ఈ రోజు మీకు తెలపాల్సి వచ్చింది చెప్తా వినండి.

సురేష్ మొదట చాలా బుద్ధిమంతుడే... కానీ అమాయకమయిన అతని హృదయంలో జ్యోతి వెలిగింది. జ్యోతి కాదు. జ్యోతి అనే అమ్మాయి. నాతో మొదట అతడా విషయం చెప్పగానే నేను మందలించాను. వినిపించుకోలేదు. అఫ్‌కోర్స్. నాకు కూడా అతన్నాపాలని ఆ రోజుల్లో లేదు. పూరకున్నాను కొన్ని నెలలు వాళ్ళిద్దరూ బాగానే గడిపార అప్పటికి తెలుసుకున్నాడు సురేష్, జ్యోతి అసలు రూపం! ఆమె మామూలు స్త్రీ కాదు. ప్రపంచంలోని సుఖాలన్నీ అనుభవించాలని కోరిక కలిగిన స్త్రీయే తను. బహుశా అలా అని కంకణం కట్టుకున్నదేమో! ఆమె నిర్ణయానికి బలై పోయిన సామాన్య వ్యక్తి, సురేష్. అప్పటినుండి సురేష్ మెల్టీగా వుండటం ప్రారంభించాడు ఆ తర్వాత సిగరెట్లు కలవాటు పడ్డాడు ఆ తరువాత...వోహ! ఇక చెప్పనవసరం లేదు. కావాలని చేయరాని అలవాట్లన్నీ చేసుకున్నాడు.

ఇప్పుడు తను బయటకు సాదా మనిషే. కానీ వాడికి చాలా దురలవాట్లున్నాయి. ఈ మధ్యే రహస్యం కూడా బయటపడింది.. లతడి లివర్ దెబ్బ తినింది!

"చూడండి లతా! ఇది మీ జాగ్రత్త కోసం చెప్పాను. ఆ తర్వాత మీ యిష్టం" సైన్ చూసుకున్నాడు. లత వైపు తిరిగి,

"వస్తా లతిగారూ. నాకు పనుంది. "

ఇక అక్కడుండడం యిష్టం లేక గబగబ వెళ్ళిపోయాడు మను.

కూర్చుండి పోయింది లత కనురెప్ప వేయటం లేదు. గాలి కూడా లేదేమో! ప్రకృతి స్తంభించి పోయి నట్టుంది.

లత మనసు మొద్దుబారి పోయింది. ఆలోచించటంలేదు. మనసు శూన్యమయింది. కళ్లల్లో జీవం పోయి, ఏ భావంలేని నిర్లిప్తాన్ని తెలియచేస్తున్నాయి.

"లతా!" ఎంత పిలిచినా కదలని లతను కుదుపుతూ పిలిచాడు సురేష్.

తలెత్తి అతని కళ్లల్లోకి చూసింది. అతడి వైపు పరీక్షగా చూసింది. నిజమే. అంత పరీక్షగా సురేష్‌ను తనెప్పుడూ చూడలేదు కళ్ళు లోపలకు పీక్కుపోయినాయి. ఆ కళ్లల్లో ఏదో సంఘర్షణ కొట్టొచ్చినట్లు కనపడుతున్నది. ముఖంలో యిదివరకటి ఆకర్షణ లేదు ఏదో రకంగా వున్నాడు. తన కళ్ళకు క్రొత్తగా వున్నాడు.

"ఏయ్ లతా! ఏమిటలా వున్నావ్? " సురేష్.

"ఏమీ లేదు. . ." మామూలుగా అవడానికి ప్రయత్నించింది లత.

"ఏడీ?. . మను ఏడి?" కంగారుగా అన్నాడు సురేష్.

"వెళ్ళిపోయాడు. " నిర్లిప్తంగా అంది.

"నీకేమిటి? ఏమయినా పిచ్చా? ఒకసారి సంతోషంగా వుంటావు. ఒకసారి దుఃఖంగా వుంటావు.. చెప్పు!. . . ఆపరేషన్ చేస్తాను. . " నవ్వుతూ అన్నాడు సురేష్.

"పిచ్చే!. . . పిచ్చి, పిచ్చి. . వూహాలల్లుకొని జీవించడం కూడా పిచ్చితనమే కదా." ఎటో చూస్తూ అనింది లత.

"సరేగానీ, పద పోదాం." సురేష్.

"ఎక్కడికి"

"సినిమాకి"

"నేను రాను బావా! తలనొప్పిగా వుంది."అక్కడి నుండి లేచి, వడివడిగా లోపలకు వెళ్లి పోయింది.

అక్కడే కూచుండి పోయిన సురేష్ లత వెళ్లిన వైపే చూస్తుండి పోయాడు. క్రమంగా అతని పెదవుల పై నవ్వు పుట్టింది. ముసిముసిగా నవ్వుకొని అక్కడినుండి వెళ్ళిపోయాడు

* * *

"సురేష్! ఏమిటది?"ఆశ్చర్యంగా అన్నాడుమను.

బరువుగా వాలుతున్న రెప్పల్ని బలవంతంగా పైకెత్తుతూ మను వైపు చూశాడు సురేష్. మత్తుగా నవ్వాడు.

"ఓ. మనూ ! కమా. న్. . కమాన్ లెటస్ ఎంజాయ్ " మాటలు ముద్దగా వస్తున్నాయి.

ఎదురుగా వున్న బాటిల్సు, గ్లాసులు, చిందరవందరగా పడివున్న సిగరెట్ ప్యాకెట్స్ చెప్తున్నాయి అతను చేసే పనేమిటో.

"సురేష్. . . . నీవు. నీవు. ." ఆశ్చర్యంగా, సందేహంగా ఆగి పోయాడు మను.

"యస్ ఫ్రెండ్. ఐయామ్. డ్రి. ంకింగ్ నేను. . తాగుతున్నాను" మాటలు తడబడ్డాయి.

విసురుగా అతని దగ్గరకొచ్చి అతని ముందున్న సీసాని ఒక మూలకు విసిరి పారేశాడు.

"మనూ!"కోపాన్నిఅదిమిపెడుతూఅన్నాడుసురేష్.

"యూ ఫూల్. ఏమిటి నీవు చేసున్న పని ? ఎందుకింత నీచస్థితికి దిగజారావు. ? ' ' కారణం . చెప్పరా చెప్పు." అతని భుజాలు కుదుపుతూ కోపంగా అడిగాడు మను.

ఆ గొంతుకలో అంతర్గతంగా ఉన్న అనురాగానికి చలించిపోయాడు సురేష్. చిన్న పిల్లవాడిలా అతని చేతిలో ముఖాన్ని కప్పుకుని ఏడ్చాడు.

మను అతని స్థితికి జాలిపడ్డాడు.

"మనూ . . . . లత . . . నన్ను . . ప్రేమిస్తోంది . . . ఆరాధిస్తోంది . . . ఆమెనుండి . . నేను . . . నేను వేరుకావాలని . . వేసిన నాటకం . . . ఆమె పవిత్రమైన ప్రేమముందు . . . చిత్తయింది . . . మనం . . ఓడిపోయాము. నేను త్రాగుబోతునని తెలిసి కూడా . . తను . . . నన్ను ప్రేమిస్తోంది . . . " ఇక మాటలు రాక ఆగిపోయాడు సురేష్.

అంతా విన్న మను ఆశ్చర్యపోయాడు. కథ అడ్డం తిరిగింది ! తను సలహా తనకే సమస్య అయి కూర్చుంది. ఇప్పుడేమిటి చేయడం ?!.. ఆలోచనలో పడిపోయాడు. ఎంతసేపాలోచిం

ఒడో తల తిప్పి సురేష్ వంక చూసాడు. సురేష్ ళ్ళు తెలియక కుర్చీలో నిద్రపోతున్నాడు. సురే ని చూడగానే మను మనసులో అతని గురించి లోచనలు మొదలయినాయి. అన్నింటికన్నా అతడు నకు పెద్ద సమస్యయి కూర్చున్నాడు. ఈ మధ్య తను తాగుతున్నట్లు, పేకాడుతూ క్లబ్బుల్లో రోజల్లా కూర్చుంటున్నట్లు, డబ్బునిష్టం వచ్చి ట్లు ఖర్చుపెడుతున్నట్లు . . — ఎన్నేన్నో న్నాడు. ఇన్ని రోజులూ ఎందుకో అర్ధంకాలేదు ప్పుడర్ధం అయింది.

కుర్చీలో ఇష్టం వచ్చినట్లు పడివున్న సురేష్ రీరాన్ని మంచంమీద పడేసాడు, మను. సురేష్ ముఖం వంక పరీక్షగా . . . చూస్తుండి పోయాడు.

* * *

"ఆగు !"

గుమ్మం దగ్గరే ఆగిపోవలసి వచ్చింది సురేష్. ఎదురుగుండా గదిలో గంభీరంగా నిలబడి ఉంది లత. తలెత్తి ఆమె వంక చూశాడు. దివ్య తేజస్సుతో వెలిగిపోతున్నఆమెమూర్తిని చూడలేకపోయాడుసురేష్.

"బావా ! అడిగేదానికి సమాధానం ఇవ్వ గలుగుతేనే రా . . ." ఆమె గొంతుకలో ఏదో తీవి.

ఆమె వంక చూసాడు. ఎంతో కోపం వచ్చింది. ఏదో ఏదో అనేద్దామనుకున్నాడు. కాని ఆమె కళ్ళల్లో కళ్ళు కలసిన మరుక్షణం అవన్నీ ఎక్క డికో ఎగిరిపోయినాయి.

"అడుగు." అన్నాడు మెల్లగా.

"పెళ్లి . . . మన పెళ్లి. ఎప్పుడు ?" ఒక్కొక్క మాటను వత్తి పలికింది లత.

కొంచెం ఉలికిపడ్డాడు సురేష్.

"ఏం దేవిగారికి ఈ మధ్య ధ్యాస పెండ్లి మీదకు పోతున్నది ? !" — నవ్వబోయాడు.

"ఆపు బావా ! నీ సంగతి నాకు తెలుసు. నీ కథ నాకు తెలుసు. నీవెట్లాంటివాడివో, ఎలా చెడి పోతున్నావో . . . నీ ఆరోగ్యం ఎంత మాత్రంలో ఉందో నాకు తెలుసు.

నన్ను ప్రేమించిన నిన్ను నేను అన్యాయం చేయను. నిన్ను పెండ్లి చేసికొని తీరుతాను. నిన్ను మామూలు మనిషిగా చేస్తాను." ఆమె ప్రతి పలుకు ఒక్కొక్క శూలమై అతడి గుండెల్లో గుచ్చుకుంది.

కాసే మవునంగా ఉండిపోయారిద్దరూ.

"నీ పిచ్చిగాని, తాగుబోతును పుట్టించిన ఆ దేవుడు కూడా బాగుచేయలేడు". విరక్తిగా నవ్వాడు సురేష్.

"అది నీ పిచ్చి బావా ! అది ఆధారంలేనివూహ. కాదు. నిన్ను నేను బాగు చేయగలను. నాకావిశ్వా సం ఉంది. చెప్పు . . ఎప్పుడు మన వివాహం?"

ఇరకాటంలో పడ్డాడు సురేష్.

"ఏమిటి బావా ఆలోచిస్తున్నావ్ ? . . . చెప్పు . . . నీ మనసులో బాధేమిటో నాకుచెప్పు" — అతనికి దగ్గరగా వచ్చింది లత.

ప్రశ్నడిగింది. జవాబు చెప్తే ? . . . తన సమస్య తీరుతుంది. ఎంతో చెప్పేద్దామని ఉంది. బలవంతాన ధైర్యాన్ని, చెప్పవలసిన మాటల్ని కూడ బెట్టుకున్నాడు. గొంతుకు ఎండింది. చిన్న దగ్గుతో గొంతుకును సరిచేసుకున్నాడు. విషయం చెప్ప

# జీవితమూ — నటనా

బోయాడు. . . తలెత్తాడు . . . ఆమె ముఖం చూసాక . . అతడు కూడగట్టుకున్న ధైర్యం, ఆలోచనలు . . . అన్నీ కాగడా పెట్టి వెతికినా కనపడడంలేదు. ఏమిటి తన బలహీనత.

"బావా . . నీకు ఒకటే మాట చెప్తున్నాను. ఈ రోజు రాత్రిలోపల విషయం చెప్పకపోతే. నేనే నీ విషయం, నా విషయం నాన్నతోమాట్లాడు తాను"— విసురుగ్గా అక్కడినుండి వెళ్లిపోయింది లత. అక్కడే జీవం లేనట్లు నిలబడిపోయిన సురేష్, నెమ్మదిగా బయటికి కదిలాడు. టైమ్ చూసుకున్నాడు. ఆరున్నర అయింది. సాయంత్రం అవడం మూలాన మసక మసకగా ఉంది. రాత్రంతా రాకపోతే మావయ్యతో చెప్తుందా ! అతడికి మదిలో భయమేసింది. అతడి కాళ్ళు అలవాటు ప్రకారం బార్ వైపు నడిచాయి.

బార్‌లోంచి బయటకు వచ్చిన సురేష్ టైమ్ చూసుకున్నాడు. ఎనిమిదిన్నర అయింది. అతడు మనూ యింటి వైపు నడక సాగించాడు.

"తను లేదా . . . ." — తూలుతూ వచ్చి కూర్చున్న సురేష్ వంక అసహనంగా నిర్లిప్తంగా చూసాడు మను. తనచెల్లినిగురించి అడగడంతో.

"లేదు" —అన్నాడు.

"ఎక్క...డికెళ్ళింది" — సురేష్

"ఏమో" —మను.

"మీ చెల్లితో మాట్లాడ్తాలి" —సురేష్.

"ఏ విషయం.."— మను కిటికీవైపు ముఖం త్రిప్పుకుని ఉన్నాడు.

"ఏ విషయం..."— వ్యగ్యంగా నవ్వి...."ఏ విష యం మా యిద్దరి మధ్య ఉంటుంది..." — అన్నాడు సురేష్.

"క్షమించు సురేష్. ఇక ఆమె నీతో మాట్లా




"గురూ నువ్వు ప్రేమించి పెళ్లిచేసు కున్నావుటగదా ?!"

"అవునోయ్ రాధని ప్రేమించి లలితని పెళ్లిచేసుకున్నా—"

డదు" —అతడు నించున్న తీరులో ఏ మార్పు లేదు. అందువలన అతడిమొఖంలో బావాలనుచూడ లేక పోయాడు సురేష్.

"ఏ..." —కనుబొమ్మలు ఎగరేసాడు సురేష్.

"నిన్ను మర్చి పోడానికి తను ప్రయత్నిస్తోంది."

"మ....నూ"కోపంగా కుర్చీలోంచి లేచాడుసురేష్

"యస్ బ్రదర్....ఉన్న విషయం చెప్తున్నాను. నీవు తాగుబోతువని తెలిసింది. అప్పటినుండి నీ మీద అభిమానం ఆమెకు సడలింది. అందుకే నిన్ను కలవడం మానింది. ఇప్పుడు నీతో మాట్లా డడం మానేసింది. అందుకే.... నాతో చెప్పింది. నీవు వచ్చినా....తను యింట్లో లేనట్లు చెప్పమని. యింట్లోనే వుంది కావలిస్తే వెళ్ళి అడుగు." — కుర్చీలో కూర్చున్నాడు.


"అక్కర్లా.... కేవలం తాగుతున్నానని నన్ను ప్రేమించడం మానినఆ స్త్రీ సహచర్యం జీవితంలో యింత త్వరగా తప్పిపోయినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. గుడ్ బై " —విసురుగా అక్కడి నుండి బయటకు వచ్చాడు. అనడానికి అని వచ్చాడు గాని తన జీవితం ఏ స్థితికి దిగజారింది ఆలోచిస్తే గాని అతనికి తెలియదు. నెమ్మదిగా ఎటో నడుస్తున్నాడు. ఎటో తనకి తెలియదు. తన జీవితంలో ఎంత చనువుగా దగ్గరగా వచ్చిన మను కూడతనని అన్యాయం చేసాడు. మనూ, మనూ చెల్లెలు ఒకరి తరువాత ఒకరు కళ్ళముందు కదలసాగారు. వెలుగు నీడలు, వెలుగులో మను, నీడలో ప్రియురాలు. సర్వంకోల్పోయిన మనిషిలాగ నీరసంగా నడుస్తున్నాడు సురేష్. ఎంతోసేపు నడిచాడు. గమనం తెలియని ఆదర్శంలాగ, స్వేచ్ఛగా తేలుతున్న మబ్బు లాగ, పిచ్చెక్కిన కుక్కలాగ, ఎంతో సేపు —, ఎంత సేపు..... చాలా సేపు నడిచాడు. అప్పుడు చూసు కున్నాడు. తనేటు వచ్చింది. లత యింటికివచ్చాడు. మనిషి పూర్తిగా తూలుతున్నాడు. గేటు తెరుచుకొని లోపలికి ప్రవేశించాడు. వెన్నెల జారుతోంది. ఆ వెలుతురులో వరండాలో ఎవరో కూర్చున్నట్లు చూడగలిగాడు సురేష్. నెమ్మదిగా తూలుకుంటూ మెట్లెక్కసాగాడు. పడిపోతాడా ! అన్నట్లు నడుస్తున్నాడు. అతడికోసమే ఎదురు చూస్తున్న లత అతనిని చూడగానే లేచింది. మెట్లెక్కుతూ వస్తున్న అతని వైపు పరీక్షగా చూసింది లత. అతడి పరిస్థితిని అర్ధం చేసుకుంది లత.

మెట్టెక్కబోయి తూలాడు సురేష్. గబగబా ముందుకు వచ్చి అతడు పడిపోకుండా చటుక్కున పట్టుకుంది లత. ఆ విసురుకు ఆమె గుండెలమీద పడ్డాడు సురేష్. అలాగే ఆమెకు కరుచుకుపోయాడు సురేష్. అతడితలని తనగుండెలలోదూర్చుకుంది లత.

"నిన్ను.......నిన్ను........పెళ్ళి ......చేసు కుంటా........లత............నన్ను....వదలకు....... ప్లీజు..........యూ........డోన్ట్ ....లీవ్....మి" — చిన్నగా గొణిగాడు సురేష్. ఎంతోజాలిగా ఆర్ద్రతగా వుంది అతని కంఠం.

"కాదన్నానా.......బావా...... ఎపుడయినా.. నేను ఎదురు చూసే క్షణం కూడా యిదే"నంటూ అతడి చుట్టు తన చేతులను చుట్టేసింది లత. ●

# దానమెన్నివిధాలు? ధర్మపథం



తనవద్ద ఉన్నవి ఇతరులకు ఇవ్వడం దానం. ప్రతి మానవునికీ దానం చెయ్యడం ముఖ్య ధర్మమని భారతీయుల అభిప్రాయం.

ఈ దానం చెయ్యడంలో భేదాలు ఉన్నవి. కొందరు ఫలాపేక్షవల్లగాని, ప్రత్యుపకారాన్ని కోరి కాని దానం చేస్తారు. కొందరు దేశ, కాలాలు, పాత్రాపాత్రులు ఆలోచించకుండా మర్యాద లేకుండా అలక్ష్యంగా దానం చేస్తారు.

పయి రీతిగా దానాన్ని సాత్త్విక, రాజస, తామస భేదాలతో మూడు విధాలుగా విభజించవచ్చును.

పయి విషయాలనే ఈ శ్లో॥ చెప్పుతున్నాయి —

"దాతవ్యమితి యద్దానం
దీయతే నుపకారిణే,
దేశే కాలే చ పాత్రే చ
తద్దానం సాత్త్వికం స్మృతమ్."

దేశానికీ కాలానికీ పాత్రకూ — అంటే గ్రహించేవానికి అనుగుణంగా—తనకు ఉపకారం చెయ్యనివానికిన్నీ ఇచ్చే దానం సాత్త్వికదానమని చెప్పబడుతుంది. ఇదే దానాలలో అత్యుత్తమమైనది.

'యత్తు ప్రత్యుపకారార్థం
ఫల ముద్దిశ్య వా పునః,
దీయతే చ పరిక్లిష్టం
తద్దానం రాజసం స్మృతమ్.'

ప్రత్యుపకారం లభిస్తుందేమో అనే ఆశ చేతగాని, ప్రతిఫలాపేక్షతోగాని మనస్సులో శ్రమపడుతూనే ఇయ్యబడినది రాజస దానం అనిపించుకుంటుంది.

'అదేశకాలే యద్దానం
అపాత్రేభ్యశ్చ దీయతే,
అసత్కృత మవజ్ఞాతం
తత్తామస ముదాహృతమ్.'

దేశ, కాల, పాత్రములను ఆలోచించకుండా చేసేదీ, అసత్కృతమైనదీ, నిర్లక్ష్యంగా ఇచ్చేదీ అయిన దానం తామస దానం అవుతుంది. ఇది అధమమైన దానం.

ఈ విషయాలను గ్రహించి, తగినరీతిని దానం చేయవలసి ఉంటుంది.

బులుసు వేంకటరమణయ్య

## వారఫలం —మహేష్

**24-5-1974 శుక్రవారం మొదలు 30-5-1974 గురువారం వరకు**

**మేషం** :— మీ కార్యక్రమములు చురుకుగా సాగుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం** :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

**మిథునం** :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**కర్కాటకం**:— సహాయంచేస్తామన్నవారుసమయానికి తప్పుకోవచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికంగా రంగాల్లో మీ కృషి రాణించగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**సింహం** :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు.

**కన్య** :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల** :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు — సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం**:— అనవసరమైన శ్రమకలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

**ధనుస్సు** :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారంమధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**మకరం** :— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పాటివారితో మాట పట్టింపులు తగవు నూతన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. వారం ఆఖరులో వ్యతిరేకమైన పరిస్థితి యేర్పడుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

**కుంభం** :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలులాభించగలవు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం** :— సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. పాటివారితో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకుమార్పులు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

# మీనాక్షీ శాపం

చెళ్లూరి సీతారాజేశ్వరరావు




ఆరోజు మీనాక్షికి భోజనం సహించలేదు.

మధ్యాన్నం కార్మికుల కార్యక్రమము వినాలనిపించ లేదు. హంస మార్కు వక్కపొడి నమలాలనిపించలేదు. చివరికి బుజ్జిగాడ్ని ముద్దాడాలనిపించ లేదు...ఏంచేయాలని పించ లేదు. కాని ఏదో చేసెయ్యాలని, మనస్సుని సరిపెట్టుకోవాలని మీనాక్షి కుంది.

మీనాక్షి మంచం మీద వంకరగా పడుకుని వుంది. పాము లాంటి ఆమె శరీరం బుస్సు మంటోంది. మనస్సు కాగిన మూనెలా వుంది. అమృతపాణీ అరటిపండు లాంటి ఆమె ముఖం ఆవకాయలా వుంది. శిరోజాలు చెదిరి నట్లున్నాయి. వేణీభరం పీచులా వేలాడు తోంది. కళ్లు కల్తీలేని కారంలా మండు తున్నాయి.

విసురుగా లేచికూర్చుంది. మంచం క్రింద ముద్దుగా ఆడుకుంటున్న బుజ్జిగాడ్ని కసిగా చు సింది. విలన్‌లా చూసింది. వాడి కేరింతాలు ఆమె మంటను తగ్గించలేకపోయాయి. 'జెష్టవెధవ' అనుకుంది.

మీనాక్షికి బుజ్జిగాడిలో రుక్మిణీ అమ్మాళ్ కనిపించింది.

అంతే ... ఎత్తుకోబోయేవాడ్ని దింపేసి చిన్న మొట్టికాయ వేసింది.

తక్షణం మీనాక్షి ఘోరమైన శాపం యిచ్చేస్తూ... "నేనే పతివ్రతనయితే సీతా, అనసూయా, సావిత్రి అంశలు నాలోవుంటే, ఆ రుక్మిణీ అమ్మాళ్ పట్టుచీర చిరిగి పోగాక" తన కసి బయట పెట్టింది సత్య భామ మార్కు ఫోజిస్తూ ...

ఆరోజు ముందరి భాగంలో ...

మీనాక్షీ నామంతో పిలవబడే ముప్ఫయ్యేళ్ల ముదిత ముచ్చటగా వంటగదిలో పాకయుద్ధం చేస్తూండగా, బయట కూరలవాడి కేక విన పడింది.

"కూరలవాడేమో చూడండీ" సన్నగా భర్తని పిల్చింది.

కాని పతి మహాశయుడు శ్రీమాన ఆంజనేయులు శ్వేతకాష్టం ఘోరంగా పీలుస్తూ, ఫ్యాక్టరీ గొట్టంలా పొగ ఫ్రీగా వదిలేస్తూ దినపత్రిక చదువుతున్నాడు. మీనాక్షి కేక వినిపించినా, వినపడనట్లు నటిస్తూ "మీనా! మన అప్పలస్వామి వెయ్యా రెండోట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి శరగోపాన్ని చిత్తుచేసి పడేశాడు." అన్నాడు.

మీనాక్షి లేని సహనాన్ని తెచ్చుకుంటూ, ..."ఆ ఎలక్షన్లో మీరే నెగ్గినట్లుంది సంబడం చూస్తే... సిగ్గులేకపోతేసరి ... నేనేం చెప్పానండీ" గుమ్మందాకా వచ్చి దీర్ఘం తీసింది.

ఆంజనేయులు డైలీ చదువుతున్నప్పుడు, ఎలాంటి ఆటంకాన్ని సహించలేడు. వాళ్ల యం. డి. వచ్చినా మాట్లాడడానికి చాయిస్ యివ్వడు. అది ఆతడి రూల్.

"మీనా... కైలాసం డిపాజిట్ గల్లంతు" ఆంజనేయులు నిండా ఎలక్షన్ ఉత్సాహంలో వున్నాడు.

"మీకు పచ్చడి మెతుకులే గతి" విన విన లోపలకి వెళ్ళిపోయింది.

పచ్చడి మెతుకులు మొగుడికి పెట్టినా, తన మాటేమిటి ? సరైన కూర లేకపోతే తను తినలేదే ? ... ఒక్క క్షణం ఆలోచించి మీనాక్షి పళ్లెం తీసుకుని పెరటి గుమ్మం ద్వారా వీధిలోకి వచ్చింది.

అప్పటికే కూరలబండి శివయ్య రుక్మిణీ అమ్మాళ్ యింటి దగ్గర వున్నాడు. రుక్మిణీ అమ్మాళ్ వాడితో నవ్వుతూ కబుర్లు చెబుతోంది. మీనాక్షి శివయ్యని లక్ష తిట్లు హడావిడిగా మనసులో తిట్టేసింది. ఈ చవట సందు చివర చిన్న కేక వేసి, ఆవిడగారి గుమ్మం దగ్గరకి పోయి ఆగుతాడు. ఆ దొరసాని వీడితో చిలకలా మాట్లాడుతుంది. మీనాక్షి మూల్గుతూ బండి దగ్గరకి వచ్చింది.

మీనాక్షి రుక్మిణీ అమ్మాళ్‌ను చూసి ముఖం చిట్లించుకుంది. బాక్సాఫీసు తార ఎక్స్‌ట్రాను చూసినట్లు తిరస్కారంగా చూసింది.

"ఏం శివయ్యా నీ బండి మా యింటి ముందాగదా ఏమిటి?" అంటూ రెండో వైపు నుంచి కూరలు పరీక్షిస్తోంది.

శివయ్య నొచ్చుకున్నాడు.

రుక్మిణీ అమ్మాళ్ మీనాక్షిని చూసింది. ఆమె తిరస్కారాన్ని గమనించింది. కాని ఆమె అంత పట్టుని తెలిపోయే మనిషి కాదు "ఏ... మం...డీ వ...దె...నగారూ వంటయిందా ?" లేత ఎండలో తన ముఖాన్ని తిప్పుతూ పలకరించింది.

'ఎక్కడండి' పొడిగా సమాధానం యిచ్చింది.

అరకిలో వంకాయలు తీసుకుని రుక్మిణీ అమ్మాళ్ డబ్బులు కోసం లోపలికి వెళ్లింది.

"ఈముష్టి కొనడానికి అరగంట బేరం" లైట్ మ్యూజిక్‌లో వదిలేసింది బాణం.

శివయ్య వ్యాపార ధర్మంగా నవ్వాడు.

ఇక్కడ రుక్మిణీ అమ్మాళ్ గురించి కొంత చెప్పుకోవాలి. ఆవిడకి ముప్పయికి ఏడెనిమిదేళ్లుంటాయి. అందంగా వుంటుందని ఆమె అభిప్రాయం. గెజిటెడ్ మొగుడూ, చిన్నచేపు, బ్యాంకు ఎకవుంటూ, కుక్కపిల్లా ఎక్స్ట్రాలూ ఆమె ఎసట్సు, అంచేత ఆ పేటలోని మహిళా జీవాలన్నీ తన శాసనానికి లోబడి వుండాలి, తనకి విధేయత ప్రకటించాలని ఆమె కోరిక. ఇటువంటి వాదాన్ని మీనాక్షి సహించ గలదా ?

జవాబు:- సహించలేదు.

మీనాక్షి. ఆమెకి ప్రత్యర్థిగా నిలిచింది.

మీనాక్షి కూరలతో తిరిగి వస్తుండగా రుక్మిణీ అమ్మాళ్ "ఒక్కసారి యిలా రండి వదినగారూ" సాదరంగా పిల్చి యింట్లోకివెళ్లి ఒక ప్యాకెట్ తెచ్చి విప్పి. "ఈవాళ నా పుట్టినరోజండీ...నిన్నే మా వారు తెచ్చారు" అంది.

మీనాక్షి కళ్లు చెదిరాయి. ఎర్రటి పట్టు చీర. తెల్లటి జరీ అంచు ముచ్చటగా వుంది. ముద్దుగావుంది. ఎంతో బాగుందని మనసులో అనుకుంది. కాని పైకనడం ఎలా ?

"రోజూ ఎన్ని చీరలు కొనడం లేదండీ. ఏమిటో...నేను కట్టిన చీర మళ్లీ కట్టను. కాని కొంతమంది బజారెట్లు ముక్క కొనుక్కున్నా వీధిన పడతారు. ఛీ. ఛీ...తింగర మనుషులు" ఈసడించి వదేసింది.

మీనాక్షికి నషాళం అంటింది. ఒక్కసారి మెరిక్స్ జాకెట్‌పీస్‌కొని ఆ వీధంతా ఎగ్జిబిట్ చేసింది.

"అవున్లెండి. వదినగారూ! కొంతమందికి కొన్ని కోరికలు తీరక చీరనార అంటూ సంబర పడతారు" రుక్మిణీ అమ్మాళ్‌కి పిల్లలులేరన్నది దృష్టిలో పెట్టుకుంటూ.

కాని రుక్మిణీ అమ్మాళ్ తన ఓటమి ఒప్పుకోలేదు. నవ్వుతూ "అంతే లెండి వదినగారూ ! మా బాబా చెప్పారు. మూడు పాతిక లెక్కే ముచ్చటగా పెళ్లానికి చీర కొనే మొగుడెవరండీ ఈ వీధిలో? చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవా అని..." దీర్ఘం తీస్తూ లోపలికి వెళ్లిపోయింది.

మీనాక్షి కోపం వరదగోదావరిలా ఉప్పొంగింది. అన్ని భాషల్లోనూ రుక్మిణీ అమ్మాళ్‌ని తిడుతూ బరువుగా యింటికి చేరింది.

తర్వాత వంట ఎలా చేసిందో మీనాక్షికి తెలియదు. చేతికి వచ్చినట్లు వండిపారేసింది. ఆంజనేయులు 'కారం'పట్టలేక మంచి నీళ్లు తాగి తాగి ఆఫీసుకు పరిగెత్తాడు. ఏవోరెండు మెతుకులు కొరికి రాజ్యం కోల్పోయిన మహారాజులా, కోటా పంచదార కార్డు పారేసుకున్న యన్.జీ.వోలా విచారాన్ని ముఖమంతా పులుముకుని మంచం ఎక్కింది.

ఒక్కసారి మీనాక్షిలో ఉత్తేజం ప్రవేశించింది. చీకటిలో వున్న ఆమెకి చిన్న వెలుగు కిరణం కనిపించింది. ఇంతవరకూ పడిన బాధ చిలకలా ఎగిరిపోయింది. బుజ్జిగాడ్ని ముద్దులాడి వంటింట్లోకి పరుగెత్తింది.

భర్త కోసం మినపసున్ని కలిపింది. కాసిని పకోడీలు వేసింది. స్ట్రాంగ్‌గా టీ తయారు చేసింది. తను రెండు నిమిషాల్లో టాయిలెట్ అయిపోయింది. పొరుగింటి పిల్లడిచేత అణా మల్లెపూలు తెప్పించుకుంది. ముసి ముసి నవ్వులు నవ్వుతూ వీధిగుమ్మంలో నిలబడింది.

సరిగ్గా అయిదుముప్పయిరెండు నిముషాలకి ఆంజనేయులు సైకిలు దిగాడు.

మీనాక్షి స్వయంగా మంచినీళ్లిచ్చి "అయ్యో ... పాపిష్టిదాన్ని ... ప్రొద్దుట అన్నమైనా సరిగ్గా పెట్టలేదు" అని నొచ్చుకుని టవల్, సోపు యిచ్చింది. శంకు లుంగి యిచ్చింది. ఆంజనేయులుకి అనుమానం, ఆశ్చర్యం కలిగినై ... "తను పద్మవ్యూహంలోకి చొచ్చుకుని పోడంలేదుకదా !" ... తనే సమాధానం చెప్పుకున్నాడు ...'తను నిమిత్త మాత్రుడు.'

మీనాక్షి దగ్గరుండి మొగుడికి మినపసున్ని, పకోడీలు వడ్డించింది. కొసరి కొసరి తినిపించింది, ఆంజనేయులు వద్దన్నా వినలేదు.

"మీ ఆకలి నాకు తెలియదా? మా నూరంపిన్ని రెండో మనవరాలి పెళ్లిలో ఎన్ని బూర్లు తిన్నారు...ఇప్పటికీ అంటుంది మా పిన్ని మీ ఆయన్ని మళ్లీ తీసుకురావే ! బూర్లనోము నోచుకుంటాను"

ఆంజనేయులు స్ట్రాంగ్‌గా నవ్వాడు.

సిగరెట్ పీలుస్తుండగా మీనాక్షి చల్లగా



ందుకుంది. "దానికి పొగరెక్కువైపోయిం ండీ. దాని మొగుడొక్కడే ఈ లోకంలో ఫీసర్ అయినట్లు మాట్లాడుతోంది. మీరు మాత్రం ఏంతక్కువ ... రేపో ఎల్లుండో రుమాత్రం మానేజర్ అవరా ?..."

అవుతానని ఒప్పుకున్నాడు, అంజనేయులు.

మీనాక్షి సంతోషించి "మనం దానికి బద్ధిచెప్పవలె. మూడు పాతికలెట్టి చీరకొనే ఋగుళ్లున్నారని నిరూపిద్దాం" అంది.

"ఎలా ?" ఆంజనేయులకర్థం కాలేదు.

"ఇంత చిన్న విషయం తెలియదుటండీ... ందుకే మీకు ప్రమోషన్ రావడంలేదు." నాక్షి చెవిలో చెప్పేసింది రహస్యంగా.

ఆంజనేయులు ఆవదం తాగినట్లయి యాడు. ఎన్నో సందేహాలు సమస్యలు తడ్ని కంగారు పెట్టేసినయి. "మరి ... సరి..."

"ఇంకేం చెప్పకండి. ఈనెల్లో బోనస్ స్తుంది కదా !" పరిష్కరించి పారేసింది.

" మినహుస్ని మాయ " కసిగా లోపల మాత్రం అనుకున్నాడు.

*     *     *

బోనస్ రాగానే ఎనిమిది వదులు పెళ్ళాని కిచ్చాడు. ఏకైకపిల్లన్ని విధిలేక దత్తుకిస్తున్న తండ్రిలా కృంగిపోయాడు. మనసులో కురుస్తున్న విషాదాన్ని దాచేసి "మీనా ! ఆ చీర నువ్వు తప్పనిసరిగా కొనాలి. ఆ చీరలో నీ అందం వర్ణించడం కాళిదాసు తరమా ?" మెచ్చుకున్నాడు తన గౌరవమైనా దక్కించుకుందామని.

భర్త ఔదార్యానికి ముగ్ధురాలయింది. సినిమాలో పతివ్రతలా భర్త కాళ్ల మీదపడి పోయింది. "జన్మ జన్మలకీ మీరే నా ప్రాణ నాథులు"

ఆ సాయంత్రం పంచాంగం తీసి ముహూర్తం గుణించింది. మర్నాడు సాయంత్రం ఆరుగంటల యిరవై ఏడు నిముషాలకి కొనాలి. మీనాక్షికి పంచాంగంపై వెర్రినమ్మకం.

మీనాక్షి పట్టుచీర కొంటుందన్న వార్త ఆమె అంతరంగికులకు తెల్సిపోయింది. ముందర వాళ్లు విలపించారు. ఈర్ష్యతో మూల్గారు. కాని తప్పదు. ఇద్దరూ వెంటనే పరిగెత్తుకొచ్చారు.

"అత్తయ్యా ! నువ్వా పట్టుచీర కొనాలి. ఆ రుక్మిణీ అమ్మాళ్ పొగరు తగ్గాలి. నీకు మాత్రం ఏం తక్కువ?" అంది సర్వలక్ష్మి.

ఆమెకి పాతికేళ్ళుంటాయి. అందాన్నిపొందడం ఎలా? అన్న విషయం మీద మీనాక్షి దగ్గర ట్రయినింగ్ అవుతోంది.

సర్వలక్ష్మి అంత యిదిగా పొగడటం సర్ప కుమారి కిష్టం లేకపోయింది. ముందుగా ఆమె పొగడటం ముళ్ల మీద నడచినట్లుంది. ఆమె పొగడ్తకి మీనాక్షి ఎక్కడ ఉబ్బిపోయి తనని నిర్లక్ష్యం చేస్తుందనో ఆ పిల్ల భయం.

"అక్కా! ఆపట్టు చీరలో నువ్వు బావా ఒక ఫొటోదిగి నా కియ్యి. కలకాలం పూజించుకుంటాను" తను సర్వలక్ష్మికంటె బాగా పొగిడానని సంతోషించింది. మనసులో మాత్రం అసహ్యపడింది. "ఛీ...ఈ సన్యాసినా పూజ చేయటం" నాలికమీది మాటలే కదాని తృప్తి పడింది అసలు సర్పకుమారి మీనాక్షి శిష్యరికం

---

ఒక అధునాతనమైన హోటల్లోని ఒక టేబుల్ ముందు ఒక అమ్మాయి కూర్చొని ఉంది. అంతలోనే ఒక యువకుడు అక్కడికి వచ్చి ఎంతో మర్యాదగా 'కూర్చోవచ్చా' అని అడిగి కూర్చొని కాఫీ త్రాగాడు. బేరర్ తెచ్చిన బిల్లు చూస్తూ ఆ యువకుడు ఆశ్చర్య పోతూ ఉండగా ఆ అమ్మాయి కల్పించుకుని "మేమిద్దరం ఒకటేనాడు" అని చెప్పింది బేరర్‌తో. ఆ యువకుడు వెళ్లిపోయిన తర్వాత బేరర్ ఆ అమ్మాయి దగ్గరకి వచ్చి క్షమాపణ చెప్తూ 'మీరిద్దరూ కనీసం ఒక్కమాటైనా మాట్లాడుకోకపోవడం చూసి భార్యాభర్తలై ఉంటారనుకున్నాను'అన్నాడు.

---

చేయడంలో ఓ స్వార్థముంది. ఆమె హృదయేశ్వరుడికి అన్ని వ్యసనాలు వున్నయి. ఒక్క పెళ్లాం మీద తప్ప, అన్నిటిమీద ప్రేమ వుంది. ఇంట్లోకి పైస యివ్వకపోయినా అన్ని మర్యాదలు జరగాలి. అందుచేత సర్ప కుమారి పీకైనంత అప్పులుచేసి సంసారం పోషిస్తున్నది. రుక్మిణీ అమ్మాళ్ కి మీనాక్షికి మధ్యనున్న పొరలేవో యిట్టే కనిపెట్టేసింది.

ఇద్దరి కోరికలు తీరుస్తానని వాగ్దానం చేసింది.

మర్నాడు సాయంత్రం మీనాక్షి సర్వలక్ష్మి, సర్పకుమారి సమేతంగా బజారుకు బయలు దేరింది.

ఇటు సర్వలక్ష్మి; అటు సర్పకుమారి నడుస్తూ మీనాక్షిని పొగిడి పారేస్తున్నారు.

ప్లాస్టరాఫ్ పారిస్ బొమ్మలతో, రంగు రంగుల దీపాలతో వెలిగే దగాచంద్ కొట్టు మూసి వుంది.

మీనాక్షి నాడి సలచబడింది.

"అక్కా ! ఆ దగాచంద్ కుటుంబంతో సహా వాళ్ల దేశం పెళ్లికి వెళ్లాడుట...పది రోజులదాకా కొట్టు తీయరట "సర్పకుమారి ప్రక్కషాపులో అడిగి వేగిరం 'టెలిగ్రాం'లా వచ్చేసింది.

మూడు లక్షలతో ముచ్చటగా తీసిన పిక్చర్ మూడురోజులు ఆడకుండా ఫ్లాపైన ప్రొడ్యూసర్‌లా డీలాపడి పోయింది మీనాక్షి. "ఎవర్నో పెట్టి వెళ్లచ్చుగదా ... కొడుకు లున్నారుకదా !"

సర్వలక్ష్మికి ఛాన్సు వచ్చింది "నీకు తెలియదత్తయ్యా...దగాచంద్ కొడుకుల్లో అన్నీ సుగుణాలే ... వాళ్ళకి పెత్తనమిస్తే దగాచంద్ దివాళాయే ... మన సర్పకుమారి మొగుడే యింకా జూనియర్." వెటకారంగా చూసింది సర్పకుమారి కోసం.

పదిమందిలో భర్తని అవమానిస్తే పతివ్రతకు కోపంరాదూ ! "సరివింద సామెత మరచిపోకు ! నీ అందాన్ని భరించలేకే కదే నీ మొగుడు రాత్రి భోగం వీధిలో తిరుగుతున్నాడు."

తానింత కష్టములో వుండగా పిల్లిలా కొట్టుకోడం మీనాక్షికి నచ్చలేదు. ఇద్దర్ని గదమాయించింది. "చాలిక."

అప్పటికి ట్రాఫిక్ పోలీసు, చిన్నపుంచు వాళ్లముందుకు వచ్చారు. మీనాక్షి ఏమీలేదని సర్దడానికి అరగంట పట్టింది. అర్థమా యితో అంతా నమ్మేసి, "ట్రాఫిక్ న్యూసెన్సు చెయ్యకూడదని" సెలవిచ్చి పోలీస్ కదిలాడు.

మీనాక్షికి తల కొట్టేసినట్లయింది. సర్వలక్ష్మి, సర్పకుమారి భయంభయంగా నిలబడ్డారు. నోటికి పక్షవాతం వచ్చినట్లయింది యిద్దరికీ.

మీనాక్షి యింటికి వచ్చేసింది.

*     *     *

సర్వలక్ష్మి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లా వచ్చేసింది. గ్లాసుడు మంచినీళ్లు అడిగి త్రాగింది. రవంత విశ్రాంతి పొంది "అత్తయ్యా ! శుభవార్త" అంది.

"ఏమిటి? రుక్మిణీ అమ్మాళ్ కేమయినా" మీనాక్షి ఆలోచనలంతకు మించిపోవు.

"కాదు. పట్టుచీరలు మహేంద్రా ఎంపో రియంకి రాత్రి వచ్చాయట ... "

## "నేను ఆ ఐదు రోజులు ఎవరి ముందుకూ వెళ్లేదాన్ని కాదు.



**ఇప్పుడు నాకు 'కేర్ ఫ్రీ' సానిటరీ నేప్‌కిన్‌లను గురించి అదృష్టవశాత్తు తెలిసింది మరియు నెలలో 30 పూర్తి రోజులు హాయిగా వున్నాను!"**

**వండర్‌రాప్‌గల క్రొత్త కేర్‌ఫ్రీ స్త్రీయొక్క దేహమునకు పూర్తి సౌఖ్యమును, పూర్తి రక్షణను యిస్తుంది.**

నెలలో ఆ ఐదు రోజులు స్త్రీయొక్క దేహమునకు ఒక ప్రత్యేక మైన రకపు రక్షణ తప్పకుండా కావాలి. ఆ బాధ్యతను తీసుకొనుటకు యిప్పుడు కేర్‌ఫ్రీ ఉంది.

కేర్‌ఫ్రీ యొక్క పై పొరయగు సాటిలేని వండర్‌రాప్ చెమ్మను లోపలి పొరలలోనికి త్వరగా పీల్చుకొంటుంది కనుక మీ చర్మము పొడిగా ఉంటుంది మరియు మీరు సౌఖ్యముగా ఉంటారు.




కేర్‌ఫ్రీ మాత్రమే నేప్‌కిన్ లోపలి పొరలలోనికి చెమ్మను ఏకరీతిగా చేరేలా చేసే, ప్రత్యేకమైన పీల్చే గుణముగల పదార్థముతో తయారుచేయబడినది. అందువలన ఒకేచోటు తడిసి పాడవదు.

నేప్‌కిన్ అడుగు భాగమంతా మరియు రెండు వైపులా చుట్టివున్న నీలి అంచు కారణముగా మరక పడుతుందను బాధ ఉండదు.

కేర్‌ఫ్రీ వాడుకలో ఎంతో పీలైనది. ఎందుకంటే, దానిని ఉపయోగించిన తరువాత సులభముగా 'ఫ్లష్' చేయవచ్చును. కనుక మీరు బయట తిరుగునపుడు లేక ప్రయాణములో చికాకు పడరు.

కేర్‌ఫ్రీ మీ దేహమునకు సౌఖ్యముగా సరిపోయేలా మార్చుకోగలిగే సైజులో లభిస్తోంది. ప్రతి ప్యాకులోను ఉచితముగా యివ్వబడే కేర్‌ఫ్రీ బెల్టు పెట్టబడింది.

**అమ్మయ్య! మీరు నెలలో 30 పూర్తి రోజులు హాయిగా ఉండగలరు!**




ఇప్పుడు దేనిలో యిమిడే క్రొత్త పోలీ బ్యాగ్‌లో

**జాన్సన్ & జాన్సన్•**

స్త్రీలకు హాయియైన రక్షణకు

• Trade Mark ©Johnson & Johnson India Ltd.

మీనాక్షి మనసు కుదుటపడింది.

"అయితేనేడు. ఈవాళే తెచ్చేద్దాం. ఆలస్య మైనకొద్దీ స్టాకు ఆయిపోవచ్చు"



# మీనాక్షి శాపం

"మరి మంచిరోజే యివాళ..."

"ఆ ... పంచమి రెండున్నరదాక మిగిలి వుంది."

మీనాక్షి రెండు క్షణాల్లో తయారయింది. అంతదాకా నిద్రపోతున్న బుజ్జిగాడు లేచాడు. తల్లి ఎక్కడికో ప్రయాణమైందని తలచాడు. వెంటనే భూపాలరాగం అందుకున్నాడు.

బిస్కట్లు, బొమ్మలు అన్నీ వృధా అయినాయి. తల్లి ఊరుకోబెట్టే కొద్దీ రెట్టింపు వేగంతో ఏడ్చి తన పౌరుషాన్ని నిలబెట్టుకుంటున్నాడు.

"వాడ్నికూడా తీసుకురా ... " నోరు జారింది సర్వలక్ష్మి.

మీనాక్షి ఉరిమి చూసింది. పిల్లాడ్ని ఎక్కడికయినా తీసుకెళ్లడం మీనాక్షికి చిరాకు. జనం తన వయస్సు ఎక్కువగా అంచనా వేస్తారని ఆమె భయం.

"కుమారి యింటిదగ్గరుందేమో చూడు" అంటూ సర్వలక్ష్మిని పంపింది. అడ్రసు సరిగ్గాలేని ఉత్తరంలా వెంటనే వచ్చింది "ఆవిడబజారులోకెళ్లేగుతున్నది అత్తయ్యా" అంటూ

మీనాక్షికి కంపరం ఎత్తిపోయింది. బుజ్జిగాడు తన రాగం మానలేదు ఏమయింది వెధవకి, జీడిలాపట్టుకున్నాడు. ఏదయ్యామైన పట్టుకోలేదుకదా!

"పోన్లే అత్తయ్యా ... సాయంత్రం పోదాం."

వాయిదా మీనాక్షికి సుతారం యిష్టంలేదు. కసిగా రెండు వడ్డించింది కొడుకుని ... అబ్బే వాడు ఆరంభశూరుడు కానని నిరూపిస్తూ, వెయ్యి బాజాల ధ్వనికి రాగం పెంచాడు.

అంతే! ఇరుగుపొరుగు మూగిపోయారు.

"ఏమయింది పిల్లాడికి? పడ్డాడా ?"

"ఏ పురుగయినా కుట్టిందా?"

"గాలేమో చూడండి"

"వాతం కమ్మలేదు కదా!"

రకరకాలుగా వ్యాఖ్యానిస్తూ అమ్మలక్కలు వచ్చేశారు.

మీనాక్షి ఏం లేదంది, నిద్రలేచి ఏడుస్తున్నాడంది. వాడికది ఉలవాటే అంది. కాస్సేపు ఏడ్చి ఏడ్చి వాడే వూరుకుంటాడంది.

అమ్మలక్కలు నిరుత్సాహం చెందారు.

ఇంకా బుజ్జిగాడు సన్నగా కుంయ్ మంటున్నాడు.

పిల్లాడ్ని సర్వలక్ష్మికిచ్చి ఎదుటి వీధిలోని పోస్టాఫీసుకి బయలుదేరి రింగ్‌చేసి "హలో" అంది.

"హలో...ఎవరుకావాలి"మేనేజరు కంఠం వినిపించింది.

"నమస్కారం బాబయ్యగారూ ... వార్ని ఒక్కసారి పిలుస్తారా...పిల్లాడికి రొంపవాతం కమ్మినయి... డాక్టరు కోసం వెళ్లే వాళ్లే లేరు"

"అంజనేయులు మంచి వర్కులో ఉన్నాడమ్మా...నేనే పిలుచుకు వస్తాలే... కుర్ర సన్నాసి ఆతడేం చేస్తాడు?"

వెలగపండు అడ్డంపడింది. ఆత్రంగా "వద్దు బాబయ్యగారు. పెద్దవారు మీరుశ్రమ... ఎండలో నడిస్తే మీకు బి. పి ఎక్కువై పోతుంది. ఆయన్నే పంపండి"

మీనాక్షి వచ్చిన పది నిమిషాల్లో ఇంటి ముందు కారాగింది. అంజనేయులు ఆత్రంగానూ, చైల్డ్ స్పెషలిస్టు బాలరాజుదీవిగానూ దిగారు.

"మీనా! ఏడిబాబు" అంజనేయులు కంగారుగా గదిలోకి వచ్చాడు

బాలరాజు హాల్లో కూర్చున్నాడు. ఆతడు ప్రాక్టీసు పెట్టిన అర్ధ సంవత్సరానికి యిదే తొలి కేసు. వణుకుని బింపంతంగా ఆపుకుంటూ..."వెంటనే బాబుని తీసుకురండి. కేసు కాంప్లికేటెడ్ అయిపోతే కష్టం... మా లాంటి స్పెషలిస్టువుంటే ఫరవాలేదనుకోండి. అవసరమైతే సర్జరీ చేసేస్తా" కర్చీఫ్‌లో ముఖం తుడుచుకుంటూ డబ్బా వాయించ సాగాడు

"మీరన్నీ యిలాంటి పనులేనండి......" మీనాక్షి కళ్లెగరేస్తోంది.

"నోడ్మయ్ యిక. మా మేనేజరుగార్ని పిలిచి చెప్పావు కదటూ...ఉరుకు బాపమరదిని రప్పించాడు..."

సర్వలక్ష్మి సన్నగా నవ్వుతుంటోంది.

ఆంజనేయులు మూడయిదులు బాలరాజు చేతిలో పెట్టి "క్షమించండి డాక్టరుగారూ! ఆడవాళ్లు తెలుగుమందు వేయించారు, బాబు నిద్ర పోతున్నా"డన్నాడు.

బాలరాజు కంగారు తగ్గింది."ఆల్‌రైట్. డోంట్ వర్రీ. ఐ ఎక్స్పెక్ట్ యువర్ కాల్

(32వ పేజీ చూడండి)

# బంగారు కలలు

## యద్దనపూడి సులోచనారాణి

## 28

పురుషోత్తంగారు ముందు గదిలో కూర్చుని పేపరు చూస్తున్నారు. ఇంతలో చిదంబరం గొడుగు చంకన పెట్టుకుని, 'బావా! బావా!' అని కేకలుపెడుతూ వచ్చాడు.

ఆయన పేపరు పక్కకుతీసి, హఠాత్తుగా వూడిపడిన చిదంబరాన్ని చూస్తూ ఆశ్చర్యంగా, 'ఏమిటి ?' అన్నారు.

పురుషోత్తంగారిని చూడగానే, చిదంబరం, 'బావా !' అన్నాడు బేలగా.

ఆయన ముఖం చూస్తే రాకూడని ఆపద ఏదో వచ్చి నెత్తిమీద పడి కృంగదీస్తున్నట్టుగా వుంది.

'ఏమిటయ్యా !' అన్నారాయన ఖంగారుగా.

చిదంబరం జవాబు చెప్పలేదు. గొడుగు క్రింద పడేసి, ఎదురుగా వున్న బల్లమీద కూర్చున్నాడు. కళ్లనిండా నీళ్లు ముంచుకురావటంతో ఉత్తరీయం చెంగు ముఖాన కప్పుకుని బావురుమన్నాడు.

పురుషోత్తంగారు చప్పున లేచివచ్చి ఆయన పక్కన కూర్చుని భుజం తట్టి కుదుపుతూ, 'ఏమిటసలు ? ఏమైందో చెప్పు' అన్నారు గాభరాగా.

'ఏం చెప్పను బావా ! నా రాత బద్దలైంది. నా పరువు బజారులో పడింది. నిన్నటినుంచీ రాధ యింట్లో లేదు.'

'ఆ !' ఆయన తెల్లబోయారు.

'మొన్న మధ్యాహ్నం జ్యోతితో కలిసి వెళ్లింది. ఇద్దరూ కలిసి యిక్కడికి వస్తున్నామని చెప్పారు. వచ్చిందా అసలు ?'

'వచ్చిందే !'

'జ్యోతితోపాటు తిరిగివచ్చిందిట ! కానీ యింటికి సరాసరి రాలేదు. స్నేహితురాళ్లు అందరి యిళ్లూ వెతికాను ఎక్కడా లేదు. ఖంగారేసి పోయి, ఏమైందో ఏమిటోనని పోలీసు రిపోర్ట్ యిచ్చాను.'

'ఏమైనా ఆచూకీ దొరికిందా ?'

ఆయన తలవూపి వూరుకున్నాడు.

'ఎక్కడుంది ?'

'హోటల్ రూమ్‌లో వుందిట ! పోలీసులు అరెస్ట్ చేసారు !'

చిదంబరం రాగాలు వినిపించగానే, గదిలో పడుకునివున్న రవి కూడా లేచి వచ్చాడు.

'ఏమిటి మామయ్యా నువ్వనేది ? మన రాధ సంగతేనా నువ్వు చెప్పేది ?'

'అవున్రా బాబూ ! అదే! మేకలాటి పిల్ల దానికింత ధైర్యం ఎలా వచ్చిందా అని విస్తుపోయాను. పోలీసులు ఆ మాట చెప్పగానే నరికి పోగులు పెడదామని వెళ్లాను. వెళితే—''

'ఊ ! వెళితే ?'

'రాధ పట్టుబడింది ఎవరితోనో కాదు మన వేణూతో ! యిద్దరూ హోటల్లో భార్యా భర్తలుగా సంతకాలు చేసి రూమ్ తీసుకున్నారుట !'

'ఆ !' రవి, పురుషోత్తంగారు యిద్దరూ పిడుగు పడ్డట్టుగా చూసారు.

'ఈ కుంభకోణం నాకేం తెలుసు ! పిల్ల కనిపించకపోతే ఖంగారుపడి రిపోర్ట్ యిచ్చాను. యిదేమిటమ్మా యిట్లా చేసావూ అని దాన్ని చివాట్లు వేస్తే, బావ పెళ్లి చేసుకుంటానని అన్నాడు నాన్నా! అతని మాట కాదనలేకపోయాను.' అంటూ బావురుమంది.

'యిప్పుడు యిద్దరూ ఎక్కడున్నారు ?' పళ్ల బిగువున అడిగారు పురుషోత్తం.

'పోలీసు స్టేషన్లో !'

'హరి భగవంతుడా ! వీడి కిదేం పోయేకాలం !' పురుషోత్తంగారు కృంగిపోతున్నట్టుగా అన్నారు.

'వయసు బావా ! వయసు ! అదే ఎన్ని కోతి వేషాలయినా వేయిస్తుంది ?' అంటూ సర్ది చెప్పాడు చిదంబరం.

'నాయనా రవీ !—' పెద్ద కొడుకు వైపు చూసారాయన.

''మీరేం ఖంగారు పడకండి నాన్నా ! నేను వెళ్లి వాళ్లిద్దరినీ యిక్కడికి తీసుకువస్తాను.' అన్నాడు రవి బైలుదేరుతూ.

'నేను కూడా వస్తాను.' చిదంబరం క్రింద పడేసిన గొడుగు అందుకుని లేవబోయాడు.

'నువ్విక్కడే వుండు మామయ్యా ! నిన్ను చూసి రాధ యింకా బెదిరిపోతుందేమో !' అనేసి రవి వెళ్లిపోయాడు.

'నేనెంత త్వరగా దాటిపోతే అంత అదృష్టవంతుడిని ! ఈ అప్రాచ్యుడి మూలంగా యింకెన్ని చూడాల్సి వస్తుందో !' అన్నారు పురుషోత్తంగారు భారంగా.

## 29

'ఏరా ! నీ కిదేం పోయేకాలం ? పెళ్లికాని ఆడపిల్లని అట్లా హోటల్‌కి తీసుకుపోవటానికి సిగ్గులేదూట్రా ?' పోలీసు స్టేషన్ నుంచి రాధని, వేణుని విడిపించి యింటికి తీసుకురాగానే పురుషోత్తంగారు వుడికిపోతూ అన్నారు.

'మామయ్య రిపోర్ట్ యిస్తాడని మాకేం తెలుసు ?' వేణు నిర్లక్ష్యంగా అన్నాడు.

'వాడు మగపిల్లవాడు. సరే ! అసలు దీనికి బుద్ధి ఎలా లేకపోయిందీ అని ! ఇక జన్మలో దీనికి పెళ్లి అవుతుందా ?' చిదంబరం గొడుగుపెట్టి రాధని కొట్టబోయాడు.

రవి అడ్డం వచ్చి ఆయన్ని వారించాడు.

'మామయ్యా ! జరిగింది చాలక, యింకా ఈ రాద్ధాంతం ఏమిటి ?'

'నీకేం తెలుసురా ? నా కడుపుకోత ! ఇప్పుడు దీన్ని పెళ్లి ఎవరు చేసుకుంటార్రా ! రేపు ఏ నెలో తప్పిందనే వార్త తెలిస్తే, యిక నేను యింత విషం పుచ్చుకుని గుటుక్కుమనాల్సిందేగా !'

'నువ్వేం బాధపడకు మామయ్యా ! రాధకి — వేణుకి పెళ్లి జరిపించేద్దాం !'

'బాబూ ! రవీ !' చిదంబరం రవి రెండు చేతులూ పట్టుకున్నాడు.

'ఈ మాట మీ నాన్నకూడా అనాలికదా !'

'అనటానికి నాకేం అభ్యంతరం లేదయ్యా ! కానీ పెద్దవాడు రవి పెళ్లి కాకుండా, చిన్నవాడి పెళ్లి ఎలా చేస్తాం ! నలుగురూ ఏమైనా అనుకోరూ ?'

రవి తండ్రి దగ్గరగా వచ్చాడు.

'నాన్నా ! ఎవరూ ఏమీ అనుకోరు. మన యిబ్బందులు, కష్టసుఖాలు మనవి. లగ్నం పెట్టించండి. వేణు పెళ్లి చేసేద్దాం !' అన్నాడు.

'ఏమోరా ! నీయిష్టం. నువ్వేది మంచి అనుకుంటే అలా జరిపించు.' అన్నారాయన.

చిదంబరం కూతురు వైపు చూసాడు

**జరిగిన కథ : 11** రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ, డాక్టర్ ప్రసాద్‌లు కూడాపురుషోత్తంగారివద్ద పెరిగారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగానికి హైదరాబాద్ వెళ్లిన రవి పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారినీ, వారమ్మాయి జ్యోతి మొదలైనవారిని కలుసుకుంటాడు. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మహత్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్ డాన్సర్‌గా మారిందీ రవికి చెప్తుంది. చిదంబరం ఇంట్లో చదువుకుని ఉంచితే, రాధతో చనువు పెంచుకుంటుంటాడు వేణు. సరోజ కూతురు ఉమని పెంచటానికి తీసుకు వెళ్తాడు రవి. రాజారావుగారి సహాయంతో ఫ్రూట్ కానింగ్-ఇండస్ట్రీ స్థాపిస్తాడు రవి. జైలు నుంచి విడుదలయిన శేషగిరి కారులో వెళ్తున్న సరోజని చూస్తాడు. సరోజ సంపాదనంతా కాజేసాడని రవిని నిందిస్తాడు శేషగిరి. ఫ్యాక్టరీ పైకి వచ్చేదాకా జ్యోతితో తన వివాహాన్ని వాయిదా వేస్తాడు రవి. సరోజ 'నర్స్' కావాలనుకుంటుంది. చిదంబరం ఎలాగైనా రాధను వేణు కిచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు. రవిని 'ఏప్రిల్ ఫూల్' ని చేస్తుంది జ్యోతి.

ఆయన ముఖంలో, రెప్పపాటుగా విజయగర్వం నాట్యం చేయటం ఒక్క రాధకే అర్థమైంది.

## 30



ఫాక్టరీ ఆఫీసులో —

చిదంబరం — తోటి గుమాస్తాలు కూర్చుని పని చేసుకుంటున్నారు. రాధ — వేణుల పెళ్లి నిశ్చయం అయింది! చిదంబరం చాలా వుత్సాహంగా వున్నాడు. ఎకౌంటెంట్‌తో పరాచికాలు ఆడుతూ, ఫైల్స్ చూస్తున్నాడు.

ఇంతలో ప్యూన్ ఆనాటి పోస్ట్ తీసుకుని రవి గదిలోకి వెళుతున్నాడు.

చిదంబరం అతన్ని కేకవేసి పిల్చాడు.

'ఇదుగో నిన్నే! అయ్యగారు యీ రోజు కూడా వూరు నుంచి రారుగానీ, ఆ పోస్ట్ యిక్కడకి పట్రా' అంటూ ఆజ్ఞాపించాడు

ప్యూన్ వుత్తరాల కట్ట తెచ్చి ఆయన టేబిల్ మీద పెట్టి వెళ్లాడు.

పురుషోత్తం ఒక్కొక్కటే తిరగేస్తుండగా, అతని దృష్టి ఒక కవరుని ఆకర్షించింది. అది రవికి పర్సనల్‌గా వచ్చిన వుత్తరం.

చిదంబరానికి ఒకళ్ల వుత్తరాలు చదవాలంటే ఎక్కడలేని సరదా! దాన్ని చించి చూసాడు. అది చదవగానే, ఆయన కనుబొమలు పైకి లేచినాయి. మళ్లీ, మళ్లీ రెండు మూడు సార్లు చదివాడు. అందులో యిలా వుంది.

'డాడీ! నువ్వు పంపిన బొమ్మలు చాలా బాగున్నాయి. సోమవారం మా స్కూలులో పేరెంట్స్ డే జరుగుతుంది కాబట్టి నువ్వు రా! రాకపోతే నాకు కోపం వస్తుంది. ఉమ.' అని వుంది.

చిదంబరం వెంటనే, 'అయ్యా! ఎకౌంటెంటూ! ఒక్కసారి యిలా రండి.' అంటూ పిలిచాడు.

ఆయన లేచి వచ్చాడు

'ఈ బేబీ ఉమ ఎవరండీ?'

'ఏమో నాకూ తెలియదండీ! ప్రొప్రయిటర్ గారు ప్రతి నెలా డబ్బు పంపిస్తూ వుంటారు.'

'అలాగా! ఫాక్టరీ పెట్టినప్పటి నుంచీ యిక్కడ పని చేస్తున్నాను! లెక్కలన్నీ నేనే చూస్తున్నాను! ఒక్కనాడూ నాకు తెలియలేదే!'

'ఎలా తెలుస్తుందండీ! పంపించమన్న ఆయనకి, పంపిస్తున్న నాకూ తప్ప మరో నరమానవుడికి తెలియదు. ఆ డబ్బు ఫాక్టరీ ఖర్చుల్లో రానివ్వద్దనీ, ఆయన స్వంత ఖర్చులకి వాడుకున్నట్టు వ్రాయమనీ చెప్పారండీ!'

'అలాగా! ఈ బేబీ ఉమ ఎవరో అనాథ పిల్లే అనుకుందాం దానికింత రహస్యం దేనికయ్యా!'

'ఏమోనండీ! పెద్దవాళ్ల రహస్యాలు మనకేం తెలుస్తాయి! మనం యిక్కడ వాళ్ల ఉప్పు తిని బ్రతికేవాళ్లం! వాళ్లు ఏ పని ఎలా చేయమంటే అలా చేయటమేకదా మన కర్తవ్యం!'

'ఇది ఎన్నాళ్లనుంచి జరుగుతోంది?'

'ఈ ఫాక్టరీ మొదలైనప్పటినుంచీనండీ.'

'సరే! మీరు వెళ్లి మీ పని చూసుకోండి'

చిదంబరం డ్రాయరు తెరిచి, తాళంచెవులు తీసుకుని, లేచి రవి గదిలోకి వెళ్లాడు

రవి డ్రాయరు సొరుగులు వెతకగా, అందులో ఉమ ఫొటో, సరోజ కృతజ్ఞతలు తెలుపుతూ వ్రాసిన ఉత్తరం కనిపించాయి!

'అబ్బో! చాలా గ్రంథం వుందే!' అంటూ అవన్నీ యథాప్రకారం సర్దివేసాడు

చిదంబరం ఆల్మైరా మూసి, డ్రాయరు సొరుగు తాళంవేసి, తలెత్తేసరికి, గుమ్మంలో ఆజానుబాహువు అయిన ఒక వ్యక్తి నిలబడి వున్నాడు. అపరిచితుడైన ఆ వ్యక్తిని చూడగానే చిదంబరం ఒక్క క్షణం తికమక పడిపోయాడు ఆ వెంటనే ఎందుకైనా మంచిది అని 'నమస్కారమండీ!' అన్నాడు.

చిదంబరం నమస్కారం చేయగానే, శేషగిరిలో మరింత రీవి కనిపించింది.

'ఊ! మీ ప్రొప్రయిటర్ ఎక్కడ?' అన్నాడు లోపలకి వస్తూ

'ఊళ్లో లేరు. రేపు సాయంత్రం వస్తారు.'

చిదంబరం ఎంతో వినయంగా చెప్పాడు

అతను సరాసరి వచ్చి రవి కూర్చునే కుర్చీలో కూర్చున్నాడు.

చిదంబరం ఖంగారుపడ్డాడు

'తమరు—' అన్నాడు సంశయంగా.

'ఈ ఫాక్టరీకి అసలు ప్రొప్రయిటర్ని!'

చిదంబరం ముఖంలో ఆశ్చర్యం కనిపించింది.

'అంటే—'

'ఈ ఫాక్టరీ పెట్టటానికి డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందో తెలుసా?'

'ఏదో — లోన్ తీసుకున్నాం అని చెప్పకుంటున్నారే —'

'నాన్సెన్స్! అంతా నాటకం! యిదంతా నాది! నా భార్య కష్టార్జితం!'

'మీ—భార్యదా!' చిదంబరం యింకా ఆశ్చర్యపోయాడు.

'ఆవిడ ఎందుకు యిచ్చిందండీ యింత డబ్బు?' అన్నాడు

'ఎందుకా! ఒక పెళ్లి అయిన ఆడది యింకో పరాయి మగాడికి ఎందు కిస్తుంది? మోజు! మోజు పుడితే యిక వుచితానుచితాలు ఎక్కడ తెలుస్తాయి!'

'అర్థమైంది! యిక మీరేం చెప్పనవసరం



## సాహిత్యంలో ఆటలు —సేకరణ : ద్వాదశి దుర్గ

- ★ పాచికల ఆటని రెడ్డి రాజుల నాటి నాచన సోముడే మొదట విపులంగా వర్ణించాడు
- ★ కోడి పందాల వర్ణన 1300 నాటికే కేతన రాసిన దశకుమార చరిత్రలో కనిపిస్తుంది.
- ★ అచ్చన గాయలు, ఓమన గుంటలు అనంతామాత్యుని భోజరాజీయంలో పేర్కొబడ్డాయి
- ★ రెడ్డి రాజుల కాలంలో గారడీ విద్య (బిందుమతీ విద్య), చదరంగం సాహిత్యంలో ప్రవేశించాయి.
- ★ వేటలలో పక్షుల వేటను ఆటగా పేర్కొన్న మొదటి కవి కొఱవి గోపరాజు.
- ★ నేటి తెలంగాణాలోని బతకమ్మ ఆటకీ, రాయలసీమలోని బొడ్డెమ్మ ఆటకీ రెడ్డి రాజుల కాలం నాటి గొండ్లి (కుండలాకార నృత్యం) ఆట మూలమని సాహిత్యంలో చెప్పబడింది
- ★ 'హంశవింశతి' రాసిన అయ్యలరాజు నారాయణ కవి గుడిగుడి గుంజం ఆటని మొదటగా పేర్కొన్నాడు.
- ★ బొమ్మల పెళ్లిళ్లు, బొమ్మరిళ్లు ఆటలు రెడ్డి రాజుల సాహిత్యంలోనికి ప్రవేశించాయి

లేదు! నా కంతా అర్ధమైంది! అబ్బో! యిలాటి కేసులు నా జీవితంలో సవా లక్ష చూసాను.' అన్నాడు చిదంబరం.

చిదంబరానికి చాలా ఆనందంగా వుంది! ఎక్కడైనా, ఏదయినా లొసుగు వున్న వ్యవహారం వింటే ఆయనకి పరమానందం! ఈ కుంభకోణానికి, బేబీ ఉమ వుత్తరానికి తప్పకుండా సంబంధం వుంటుందని, ఆయన మనసు యిట్టే పసిగట్టేసింది.

శేషగిరి చిదంబరాన్ని పరకాయించి చూసాడు.

'ఈ ఆఫీసులో నీ పనేమిటి ?'

'మేనజర్ నండీ!'

'సరే! మీ ప్రొప్రయిటర్ వచ్చిన తర్వాత మళ్లీ వస్తానుగానీ, డబ్బంటే యిప్పటికి కొంత యిప్ప!'

'డబ్బయితే చాలా వుంది! కానీ యిచ్చే అధికారం మాత్రం నాకు లేదు. తమరి డబ్బు తమకి న్యాయంగా అంతా దక్కాలంటే, మార్గం నేను చూపించగలను!'

'ఏమిటది ?'

'ఈ ఫాక్టరీ అంతా, రాజారావుగారు అని ఆయన ప్రోత్సాహం వల్ల మొదలైంది. ఆయన తన కూతురుని రవికి యివ్వబోతున్నారు! మీ కేసు ఆయన దగ్గరకి వెళితే మీకు అన్ని విధాలా న్యాయం చేకూరుతుందని నా నమ్మకం!'

'ఆయన ఎక్కడుంటాడు ?'

'అడ్రస్ నేనిస్తానుగా! కానీ—ఆయనముందు, మీరిలా – మాట్లాడితే పని జరగదు! ఆయనసలే రిటైర్డ్ మిలటరీ మాన్! ఫైర్ బ్రాండ్! షూట్ చేస్తానంటాడు! చేస్తాడుకూడా! మీరు బాధపడుతున్నట్టు గా, అనునయంగా – అడగాలి! అప్పుడు పని జరుగుతుంది.'

'థ్యాంక్యూ! మీరెంత మంచివారండీ!' శేషగిరి కుర్చీలో నుంచి లేచి ఆయన రెండు చేతులూ పట్టుకున్నాడు. 'ఈ లోకంలో యింకా మీలాటి ధర్మాత్ములు వున్నారుకాబట్టే, నాలాటి అమాయకులు బ్రతకగలుగుతున్నారు మీ మేలు మర్చిపోలేను' అని కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

చిదంబరం చేతిలో చాలా చక్కటి పావు చిక్కినంత ఆనందం కలిగింది వేణు అల్లుడు కాబోతున్నాడు. ఎలాగైనాసరే, ఈ ఫాక్టరీ అతనికి కట్టపెట్టి, దీనిమీద అధికారం తన చేతిలో యిముడ్చుకోవాలి!

దానికి అదృష్టవశాత్తూ చక్కటి నాందీ ప్రస్తావన జరిగింది!

## 31

కన్నీళ్లతో, గుండెలుపిండే ఆవేదన దిగమింగుతున్నట్టుగా శేషగిరి చెప్పలేక చెప్తున్నట్టుగా, చెప్పేదంతా వినగానే రాజారావుగారి నోట్లో సిగార్ జారి క్రింద పడినంత పనైంది.

ఆయన మనసులో కలిగిన కలవరం ముఖంలో కనిపించనివ్వలేదు

శేషగిరి చేతులు జోడించి నమస్కరించాడు.

'బాబూ! మీరు పెద్దవారు! మంచీ చెడూ తెలిసినవారు! రవి నా భార్యని ఎక్కడ దాచాడో నాకు తెలియటంలేదు! ఒక్కసారి నేను ఆమెతో, ముఖాముఖీ మాట్లాడే అవకాశం కలిపించమని ప్రార్థిస్తున్నాను! మీరు అనుభవజ్ఞులు! నా మాటలు గుడ్డిగా నమ్మవద్దు రవిని పిలిపించి అడగండి. మీరు ఆరాతీసి నిజానిజాలు తెలుసుకోండి. నేను చెప్పేసదాంట్లో మీకేదయినా అబద్ధం వుందని తెలిస్తే నన్ను నిలువునా చీల్చేయండి! వస్తాను.' ఎంతో నమ్రతగా అని వెళ్లిపోయాడు.

శేషగిరి గుమ్మం దాటి బైటకి వస్తుంటే, శుభలేఖ పుచ్చుకుని, మెట్లెక్కి వస్తూ, చిదంబరం ఎదురయ్యాడు. ఇద్దరూ ఒక్క క్షణం చూసుకున్నారు. శేషగిరి చిదంబరానికి కన్నుగీటి వెళ్లిపోయాడు.

చిదంబరం ఆశ్చర్యం నటిస్తూ, శేషగిరిని తిరిగి, తిరిగి చూస్తున్నట్టుగా లోపలకి వచ్చాడు.

'రావయ్యా! రా!' అన్నారు రాజారావుగారు.

చిదంబరం చేతిలో పెళ్లి శుభలేఖ ఆయనకిస్తూ, 'అమ్మాయి పెళ్లి నిశ్చయం అయింది. పెద్దలు తమరు తప్పకుండా వచ్చి ఆశీస్సులు అందచేయాలి.' అన్నాడు వినయంగా.

'అలాగా! ఎక్కడ పట్టావయ్యా అల్లుణ్ణి!' అంటూ శుభలేఖ తెరిచి చూసారు

'వాట్! వేణూ ఏనా ?'

'అవునండీ! అయిన సంబంధం. మా అమ్మాయి వాళ్లకి అన్నివిధాలా నచ్చిందిట! అడిగారు! సరేనన్నాను.'

రాజారావుగారు శుభలేఖ చూడగానే ఆలోచనలో పడ్డారు

'అవునూ! పెద్దవాడు రవి వుండగా చిన్నవాడి పెళ్లేమిటయ్యా! రవికి కూడా ఎక్కడైనా సంబంధం కుదిరిందా ?'

'లేదండీ! నేనుకూడా మా బావని యిదే నిలదీసాను! కానీ ఆయన సరిగ్గా సమాధానం చెప్పలేదు. రవికి పెళ్లి యిష్టంలేదుట! అసలు చేసుకోను అంటున్నాడుట ?'

'ఏం ? ఎందుకని ? కారణం ?'

'ఏమిటో! అంతా అయోమయంగా వుంది. ఎవరినైనా ప్రేమించాడో ఏమిటో తెలియదు! ఈ కాలం కుర్రాళ్లందరూ గుంభన అనుకోండి! వాళ్ల లోతుపాతులు కని పెంచిన తలితండ్రులకే తెలియటం లేదు. నేను చెప్పకూడదనుకోండి! మీరు మా బావకి ప్రాణ స్నేహితులు, రవి క్షేమం కోరేవారు కాబట్టి చెప్పినా ఫర్వాలేదేమో! మీరేమీ అనుకోనంటే – ఎక్కడా అననంటే –'

'చెప్పవయ్యా! ఏమిటది ?'

'శేషగిరి అని ఒక అతను మాటికీ మాటికీ మా ఫాక్టరీకి వచ్చి గొడవ చేస్తూ వుంటాడండీ! అతని భార్యని రవి దాచాడని అంటాడు! ఇదంతా నిజమో అబద్ధమో ఆ దేవుడికే తెలియాలి! రవి పెళ్లి చేసుకోను అనటానికి, యితని గొడవకి ఏమైనా సంబంధం వుందో ఏమిటో! మనమైతే చూడలేదు! వస్తాను! యింకా చాలాచోట్ల శుభలేఖలు యివ్వాలి తమరు తప్పక పెళ్లికి వస్తారుగా!' అన్నాడు చిదంబరం

'అలాగే!'

చిదంబరం వెళ్లిపోయిన తర్వాత రాజారావుగారు చాలాసేపు అక్కడే ఆలోచనగా కూర్చుండిపోయారు హఠాత్తుగా ఆయనకి మనసంతా భారంగా అయిపోయింది! రవి గురించి స్నేహితుడి కొడుకు అనే మమకారంతో కళ్లు మూసుకుపోలేదు కదా తనకి! ఏమీ లేనిదే శేషగిరి వచ్చి అంత ధైర్యంగా చెబుతాడా! అసలయినా, జ్యోతితో పెళ్లి అంటే సహజంగా, ఏ యువకుడు అయినా వెంటనే అంగీకారం తెలిపివుండేవాడు! రవి కాదనటంలో అర్ధం ఏమిటి? వెనక పీకులాట ఏదో వుండబట్టేనా? ఛి, ఛీ! ఏం మనుష్యులు! ఈ రోజుల్లో ఎవరినీ నమ్మలేకుండా వున్నాం ఆయన మనసంతా వికలం అయిపోయింది.

## 32

జ్యోతి అందంగా తయారై, గబగబా మెట్లు దిగి వచ్చింది

హాలులో మామూలుగా కూర్చునివున్న తండ్రిని చూస్తూ, 'ఓ! డాడీ! నువ్వింకా పేపరు చదువుతూనే కూర్చున్నావా ? అవతల లగ్నం టైమ్ అయిపోతుందేమో' అంది.

'ఏం లగ్నం అమ్మా!' పేపరులో నుంచి తల తీయకుండానే అన్నారాయన

'అబ్బా! ఈరోజు యింత హఠాత్తుగా నీకు మతిమరుపు ఎలా వచ్చింది డాడీ! రాధ పెళ్లి!

## బంగారు కలలు

మీ ఫ్రెండ్ పురుషోత్తం కొడుకు వేణూతో జరుగుతోంది.'

'అదా! నేను రానని రాత్రి చెప్పానుకదమ్మా! మన యింటికి సాయంత్రం బంధువులు వస్తున్నారన్నానుగా: నువ్వు బైలుదేరావేమిటి?' అన్నారాయన.

ఆయన ముఖకవళికలు చూస్తే జ్యోతి ఆ పెళ్లికి వెళ్లటం ఆయనకి ఏమాత్రం యిష్టం లేనట్టుగా వుంది.

'ఫో డాడీ! ఏమిటి నువ్వనేది! రాధ నా స్నేహితురాలు! వేణు మీ స్నేహితుడి కొడుకు! రెండువైపులా మనకి కావాల్సినవాళ్లే! మనం ఆరు గంటలకి తిరిగి వచ్చేయచ్చు! కారులో ఎంతసేపు వెళ్లివస్తాం! లే డాడీ!'

'నాకు చాలా బద్ధకంగా వుందమ్మా! అంత దూరం వెళ్లి మళ్లీ వెంటనే రావటం ఆ హైరాన తట్టుకోలేను. నువ్వుకూడా మానేస్తేనే బాగుంటుంది!'

'బాగుంది కనీసం నేనయినా వెళ్లబోతె ఏం బాగుంటుంది! నేను వెళ్లి నీ తరపున క్షమాపణలు చెప్పేసి, నీ భోజనం కూడా నేను చేసి వస్తాను!'

'జ్యోతీ–' ఆయన కోపంగా చూసారు.


'మా డాడీ మంచివాడు ' జ్యోతి అనునయంగా చూసింది

సరే! వెళితే వెళ్లావుగానీ! త్వరగా రా! సరిగ్గా నువ్వు 5 గ. కల్లా యిక్కడికి తిరిగిరావాలి తెలిసిందా!'

'ఓ. కె. డాడీ!' జ్యోతి చకచకా వెళ్లిపోయింది.

రాజారావుగారు కూతురు వెళ్లిపోగానే, సింహాచలం అని కేకవేసారు సింహాచలం పరుగెత్తుకు రాగానే, 'ఇదుగో చూడు! సాయంత్రం అమ్మాయిని చూడటానికి పెళ్లివారు వస్తున్నారు. మంచి టిఫిన్ ఏదయినా చెయ్యి. బజారు వెళ్లి స్వీట్లు, పళ్లు కొనుక్కొనిరా!' అంటూ పురమాయించారు.

(ఇంకా వుంది)



## యువతరం

ఫొటోగ్రాఫీలో డిప్లొమాలో ప్రథమ స్థాయి అందుకున్న మెరిట్ అవార్డు గ్రహీత అయిన 23 సంవత్సరాల యువకుడు యం. వి. రఘు అంతకు క్రితమే సైన్సు గ్రాడ్యుయేటు. విజయవాడలో ప్రెస్ క్లబ్ భవనంలో ఒక ఫొటోగ్రాఫీ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసి తన చేతనైనంతగా సేవ చేశాడు.

ఫొటోలు తీయటమే యితని హాబీ ట్రిక్ ఫొటోగ్రాఫీ అంటే మహాయిష్టపడతాడు. వి. ఎస్ ఆర్. స్వామి అంటే ఎనలేని గౌరవం. ఇంకా రేడియోలు మరమ్మత్తు చేస్తాడు. మోటార్ కారు నడుపుతాడు త్రోవలో అది చెడిపోతే కాస్తో కూస్తో బాగు చేయగలడు భీమవరం, గుంటూరు, రాజమండ్రి, విజయవాడలలో చదువుకున్న యీ యువకుడు "రాజకీయాలు మనల్ని నడుపుతున్నాయి కాని మనం వాటిని నడపటంలేదు" అంటాడు. నలుగురిలో తలలో నాలుకలాగ కలిసి మెలసి పని చేయాలంటే సరదా సినిమాటోగ్రాఫీలో శిక్షణ పొందాలని ఆకాంక్ష.


కట్నం గిట్నా వద్దండి పొట్టిగా వున్నా అమ్మాయి నాకు నచ్చాలి ... నాకు ఫొటోగ్రాఫీయే జీవిత లక్ష్యం కనుక దానిలో సాధన మొదటి కార్యక్రమం తరువాత సంగతి తరువాతే నన్నాడు.

మనిషి కళాత్మక దృక్పథం కలిగి వుండాలి నేను ఏం చేసినా, ఏ వుద్యోగంతో జీవించినా, కళాకారునిగానే జీవిస్తాను అన్నాడు రఘు సాంఘిక కార్యక్రమాలంటే భుజాలమీద వేసుకుని చేస్తాడు గేయాలు రాయటం కథలు రాయటం సర్దాలు

సినిమాలు ఫొటోగ్రాఫీకోసం చూస్తాడు ఈ పేజీలో వున్న బొమ్మకూడా రఘు తీసిందే– రఘూ ఛాయాగ్రహణంలో రాణించాలని ఆశించవచ్చు


– [ వీ రా జీ ]





మా బాబు పుట్టిన నెలనుండే శబ్దం ఎటునుండి వస్తే అటు, కరెక్టుగా తలతిప్పి చూసేవాడు దాంతో మేము, వాడు చేసే ప్రతి పనీ శ్రద్ధగా పరిశీలించేవాళ్లం. వాడికి పన్నెండవ మాసం నడుస్తుండగా ఒకసారి మా అన్నయ్య వచ్చాడు. ఒకరోజున మావాడిని ఎత్తుకుని ముద్దాడి కింద కూర్చోపెట్టాడు. అప్పుడు మా అన్నయ్య షర్ట్ జేబులోంచి డబ్బులు గల్లు మంటూ కింద పడ్డాయి వెంటనే మావాడు వాడి దగ్గరలో పడ్డ పదిపైసల నాణెం ఒకటి ఒక చేత్తో అందుకున్నాడు. అప్పుడు మా అన్నయ్య వింతపడి "ఓరి గడుగ్గాయి! నీకిప్పటినుండే డబ్బులంటే ఆశ ఏమిట్రా? ఇంకా కావాలా?" అని నవ్వుతూ మరో పదిపైసల నాణెం తీసి కింద పడేశాడు. మావాడు ఆలస్యం చేయకుండా, రెండవ చేత్తో దాన్ని అందుకున్నాడు మావాడి చేతుల్లో రెండు నాణేలు వున్నాయికదా! మూడో నాణెం వేస్తే ఏం చేస్తాడో చూద్దామని, మా అన్నయ్యకు అభిలాష కలిగింది. అనుకున్నదే తడవు మూడవ నాణెం, మావాడి ఎదురుగా పడేశాడు మావాడు ఒకసారి ఆ నాణెం వేపు చూశాడు మరొకసారి తన చేతులలో వున్న రెండు నాణేలవేపు చూసుకున్నాడు తరవాత ఏమాలోచించుకున్నాడో ఏమో, వెంటనే బోర్లా పడుకుని, మూడో నాణేన్ని నోటితో అందుకున్నాడు దాంతో వాడి చిన్న బుర్రలో వున్న చిన్నారి చిలిపి తెలివికి మేమంతా నవ్వుకున్నాం!


శ్రీమతి వై ఎస్. ఎల్. కాంతీరావ్,
దొండపర్తి




## మీరు కాల్షియం-శాండోజ్ తీసుకోండి

పసిపాప పెరుగుదలకు తల్లే ఆధారం. కేవలం కాల్షియం మాత్రమే పసిపాప యొక్క ఎదిగే పళ్ళు, ఎముకలను వృద్ధి చెయ్యగలదు. మీ పసిపాపకు కావలసిన కీలకమైన పాళ్ళలో కాల్షియం ఇవ్వటం కోసం మీరు తప్పనిసరిగా 3-4 కాల్షియం శాండోజ్ బిళ్ళలను రోజుకు 3 సార్లు చొప్పున చప్పరించాలి. కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం-శాండోజ్ విటమిన్లు సి, డి మరియు $బి_{12}$తో పుష్టివంతం చేయబడింది.

శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీలో ముందంజ వేసారు.



పాలిచ్చే తల్లికి మిగతావారి కన్న 3 రెట్లు ఎక్కువగా కాల్షియం అవసరం. మీకు అవసరమైనంతగా లభిస్తోందా?

**కాల్షియం-శాండోజ్®**

**ప్రతి రోజు ప్రతివారికి**

SANDOZ

dCP/CS/8d Tel

# సినిమా



"తులసి"లో కల్పన, భారతి

## శోభన్ ద్విపాత్రాభినయం!

అందాల నటుడిగా ఆదరణ అధికం చేసుకుంటున్న శోభన్‌బాబు విజయభట్ మూవీస్ రంగుల్లో నిర్మిస్తున్న చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు తెలిసింది. ఆయనకు మంజుల ప్రేయసిగా నటిస్తున్నది. ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు. ఒక వంగ చిత్రం యీ కథకు మూలం. ఆ చిత్రంలో ఉత్తమ్‌కుమార్ నాయక పాత్ర ధరించారని తెలిసింది.

## టైపిస్టు వలలో పడ్డ మేనేజరు!

అదొక ఆఫీసు. ఆ ఆఫీసుకు గిరిబాబు మేనేజరు. అక్కడ విజయలలిత టైపిస్టు. ఆమె బాబాయి అల్లురామలింగయ్య. డబ్బు దాహం పట్టిన మనిషి.

ఎవరికి ఎక్కడ వ్రాసిపెట్టియుందో అంటామే, అది నిజమే అనిపిస్తుంది. గాకపోతే మేనేజరు ఎవరి అబ్బాయో, ఏ వంశమో తెలియదు విజయలలితకు. ఆమె ఎలాంటిదో గిరిబాబుకు తెలియదు. ఆఫీసులో కాఫీకప్పులతో ప్రేమ ప్రారంభం అయింది. అది అలా ... అలా ... అలా ముదిరి పెండ్లికి దారి తీసింది. కన్న తల్లిదండ్రులు తెచ్చిన సంబంధాన్ని కాలదన్ని, వాళ్ల పరువుతీశాడు. కన్నవాళ్ల కడుపులో చిచ్చుపెట్టి టైపిస్టును పెండ్లి చేసుకొన్నాడు. కన్నకొడుకు యింత దారుణానికి వొడిగడతాడని కలలోకూడా వూహించని ఆ తల్లిదండ్రులు కుమారుడి వింత చర్యకు నిశ్చేష్టులయ్యారు. ఈ వుదంతం లావణ్యా పిక్చర్స్ వారి "అనగనగా ఒక తండ్రి" చిత్రంలో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సి. ఎస్. రావు దర్శకుడు.

అనగనగా ఒక తండ్రిగా గుమ్మడి గొప్పగా నటించారు. ఆయనకు అర్ధాంగిగా సావిత్రి పెద్ద సపోర్టు నిచ్చింది. మహేష్ (వారఫలాల రచయిత) నిర్మిస్తున్న యీ చిత్రానికి దాసం గోపాలకృష్ణ మాటలను, చక్రవర్తి సంగీతాన్ని సమకూర్చారు. ఇందులో రాజబాబు, రమాప్రభల హాస్యంలో ప్రత్యేకత కనిపిస్తుంది.

## దీర్ఘసుమంగళికి ప్రశంసలు

తమిళ సంవత్సరాదినాడు "దీర్ఘసుమంగళి" అనే చిత్రం విడుదలైంది. అదేరోజున విడుదలయిన యితర చిత్రాలకన్నా యిది బాగున్నదని అన్ని పత్రికలు సమీక్ష వ్రాశాయి.

సంసారపక్షంగా వున్న, ఒక సభ్యతగొన్న చిత్రంగా "దీర్ఘసుమంగళి"ని ప్రేక్షకులు పేర్కొన్నారు. అదే కథను గోపాలకృష్ణా ప్రొడక్షన్స్ తెలుగులో నిర్మిస్తున్నారు. ఆ కథకు ఆచార్య ఆత్రేయ మాటలను వ్రాశారు.

### కృష్ణ - జమున

దంపతులుగా నటిస్తున్నారు. క్రమశిక్షణకు ప్రతిరూపంగా కృష్ణ, ఓపికతో సంసారాన్ని తీర్చిదిద్దే ఉత్తమ స్త్రీగా జమున నటిస్తున్న యీ చిత్రంలో చంద్రమోహన్ వాళ్ల కుమారుడి పాత్రను పోషిస్తున్నాడు. ఈ చిత్రానికి చక్రవర్తి, వి. ఎస్. ఆర్. స్వామి, బి. ఎస్. కృష్ణ ముఖ్య సాంకేతిక శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

"దీర్ఘసుమంగళి" తమిళ చిత్రంలో ఎం. ఎస్. విశ్వనాథన్ నాలుగు పాటలను హిట్ చెయ్యగలిగారు. తెలుగులో చక్రవర్తి ఆమాత్రం చెయ్యలేడా? ఈ చిత్రానికి కె. హేమాంబరధరరావు దర్శకుడు.

## బాల — కృష్ణ పాడిన పాట

'నటరత్న' ద్విపాత్రాభినయం చేస్తున్న రాజేశ్వరి ఫైన్ ఆర్ట్సు వారి "రాముని మించిన రాముడు" చిత్రం కోసం ఏప్రిల్ 17వ, తాతినేని చలపతిరావు ఒక విశిష్టమైన పాటను రికార్డ్ చేశారు. డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన ఆ పాటను కొంత మీకు వివరిస్తాను.

"ఎవరిదీ విజయం
నీది—నాదీ—మనందరిదీ.
మంచు కొండలను నిలిచీ
మండు టెండలను సైచీ
కంటికి కునుకే కరువైపోగా
కన్నవారలే దూరం కాగా
రక్త తర్పణం చేసిన సైనిక
శక్తులదే ఈ విజయం" అనెడి యీ పాటను

బాల—కృష్ణ పాడడం జరిగింది. ఎవరో కొత్త గాయకుడు అనుకునేరు. బాల సుబ్రమణ్యం,



"సత్యానికి సంకెళ్ళు"లో వాణిశ్రీ



రామకృష్ణ పాడారు. ఈ చిత్రంలో మేజరుగా, డాక్టరుగా రామారావు నటిస్తున్నారు. మేజరు పాత్రకు బాల, డాక్టరు వేషానికి కృష్ణ పాడారు. ఈ పాటకు అరవై వాయిద్యాలు ఉపయోగించారు.

"రాముని మించిన రాముడు" చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణల కర్త. కథ, దర్శకత్వంను గోపీనాథ్ చేపట్టారు. నిర్మాత కూడా ఆయనే. ఆయనతోపాటు భక్తవత్సలం కూడా వున్నారు. రాజబాబు, అల్లు రామలింగయ్య, శ్రీవిద్య, ఎస్వరలక్ష్మి, పండరీబాయి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజనాల ముఖ్య తారాగణం.

## జయలలిత అమెరికా ప్రయాణం

గ్లామర్ క్వీన్‌గా యీవిడ యిప్పుడు ఎక్కువగా సినిమాలలో కనిపించడం మానేసింది. తమిళంలో కూడా బాగా తగ్గించింది. ఇప్పడామె నటిస్తున్న అయిదు చిత్రాలను జులై 31 కల్లా పూర్తిచేసి, ఆగస్టులో అమెరికా వెళ్ళడానికి నిర్ణయించింది. అక్కడ ఆమె "కావేరితంద కళై చెల్వి" నృత్య నాటికను ప్రదర్శిస్తుంది.

## వింత కల

నలుగురు ఆడ పిల్లలను కన్న తండ్రి ఎన్ని యిబ్బందులను ఎదుర్కొంటాడో మనకు తెలియదా? పాపం, నాగభూషణం చేసేది గుమాస్తాగిరి. కానీ కన్నది నలుగు రమ్మాయిల్ని. తనకు వచ్చేదాంట్లో ఎలాగో సంసారాన్ని నడుపుతూ, పిల్లల్ని పెంచి పెద్ద చేస్తాడు. పెద్దయిన తరువాత వచ్చిన సమస్యలు కోకొల్లలు. ఈ సమస్యలను పరిష్కరించడం ఎలా అని ఒక రోజున దీర్ఘంగా ఆలోచించసాగాడు. ఒక గమ్మత్తయిన కల వచ్చి, ఆయన్ను పుత్సాహపరిచింది.

కల ఏమిటి ?

"డబ్బంటూ నాకుంటే ఊరు మధ్య పాటిమీద పెద్ద మేడ కట్టి ఆ మేడలోన గోడ లేని వంటశాల పెట్టి ఇరానీ బిర్యానీ బుహారీ తండూరీ కోడికూర గోంగూర పులవచారు సాంబారు అందరికీ తినిపిస్తా ఆకలినే చంపేస్తా" నంటూ తన దగ్గరున్న డబ్బంతా లేనివాడికి, ఆకలిగొన్నవాడికి పంచి పెట్టి సర్వ మానవ సుభిక్షం ఆశిస్తాడు. ఇంతలో కల మాయమైంది. కళ్ళు తెరచి చూస్తే మామూలు గుమాస్తా కనిపించాడు. ఈ వింత దృశ్యం సత్యా ఎంటర్ ప్రైజెస్‌వారి "ఆడపిల్లల తండ్రి" చిత్రంలో కనిపిస్తుంది. ఈ చిత్రానికి వాసు దర్శకుడు. నాగభూషణం కొత్త తరహా పాత్రను ఆద్యంతం అసాధారణంగా పోషించిన చిత్రం యిది. ఇందులో కృష్ణంరాజు, రాజబాబు, సత్యనారాయణ, భారతి, జయసుధ, పద్మప్రియ, పుష్పకుమారి ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రంలో చలపతిరావు రెండు మూడు ప్రయోగాలు చేశారు.

## శ్రీ కాళేశ్వరీ ఎంటర్‌ప్రైజెస్

"వింత కథ" దర్శకుడు వి. ఎస్. బోసు బంగారు చిలక చిత్రాన్ని మే నాలుగున ప్రారంభిస్తున్నట్టు పాఠకులకు తెలిపాను. మంజులది చాలా మంచి పాత్ర అనికూడా వ్రాశాను. కానీ, ఆ చిత్రం అనివార్య కారణాల వల్ల యిప్పుడు జరగడం లేదని, బోసు చెప్పాడు.


కృష్ణతో కలర్ చిత్రం

హీరో కృష్ణతో ఈస్ట్‌మన్ కలర్ చిత్రాన్ని ఆగస్టు నుండి ఆరంభించబోతున్నట్టు బోసు చెప్పాడు. కథను తనే వ్రాసినట్టు, మాటలను దాసం గోపాలకృష్ణ వ్రాయబోతున్నట్టు ఆయన చెప్పాడు.

## జన్మ జన్మల బంధం

"రాగ విపంచి" తీయదలచిన వెంకటరమణా పిక్చర్స్ ఆ కథను తాత్కాలికంగా వుపసంహరించుకొని "జన్మ జన్మల బంధం" కథను ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించడానికి నిశ్చయించింది.

ఈ కథను మీ అభిమాన దర్శకుడు పి. సి. రెడ్డి సహధర్మచారిణి లలిత వ్రాసిన విషయం పాఠకులకు తెలుసు. రెండు జన్మలకు సంబంధించిన కథ యిది. అన్యోన్యానురాగ బద్ధులయిన యిద్దరు ప్రేమికుల జీవిత కథ యిది. ఇందులో కృష్ణ, వాణిశ్రీ ప్రధాన పాత్రధారులు. సహాయ పాత్రలను గుమ్మడి, రాజబాబు, రమాప్రభ పోషిస్తారు. సినిమా అనువాదం + దర్శకత్వంను పి. చంద్రశేఖరరెడ్డి చేపట్టారు.





"నిత్య సుమంగళి"లో కృష్ణంరాజు

# ఎదుగుతున్న నాయకుడు కృష్ణంరాజు!

## చిలకా గోరింకా — వింత దంపతులు

ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మ 'చిలకా — గోరింక' ద్వారా కృష్ణంరాజును కథా నాయకుడిగా పరిచయం చేశారు. అట్టి కృష్ణంరాజు విలన్‌గా స్థిరపడుతున్న సమయంలో మరొక ప్రసిద్ధ దర్శకుడు హేమాంబరధరరావు 'వింత దంపతులు'లో కృష్ణంరాజు చేత నాయకుడి వేషం వేయించారు. ఆ చిత్రంలో రాజు బాగా రాణించాడు. అప్పట్నుంచి కథా నాయకుడి పాత్రలకే ఆయన్ను ఎన్నుకొంటున్నారు.

గత ఏడు కృష్ణంరాజు నటించిన "గాంధీ పుట్టిన దేశం, మేము మనుషులమే, అభిమానవంతులు" చిత్రాలు ఆయనకు ప్రత్యేక ప్రశంసలు తెచ్చిపెట్టాయి. ఇప్పుడాయన హీరోయిన్లందరికీ జతగాడుగా నటిస్తున్నాడు. అంతేగాక ఒక సంచలనాత్మక చిత్రానికి నిర్మాత కూడా అయ్యాడు. ఆ చిత్రం పేరు "కృష్ణవేణి" ఈస్ట్‌మన్ కలర్‌లో ముస్తాబవుతున్న యీ చిత్రానికి చెలసాని గోపీ నిర్మాత. విక్టరీ. మధుసూదనరావు దర్శకుడు. ఆ చిత్రం షూటింగుకు వెళ్ళినప్పుడు, ప్రస్తుతం ఆయన ధరిస్తున్న పాత్రలను వివరించమని కోరాను.

## పల్లెపడుచు

చిత్రంలో సానుభూతిని బడసే పాత్ర. ఐశ్వర్యవంతుడు అస్తమానం మధువు మత్తులోను, మగువ పొత్తులోను కాలం వెళ్లబుచ్చే రకం. కానీ మనిషి ఎంత చెడిపోయినా, చెడ్డవాడు మాత్రం కాదు. మనసున్న మనిషి. అందుకే ఒక పల్లెపడుచును ప్రేమించాడు. మనసారా ఆమెను తన అర్ధాంగిగా స్వీకరించాడు. కానీ అందిన పుష్పాన్ని ఆఘ్రాణించగలిగాడేగానీ, ఆస్వాదించలేకపోయాడు. మరొక స్త్రీ అతని జీవితంతో చెలగాట మాడింది. చివరకు ఆ స్త్రీ ఆట కట్టించి, తాళి కట్టిన భార్యను చేపడతాడు కృష్ణంరాజు. ఈ చిత్రంలో శారద నాయిక. వాశిరాజు ప్రకాశం నిర్మాత. ఎడిటరు సత్యం దర్శకుడు.

## తులసి

చిత్రంలో మనసిచ్చి చేసుకున్న మగువను, శీలంపై మచ్చ పడిందన్న కారణంగా ఆమెను పరిత్యజించాడు. ఎవరివల్ల, ఎలాంటి పరిస్థితులవల్ల, తన భార్య "తులసి" అపవాదుకు గురి అయిందని తెల్సుకోవాలని ఎక్కడెక్కడో మనశ్శాంతి లేకుండా తిరుగుతాడు. కడకు అతని ప్రశ్నకు సంఘమే తీర్పు చెప్తుంది. పై పాత్ర పోషణలో కృష్ణంరాజు నూరు శాతం నెగ్గాడని చెప్పవచ్చు. ఈ చిత్రానికి కె. ఏ. ప్రభాకర్ నిర్మాత. కె. బాబూరావు దర్శకుడు. తులసిగా కన్నడ కల్పన నటించింది.

## హారతి

చిత్రంలో శ్రీధర్ పాత్రను పోషిస్తున్నారు కృష్ణంరాజు. శ్రీధర్ సంస్కారవంతుల కుటుంబంలో పుట్టాడు. తలిదండ్రుల ఆమోదంతో ఆశించిన ఆడదాన్ని అర్ధాంగిగా పొంది, జీవితాన్ని సుఖమయం చేసుకుంటాడు. భార్యాభర్తల ప్రేమానురాగాలకు ఫలితంగా వారికి ఒక "బాబు" పుడతాడు. అనందంతో నిండిపోతుంది ఆ ఆనంద నిలయం. కానీ విధి విషవలయంలో చిక్కుకుంటాడు శ్రీధర్. కన్న తల్లిని, కట్టుకున్న భార్యను పోగొట్టుకుంటాడు. ఆనంద నిలయమైన ఆ ఇల్లు విషాద నిలయం అయింది. శ్రీధర్ త్రాగుబోతుగానూ, అతని తండ్రి జూదరిగానూ మారుతారు. ఇద్దరి మధ్య నలిగిపోతాడు చిన్నారి బాబు. ఇంతలో "హారతి" ప్రవేశిస్తుంది ఆ ఇంటిలో. బాబుకు ఆమె తల్లి అవుతుందో లేక నాయనమ్మ అవుతుందో చిత్రం చూస్తేగానీ తెలియదు. ఈ చిత్రానికి లక్ష్మీదీపక్ దర్శకుడు.

## కృష్ణవేణి

చిత్రంలో కృష్ణవేణి భర్తగా నటిస్తున్నారు కృష్ణంరాజు. వాణిశ్రీని (కృష్ణవేణి) వలచి వివాహం చేసుకుంటాడు. కొంతకాలం జీవితాన్ని సాఫీగా సాగిస్తారు. ఇంతలో అనుకోని విధంగా కృష్ణవేణి మానసిక భ్రాంతులకు బలి అయిపోవడం చూచిన కృష్ణంరాజు పచ్చటి సంసారాన్ని చేచేతులా పాడుచేసుకుంటాడు. జబ్బు నయమై భార్య తిరిగి వచ్చినా, ఏవగించుకుంటాడు. అనుక్షణం సంఘర్షణతో కూడిన ఈ పాత్రను కృష్ణంరాజు అమోఘంగా చేసారు. ఈ చిత్రానికి చెలసాని గోపీ నిర్మాత. వి. మధుసూదనరావు దర్శకుడు.

## ఆడపిల్లల తండ్రి

చిత్రంలో శేఖర్ పాత్ర. శేఖర్ విద్యావంతుడు. ఉద్యోగస్తుడుకూడా. తన ఆఫీసులో పనిచేసే సుశీలను ప్రేమిస్తాడు, పెండ్లి చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. కానీ రైలు ప్రమాదంలో కళ్లు పోగొట్టుకుంటాడు. రైలు ప్రమాదంలో మృతి చెందిన వార్త పేర్లలో శేఖరం పేరుకూడా వుంటుంది. అక్కడినుంచి శేఖర్ జీవితం ఎన్నో మలుపులు తిరుగుతుంది. తన కేర్పడిన అగ్ని పరీక్షను కృష్ణంరాజు ఎలా ఎదుర్కొన్నాడో చిత్రం



"ఇంటింటి కథ"లో గుమ్మడి, అంజలీదేవి.


సింథాల్ ఇచ్చే
వాగ్దానం...
* నిత్య నూతన
సౌరభం
* సంపూర్ణ లావణ్య
పోషణ
* సార్థక దుర్గంధ
నివార్య రక్షణ
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
...నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే.
Interpub/GSC/11/74

చూస్తే అర్థమౌతుంది. ఈ చిత్రానికి వాసు దర్శకుడు.

### బంట్రోతు భార్య

చిత్రంలో కలెక్టరు పాత్రను ధరించాడు. స్నేహానికి పేద, గొప్ప అన్న భేదాలు లేవని, చిన్ననాటి స్నేహం జీవితాంతం చెరిగిపోనీయకుండా వుండాలని, స్నేహంకోసం ఏమి చెయ్యడానికైనా సిద్ధంగా వుండాలని తన పాత్ర ద్వారా నిరూపిస్తారు కృష్ణంరాజు. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు నిర్దేశకుడు.

### నిత్య సుమంగళి

చిత్రంలో సరికొత్త పాత్ర: పిన్న వయస్సులోనే తల్లి ప్రేమకు దూరమై, కొంతకాలం విదేశాల్లో గడిపి స్వదేశానికి తిరిగి వస్తాడు ఒక యువకుడు. తన తండ్రి మరొక బజారు స్త్రీని పెండ్లి చేసుకున్నాడని మేనత్త చెప్పగా విని, తండ్రిని కాదని ఎక్కడికో వెళ్లి కోరిన కన్యను పెండ్లి చేసుకుంటాడు. అనుకోని విధంగా సవతితల్లితో పరిచయం ఏర్పడడం, మాతృత్వంలోని ఆనందాన్ని తిరిగి ఆవిడ ద్వారా పొందడంతో, ఆవిడ బజారు స్త్రీ కాదు, బంధాన్ని పెంచే దేవత అని తెల్సుకుంటాడు. ఆడదాని మనస్సు చంచలమైనది. తన భర్తకు ఆ స్త్రీ పిన్ని అని తెల్సిగూడా, వయస్సులో వుందన్న కారణంగా అనవసరంగా భర్తను అనుమానిస్తుంది. భార్య అనుమానం అనే పెనుభూతంతో పెనుగులాడుతాడు పాపం కృష్ణంరాజు. ఈ చిత్రానికి బి. ఎస్. ఆర్. దర్శకుడు.

పై నుదహరించినవి గాక ఇంకా ఎన్నో సంస్థల చిత్రాల్లో వైవిధ్యమున్న పాత్రల్లో కన్పిస్తారు. సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ వారి తదుపరి చిత్రం, మనోరంజని పిక్చర్స్ వారి "భారతి", లావణ్య పిక్చర్స్ వారి "అనగనగా ఒక తండ్రి", మధు పిక్చర్స్ వారి చిత్రం, ఆర్. సి. ప్రొడక్షన్స్ చిత్రాలలో వైవిధ్యం వున్న వేషాలను వేస్తున్నారు.

ప్రేక్షకులు యిచ్చే సలహాలను పాటించి, వారికి ఇష్టమైన విధంగా నటించడానికి సిద్ధంగా వున్నట్టు తెలుపుతున్నారు కృష్ణంరాజు.

## జాక్‌పాట్ వీరుడు

మొన్నొక రోజున ఒక శుభవార్త విన్నాను. నిజమేనా? అని డూ డూ బసవన్నను అడిగాను. ఏమిటది, అన్నారాయన

జాక్‌పాట్‌లో ఆరు లక్షలు వచ్చిందట ...! "మీరు అంతవరకే విన్నారా? అందులో మూడు లక్షలు అనాథ బాలుడికి యిచ్చాను" అని చలం జవాబు యిచ్చారు.

అతడికి ఎందుకిచ్చారు ... యిదీ నా ప్రశ్న. "ఆ కుర్రాడు చెప్పిన నెంబర్ల ప్రకారం జాక్‌పాట్ టిక్కెట్టు కొన్నాను. అతడు చెప్పినట్టే గుర్రాలు వచ్చాయి. అందులో సగం అతనికి పంచియిచ్చాను." అన్నారాయన.

చలం చెప్పినదంతా నిజమనుకుని, ఎవరయినా ఆయన్ను అప్పు అడిగేందుకు వెళ్తారేమో! ఇదంతా విజయలక్ష్మీ మూవీస్ వారి "అమ్మ మనసు"

# సినిమా

చిత్రంలో జరిగింది. ఇలాంటి విచిత్రమైన సంఘటనలు ఎన్నో వున్న గమ్మత్తయిన "అమ్మ మనసు" కథను ఆంధ్రుల అభిమాన దర్శకుడు విశ్వనాథ్ వ్రాసి, ఆయనే డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు రచయిత. మహదేవన్ సంగీత సారధి. జయంతి, భారతి, శుభ, కె. విజయ ముఖ్యపాత్రధారులు. "ఆడజన్మ, అమ్మమాట" చిత్రాలను అందించిన జి. వి. ఎస్. రాజు నిర్మిస్తున్న మూడవ చిత్రం "అమ్మ మనసు."



"దొరబాబు"లో నాగేశ్వరరావు

## ఓ సీత కథ

ఇదొక అభాగ్యురాలి కన్నీటి కథ అనిపిస్తుంది కదూ. ఇది విశ్వనాథ్ సృష్టించిన విశిష్టమైన కథ. ప్రతి పాత్రలో జీవం వున్న కథ. ప్రతి ఫ్రేములో దర్శకుడి ప్రతిభ కనిపించే కథ. ప్రతి పాత్రధారి పాత్రలో లీనమై నటించారు అనిపించే కథ. బిగువైన కథ, బలం వున్న కథ, రియలిజమ్ వున్న కథ, మనందరి కథ అని "ఓ సీత కథ"ను చెప్పడానికి నేను జంకడంలేదు. ఇందులో నటించిన ప్రతి ఆర్టిస్టును ప్రేక్షకులు మెచ్చుకొంటారు. ముఖ్యంగా యిద్దరికి యీ చిత్రం పెద్ద మార్పును, మలుపును తెచ్చిపెడుతుంది.

ఒకరు — రోజారమణి. ఎన్నో చిత్రాలలో చూచే రోజాకు, ఓ సీత కథ రోజాకు ఎంత తేడా వున్నదో మీరే చూస్తారుగా.

రెండవవాడు—దేవదాసు కనకాల. ఇంత మంచి నటుడ్ని ఎవరూ యింతవరకు పరిచయం చెయ్యలేదే అని విస్తుపోతారు, ప్రేక్షకులు. అంత బాగా ఆయనచేత చేయించారు దర్శకుడు విశ్వనాథ్.

ఈ చిత్రంలో గొల్లపూడి, మహాదేవన్ సాహిత్య సంగీతాలలో పోటీపడ్డారు. సహాయ పాత్రధారులు కాంతారావు, చంద్రమోహన్, అల్లురామలింగయ్య, రమాప్రభ, శుభ, పుష్పకుమారి బాగా సహాయపడ్డారు.

మొత్తానికి నిర్మాత శర్మ అదృష్టవంతుడు అనే చెప్పాలి.

## దర్శకుడైన పత్రికా రచయిత

ఒక వార పత్రికలో సినిమా వార్తలను అందిస్తున్న గౌతమ్ వనజా మూవీస్ ప్రారంభించిన "వనజ—గిరిజ" చిత్రానికి దర్శకుడు అయ్యాడు.

### ద్విపాత్రాభినయం

వనజగా కలెక్టర్ జానకి, గిరిజగా రాణీ మాలినీదేవి నటిస్తున్న యీ చిత్రానికి పాలగుమ్మి పద్మరాజు కథను, గౌతమ్ మాటలను వ్రాశారు. సంగీతాన్ని చలపతిరావు, కూర్పును అంకిరెడ్డి, ఛాయను అశోక్‌కుమార్ చేపట్టారు. ముఖ్య పాత్రలను రామకృష్ణ, సత్యనారాయణ, రావు గోపాలరావు, మంజుల పోషిస్తున్నారు.

## జమున దర్శకత్వం!

నటిగా యిరవై రెండు ఏండ్లు రాజ్యమేలిన జమున యిప్పుడు మరొక పెద్ద బాధ్యతను చేపట్టింది. "అరుణ" నవలను (డి. కామేశ్వరి వ్రాసినది) సెల్యులాయిడ్ పైకి ఎక్కించేందుకు జమున తలపెట్టింది.

## ఊర్వశి

ఊరంతా చెప్పుకొంటారు ఊర్వశి అంటే లోకోత్తర సౌందర్యరాశి అని, నాట్యమయూరి అని. కానీ, అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైజెస్ వారి "ఊర్వశి" అందగత్తె కాదు. నల్లమ్మాయికి ఊర్వశి అని పేరు పెట్టడంలో ఏదేని ప్రత్యేకత వుండకపోతుందా? ఆ ప్రత్యేకత ఏమిటని కథకుడు క్రాంతి కుమార్‌ను అడిగాను.

తన్నందరూ దూర దూరంగా వుంచుతున్నారని, అసహ్యించుకుంటున్నారని తనలో తాను క్షోభపడి, ఎవరికీ ఆత్మీయురాలిగా వుండకుండా నాలుగు గోడల మధ్యన జీవించడమే యీ ఊర్వశి ప్రత్యేకత అన్నారు, కథకుడు.


తెలుగు చిత్రంలో, రెండు సార్లు "భరత్" పొందిన సంజీవ్‌కుమార్ నటిస్తున్నాడంటే, ఆ పాత్రలో ఏదేని విశిష్టత వుండాలిగదా. అదేమిటో చెప్పగలరా? అని ప్రశ్నించాను. "ప్రత్యేకత వుందో, లేదో ఆయన చెప్పడం వుచితం. ఆయనకు పాత్ర బాగా నచ్చింది. అందుకే అంగీకరించడం జరిగింది," అన్నారు క్రాంతికుమార్.

"ఊర్వశి" చిత్రంలో శారద ద్విపాత్రాభినయం చేస్తున్నది. ఇది రంగుల చిత్రం. ఈ చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు. పి. రాఘవరావు నిర్మాత.

—శ్రీనివాస్

# పెళ్ళికోసం

టి. సుశీలాదేవి.



'ఇదేమిటి ? ఎం ఎస్సి అయ్యేదాకా మా అమ్మాయికి పెళ్లి చెయ్యను' అని అంత పట్టుదలగా వుండిన మీ అమ్మా, నాన్నా గబుక్కున శుభ లేఖలు పంపించేశారేం' అంటూ అడిగాను రేణుని.

'ఏం ఆశ్చర్యంగా వుందా ?' తాపీగా అడిగింది రేణుక

'ఆశ్చర్యమా — అంతకన్నా మించిందేదయినా వుంటే చెప్పు' నా గొంతుకలో ఆశ్చర్యం యింకా పోలేదు. ఇది కలకాదుకదా అనిపిస్తూవుంది నాకు.

అప్పుడే సంజ వేళయింది పెళ్లి పందిరంతా నియాన్ లైట్ల వెలుగులో అద్భుతంగా మెరిసి పోతోంది గంట ముందుగా దిగిన వియ్యాలవారిని విడిదిలో దించి వాళ్ల అవసరాలను గమనించటానికి అటూ యిటూ తిరుగుతున్నారు ఆడా మగా అంతా. మేడమీదినుండి చూస్తుంటే మాయా బజారులా వుంది ఆ పందిట్లో డాబా పిట్టగోడ మీద కూచున్నాం నేనూ, పెళ్లికూతురు రేణుక. పెళ్లికూతురి అలంకరణ అంతా పూర్తయింది. నన్ను దానికి తోడుగా కూచోబెట్టి అందరూ క్రిందికి దిగి వెళ్లిపోయారు. ఆ మధ్యాహ్నం బండి దిగి వచ్చిం దగ్గరినుంచి నాకు రేణుక ఒంటరిగా దొరక లేదు. దొరికిన యీ కొన్ని క్షణాల్లో నా అను మానం నివారించుకోవాలన్న తాపత్రయం.

మౌనంగా ఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తున్న రేణుకని చూస్తుంటే నాకు లెక్క లేనన్ని అనుమానాలు కలిగాయి. అదీ నేను ఒక్క రోజే పుట్టాం. ఎదురెదురు యిళ్లే అయినా యిద్దరం కలిసి అక్కడో, యిక్కడో ఒకటిగానే కలిసి ఆడుకున్నాం, పాడుకున్నాం ఒకే స్కూల్లో చదువుకున్నాం. శరీరాలు రెండే అయినా ఒకటే దృష్టి, ఒకటే భావం, ఒకే మనసుగా మెలిగాం. స్కూలుఫైనల్ పాసుకావటంతో మా యిద్దరి దారులూ వేరయ్యాయి. నాకు పెళ్లి ప్రయత్నాలు జరిగాయి. రేణుకు కాలేజి జీవితం ప్రారంభ మయింది. నేను కాపురానికి వెళ్లిపోయినా మా స్నేహం చెదరలేదు. అప్పుడప్పుడు పుట్టింటికి వచ్చి నపుడు విడువకుండా కబుర్లు చెప్పుకునేవాళ్లం. 'మా రేణుకి పెళ్లి ఎప్పుడండీ పిన్నిగారూ' అని అడిగేదాన్ని నవ్వుతూ. 'ఏం పెళ్లిలెద్దూ. మా అమ్మాయిని చక్కగా చదివించుకుంటున్నాం' అనేది ఆవిడ. ఇలా చూస్తూండగానే రేణు బి. ఎస్సి. పాస్ అయింది. 'ఇప్పుడయినా పెళ్లి చేస్తారా మా రేణుకి' అన్న నా మాటకి వాళ్లమ్మకి ఎందుకు కోపం వచ్చిందో నాకు తెలియదు. 'ఏం పెళ్లో పెళ్లో అని తెగ కలవరిస్తున్నావూ. చేసుకున్నావుగా నువ్వు. చాలలేదూ. దాన్ని ఆ రొంపిలోకి లాగాలని వుందా. రేణుని ఎం. ఎస్సి. చదివించాలను కుంటున్నాం. మన యిళ్లలో ఎవరున్నారే ఆమాత్రం చదువచ్చిన వాళ్లూ. అంతంత చదువు అది చదువుతుందంటే మాకెంత గొప్పగావుందో

# పెళ్ళికోసం

తెలుసా ? ఎటొచ్చీ వూళ్ళోవాళ్ళ మాత్రం కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు' అని చేతులు తిప్పు కుంటూ వెళ్లిపోయింది. ఆ మాటలు సూటిగా నన్నే అన్నట్లున్నాయి. నా ముఖం అవమానంతో ఎర్రబడిపోయింది. రేణు వైపు చూశాను అదేం మాటాడలేదుగాని నిర్లిప్తంగా ఒక్క నవ్వు నవ్వి వూర్కొంది. వాళ్లమ్మ అన్న మాటలకి నన్ను అనునయిస్తుందనుకున్న రేణు మాట్లాడక పోవడంతో చరచరా వెళ్లిపోయాను యింటికి. ఆ రాత్రే మా మామగారికి ఒంట్లో బావుండలేదని నన్ను తీసికెళ్లడానికి మా మరిది రావడంతో రేణుకు వెడుతున్నట్టయినా చెప్పే సావకాశం లేక తెల్లారు ఝాము బండికి వెళ్లిపోయాను. వెళ్లిన నెలన్నరకు వచ్చిన శుభలేఖ నన్ను ఆనందంతోపాటు ఆశ్చర్యం తోనూ ముంచింది. శుభలేఖతోపాటు రేణు ఉత్తరం కూడా వ్రాసింది. ఎన్నో విశేషాలుంటాయి అను కుంటూ తీసిన ఉత్తరంలో ఏ కోపమూ పెట్టుకో కుండా పెళ్లికి తప్పక రావలసిందని సమక్షంలోనే విశేషాలు తెలుపగలనని వ్రాసింది. పెళ్లి చూడాలన్న ఆశకన్న యిది యింత త్వరలో ఎలా సంభవం అన్న కుతూహలమే నాలో అంతులేని ఆరాటాన్ని కలిగించింది

వచ్చినప్పటి నుంచి రేణు వంటరిగా దొరకలేదే అని నేను బాధపడుతుంటే తీరా దొరికిన యీ కొన్ని క్షణాలు చుక్కలు చూస్తూ గడిపేస్తోందే అని అంతులేని కోపం వచ్చింది రేణు మీద ఎలా సంభ వించింది అన్న నా ప్రశ్నకి అది చెప్పిన జవాబు యిది. 'మొదట్లో నాకు చదవాలనే వుండేది. బాగా చదివేదాన్ని బి. యస్‌సి చదువుతున్నపుడే నాకు పెళ్లి మీదికి దృష్టి పోయింది. అలా పోకుండా వుండటానికి నేనేం చిన్న పిల్లనా. ఇరవై రెండేళ్లు నాకు. ఆడపిల్ల మనసులో కోరికలు టీన్ ఏజ్‌లోనే పుట్టుకొస్తాయి కదా. తెలిసీ, తెలియని ఆనందం, ఆశ, అనుభూతి ఏవేవో కోరుకుంటుంది హృదయం అప్పుడు. సరిగ్గా ఆ వయసులో పెళ్లయిపోయింది గనుక నీకేమీ అనిపించివుండదు. ఒక విధంగా బి యస్‌సి లో కొచ్చేదాకా చదువుమీదున్న శ్రద్ధ చేత నాకూ ఏమీ ఆటంకం లేకపోయింది. తరువాత తరువాత మాత్రం కొత్త భావాలు నా మనసులో చోటు చేసుకోసాగాయి. అక్కడక్కడా జరుగుతున్న పెళ్లిళ్లకు హాజరు కావటంతో ఆ పెళ్లికొడుకూ, పెళ్లికూతుర్ల కొంటె చూపులు, కాళ్ళని ఒకర్నొకరు లాకడం, పెళ్లి కొచ్చిన అబ్బాయిలు అమ్మాయిలని టీజ్ చేయటం, శోభనం పెళ్లి కూతురు, పరాచికాలు యివన్నీ క్రమంగా నా మన సులో చోటు చేసుకున్నాయి. ఒక్కవారం రోజులు తిరక్కముందే నిన్ను చూడాలని మీ ఆయన రావటం. ఆ రోజంతా నీవు నా కంటికీ కనిపించక పోవటం. నాలో ఏవేవో ఆలోచనలు రేపేవి. ఇంకా చెప్పాలంటే రాత్రిళ్లు ఒక్కదాన్నే గదిలో కూచుని ఒంటరిగా చదువుకుంటూంటే ప్రక్క గదిలోంచి అన్నా వదినల సరాగం అనుకోకుండానే నా చెవుల్లో దూరేది. గాజుల గలగలలు, వదిన అందకుండా తప్పుకోటం. అన్నయ్య బ్రతిమాలటం నవ్వులు, ముద్దులు నిట్టూర్పులు అన్నీ వినిపించేవి. ఇక చదువుమీదికి మనసు పోయేదికాదు. వదిన అసలు నాకన్నా రెండు, మూడేళ్లు చిన్నదై వుంటుంది. అయినా నాలో లేని పరిపూర్ణత్వం అమెలో తొణికిస లాడేది ఉదయం ఎర్రబడ్డ నా కళ్లు చూస్తే వదిన ఏమనేదో తెలుసా ? పెళ్లయినా అయివుంటే యిలా ఎర్రబడ్డ కళ్లని చూసి ఎంత హాస్యాలు పట్టించేదాన్నో. ఇప్పుడు మాత్రం నిన్ను చూసి జాలి పడుతున్నాను రేణూ. నీ అందం, యవ్వనం, నిరీక్షణ ఎంతసేపూ ఆ చదువు కోసమే కరిగిపోతూంటే ఎప్పటికయినా పెళ్లి చేసుకుంటావు గాని అలోగా యిప్పుడు రేగే కోరికలు చచ్చిపోతాయి. ఆలోచనల తోనే అనుభూతులు అణగారిపోయి వుంటాయి. ఆకలి వేసి వేసి అది చచ్చిపోయాక అన్నం తింటే ఎలా వుంటుందో యిదీ అంతే. వదిన నన్ను హేళన చేయటానికి అనడం లేదని, ఆవిడ మాటలు నిజమనీ నాకు తెలుసు. కాని ఏం చేయను ? ఎంతసేపూ అమ్మా నాన్నలకు నన్ను అందరికన్న మిన్నగా చదివించాలని తప్ప పెళ్లి చేయాలన్న తలంపు లేదు. డిగ్రీ తరువాత డిగ్రీ సంపాదిస్తోంది కూతురు అన్న గర్వం తప్పితే వాటితోపాటు వయసు పెరుగుతోంది అన్న గుర్తింపే లేదు అమ్మకు. ఇంకొక్క మాట చెప్పనా సుశీ నీ దగ్గర నాకు దాపరిక మెందుకు. అన్న వదినల సరసం వినలేక గదిలోంచి బయటకు వస్తే ఏం చూడాల్సివస్తుందో తెలుసా. విడిగా పడక లేసు కుంటారేగాని అమ్మా, నాన్నా ఒక్క పడకలోనే వుంటారు. ఒక్కోసారి దోమతెర లోపల వారి పెనుగులాట కూడా కనిపించేది నాకు. అప్పుడెలా వుంటుందో ఒకసారి ఆలోచించు. ఏభై ఏళ్ళ వయ సులో వాళ్లకున్న కోరిక పెళ్లీడు వచ్చిన నాకూ వుంటుందని వాళ్లు ఎప్పుడు తెలుసుకుంటారు చెప్పు. అందుకని ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చేశాను. నా ఆలోచన చాలా చీప్ అనుకో. అయినా నాకు కాకుండా నా చదువుకు విలువ యిచ్చి గర్వం పెంచుకుంటున్న మా అమ్మా నాన్నకు నా విషయం తెలియడానికి యింతకన్న మార్గం లేదు' అంటూ దీర్ఘంగా నిట్టూర్చింది రేణు. అంత వరకూ దాని బదులుగా నేను చుక్కల్లోకి చూస్తూ 'ఊ' 'ఆ' అనకుండా కూచున్న నేను అంతటితో రేణు ఆపేయటంతో ఉలిక్కిపడ్డాను 'ఎందుకని నువ్వు, నువ్వు, ఇంత చదివినదానివి, ఇంత వయసు వచ్చినదానివి వాళ్ల దగ్గరకెళ్లి, 'అమ్మా నేనీ తాపము భరించలేకున్నాను నాకు పెళ్లి చేయండీ' అని అడిగేశావా సిగ్గూ ఎగ్గూ లేకుండా. అబ్బబ్బా ఎలా అడిగేవే బాబూ నాకు సిగ్గేస్తోందికదే తల్చు కుంటూంటేనే వాళ్ళు ఎంతగా నీ పెళ్లి విషయం పట్టించుకోకపోలేమాత్రం, చదువుకే నిన్ను అంకితం చేస్తూ నీ కోరికలని గమనించకపోతే మాత్రం నోరు తెరిచి ఎలా అడిగేవే' దాని భుజాలు పట్టుకుని వూపేస్తూ అడిగాను అటువంటి పరిస్థితి వస్తే ఎలా వుండివుంటుందో, ఆ సన్నివేశం ఎంత అసహ్యంగా వుండివుంటుందో అని మనసు మధన పడింది జవాబు చెప్పలేదు రేణు. చిన్న నవ్వు నవ్వుతూ జాకెట్లోంచి చిన్న కవరు తీసింది అందు లోంచి చిన్న ఉత్తర మొకటి తీసి యిచ్చింది. ఇప్పుడే చిన్న పనుంది వెళ్లివస్తాను ఈలోగా యిది చదివేసి చింపిపారేయి అంటూ నా కేసి చూడకుండా డాబా దిగి పోయింది ముప్పిరిగొంటున్న భావాలతో కుతూహలంతో కాగితం తెరిచి చదవసాగేను


'డియర్ రేణూ !

ఇంకా ఎన్నిరోజులు ఈ నిరీక్షణ. మీవాళ్లు ఎలాగూ యిప్పట్లో పెళ్లి చేసేట్టు లేరు ఇంకో మూడేళ్లు. కాక ఆరేళ్లు. నాకంత ఓర్పు లేదు ఆ తరువాతయినా కులంగానివాడితో పెళ్లేమిటని మీవాళ్లు గొడవచేస్తే మనిద్దరి పెళ్లి జరగక పోవచ్చు నన్ను తప్ప మరొకర్ని చేసుకోనని నీవెంత నచ్చజెప్పినా నాకేమో భయంగానే వుంది. అంచేత నాకొక్కటే ఉపాయం తోస్తోంది. నేను రెండు నెలలు ట్రెయినింగ్‌కు బాపట్ల వెడుతున్నాను రాగానే రిజిస్ట్రారు ఆఫీసులో మన పెళ్లి. నీవు సుముఖురాలివేనని నాకు తెలుసు నోరు తెరిచి నీవు చెప్పకపోయినా నీ కళ్లు అన్ని భావాలు నకు తెలిపేస్తాయి. ఈ విషయం యింట్లో తెలియనివ్వకు. మన ప్లాన్ చెడిపోతుంది. ఏకంగా పెళ్లయ్యాక మీవాళ్ల కాళ్లకి దండం పెట్టేద్దాం రేపే నా ప్రయాణం. రాగానే మన పెళ్లి. మరిచిపోకు.

నీ వాడు,

'రాజు'

అక్షరాలు పట్టి పట్టి వ్రాసినట్టు' అనిపించినా సుర్తుగా చూసిన నా కళ్లకి కొన్ని అక్షరాలు రేణు చేతి వ్రాతని పట్టించేశాయి. 'అమ్మదొంగా' అను కుంటూ రేణుని అంత త్వరగా పెళ్లికూతుర్ని చేసిన ఆ ఉత్తరాన్ని చింపను మనసు రాక జాకెట్లో దోపు కుంటూ రేణుకోసం పరుగుతీశాను.



ఎగైన్''అంటూ ఫ్రీగా ఓ నవ్వు విసిరి కారెక్కాడు.

ఆంజనేయులు కత్తిపోగొట్టుకున్న జానపద సినిమా హీరోలా గంతులెయ్య సాగాడు.

మీనాక్షి వెంటనే స్ప్రింగ్ కాఫీచేసి భర్తకిచ్చి ''నన్ను క్షమించరూ'' అంది గోముగా, ఓ రొమాంటిక్ ఫోజు విసిరి.

ఆంజనేయులు చిత్తయిపోయాడు.

మీనాక్షి అవకాశాన్ని జారవిడుచుకోలేదు. బుజ్జిగాడి భాధ్యత, ఇంటిభారం ఆంజనేయుల కప్పగించి సర్వలక్ష్మితో రిక్షా ఎక్కింది.

సందుచివర సర్వకుమారి ఎదురయింది. ఆమె రెండు చేతుల్లోనూ సరకుల సంచులు వున్నాయి. ''ఎక్కడికి''ఆత్రంగా అడిగేసింది.

''పిచ్చాసుపత్రికి... వస్తావు'' సర్వలక్ష్మి వెటకారం విసిరింది.

''ముందు నీవు పోయిరా'' అంటూ కదిలింది. మీనాక్షి ఆగమంటున్నా వినలేదు. ఆ పిల్లకి ఉక్రోషం ఆగలేదు. తనకి ఘోరమైన అన్యాయం జరిగినట్టు వాపోయింది. మీనాక్షికి సర్వలక్ష్మి తనపై చెప్పే చాడీలన్నీ ఊహించుకుంది.

''కూమారంటే నీకెందుకంత కోపం'' అంది మీనాక్షి.

వడ్డీవ్యాపారి చిరునవ్వులా భయంకరంగా వుంది ఎండ. క్రయిమ్ పిక్చర్లో విలన్లా నవ్వుతోంది వేడిగాలి. స్వేదబిందువులు చిన్న ముత్యాల్లా వెల్గుతున్నాయి.

'ఢాం' అంది దీపావళి చప్పుడుతో రిక్షా టైరు.

''ఛీ...'' అంటూ బండబూతు తిడుతూ దిగాడు.

అర్ధరూపాయి విసిరేసి రిక్షా దిగారు. ఇద్దరూ నడక ప్రారంభించారు. ఎక్కడా రిక్షా కన్పించడంలేదు. ఇంకా అరమైలు నడవాలాయె... అయిదు నిముషాల్లో కొరివి కారంలా తయారయినయి యిద్దరి ముఖాలూ...

''ఆ సర్వకుమారి శకునం చూశావా ?'' చిరాగ్గా అడిగింది సర్వలక్ష్మి...

భారంగా తలూపి ! ''ఒక గొప్ప పని కోసం మనం ఎంతయినా త్యాగం చెయ్యాలి లక్ష్మీ, మనకున్న నేర్పు, ఓర్పు యిప్పుడే అక్కరకొస్తాయి. దమయంతి నలుడ్ని పెళ్లాడ్డానికి ఎంత కష్టపడింది? రుక్మిణీ కృష్ణుడ్ని పొందడానికెన్ని తిప్పలు పడింది'' వగైరా ఉపమానాలు చెప్పి ఊరించింది.

''మహేంద్రా క్లాత్ ఎంపోరియం'' అన్న బోర్డు చూడగానే యిద్దరి ప్రాణాలు కుదుట పడినై.

సేల్సుమన్ యిద్దర్నీ సాదరంగా ఆహ్వానించాడు. కూల్ వాటర్ యిచ్చి సత్కరించి ''ఏమిటి సెలవన్నట్లు'' చూసాడు.

''... ... ఉన్నాయా ?''

పట్టుచీరలు ప్రభల్లా కింద పడ్డాయి. రంగు రంగుల తోరణాల్లా కన్పించాయి. ఏది కొనాలో అర్ధంకాలేదు.

సర్వలక్ష్మి రుక్మిణీ అమ్మాళ్ డిజైన్ చీర తీసింది. ''ఎంత.''

# మీనాక్షి శాపం

(18వ పేజీ తరువాయి)

సేల్సుమన్ నవ్వి ఇంగ్లీషులో ''నైంటీ సిక్స్ రుపీస్'' అన్నాడు.

''ఆ దగాచంద్ దెబ్బయి అయిదుకే యిచ్చాడుగా.''

''మేమూ యిచ్చామండీ. కాని డిమాండ్ ఎక్కువయి పోయింది, సప్లయి తగ్గిపోయింది. 'ధర' పెరిగింది'' బియ్యే మూడుసార్లు తప్పిన సేల్సుమన్ ఎకనామిక్స్ ఎత్తాడు.

మీనాక్షిదగ్గర డెబ్బయెనిమిది వుంది. పోనీ తక్కువరకం చీర కొందామనుకుంది. మనస్సు ఒప్పుకోలేదు. భర్తనడిగితే లేదనవచ్చు. అన్నీ ఆటంకాలే ఎదురవ్వచ్చు. సర్వలక్ష్మితో యిప్పుడే వస్తానని చెప్పి బయటకు వచ్చింది.

వేలినున్న ఉంగరంతీసి ''ధర్మకాటా''లో యిచ్చింది

''పచ్చీస్ రూపయాదేనా'' అన్నాడు షరాబు.

అవసరం మరి !

తిరిగి వస్తుండగా సర్వలక్ష్మికి ''మా ఫ్రెండుకు ఫోన్ చేశాను నౌకర్నిచ్చి సాదరంగా పంపింది. పిచ్చిమొద్దు నేనంటే దానికి ప్రాణం'' అని చెప్పింది.

నేను నమ్ముతానా — అన్నట్లు చూసింది.

* * *

రాత్రి ఎనిమిదింటిదాకా మీనాక్షి ఇల్లు ఎగ్జిబిషన్ అయింది. అందరూ చీర బాగుందంటూ మెచ్చుకున్నారు.

---

# డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వై. ఎస్. ఆర్. అహమదాబాద్.

**మా** అమ్మాయికి పుట్టగానే 'బి. సి. జి.' వాక్సిన్ వేయించాము. ఇచ్చిన కొన్ని రోజులకి చంకలో కుంకుడుకాయంత గడ్డ లేచింది. . .

* 'బి. సి. జి.' వాక్సినేషన్ 'టి. బి. రోగం రాకుండా కాపాడడానికి ఇస్తారు. ఆ వాక్సిన్ చర్మం క్రింద వేయవలసి ఉంటుంది. వేసిన తర్వాత ఆ చోట పుండు ఏర్పడి దాదాపు 6 వారాలపాటు ఉంటుంది.

అరుదుగా ఈ వాక్సిన్ నిర్ణీత స్థలంలో వేయబడనప్పుడు, చంకలోని ఆక్సిలరీ లింఫ్ గ్రంథులు వాయటం జరుగుతుంది. దీనివల్ల ప్రమాదమేమీ లేదు. తొందరగా పోవాలంటే దీనిలోకి ప్రతి దినం 1/3 గ్రాము స్ట్రెప్టో మైసిన్ ఇంజక్షను 4 రోజులు వరుసగా వేయించాలి.

డి. ఎల్. — విశాఖపట్నం.

మా బాబు కనుపాపలు ఒక చోట కేంద్రీకరించి చూడటంలేదు. మనుష్యులను గుర్తించి నవ్వుతాడు. వాడి వయస్సు 9 నెలలు. దీని వల్ల ముమ్ముందు ఏమయిన ప్రమాదము ఉందా ? తీసుకొనవలసిన జాగ్రత్తలు సలహాలు తెల్ప ప్రార్థన.

ప్రసవ సమయంలో కొంత ఆలస్యం అయినప్పుడు లేక శిశువు గర్భములో ఉన్నప్పుడే రాగల కొన్ని మార్పులవల్ల, మెదడు కొంచెం వెడటం సహజం. ఇలా మెంటల్ 'డెఫిషియన్సీ' ఉన్నవారికి వయస్సు పెరిగేకొద్దీ కొంచెంగా పరిస్థితి మెరుగుపడుతుంది. గ్లూటావిట్ మాత్రలు రోజుకి ఒకటి, మల్టీ విటమిన్ డ్రాప్సు వాడటం మంచిది.

ఎం. ఎస్. — విజయవాడ.

కొన్ని రోజులుగా ఎడమ వైపు ఛాతీ నెప్పిగా ఉండి, భోజనము చేసిన తర్వాత ఎక్కువ అవుతూ ఉంటే ఇ. సి. జి. తీశారు. 'కొరోనరీ ఇన్సఫిషియన్సీ' అని ట్రీట్మెంటు ఇచ్చారు. . . దీనివల్ల ప్రమాదమా.

కొరోనరీ ఇన్సఫిషియన్సీ అంటే హృదయమునకు రక్త సరఫరా తగ్గటం. ఈ రోగం ఉన్నవారు ఆహారంలో ఎక్కువ క్రొవ్వు పదార్థాలు, ఉప్పు వాడకూడదు. తరచు వైద్య పరీక్ష చేయించుకోవటం, శారీరక, మానసిక విశ్రాంతి చాలా అవసరము.

జాగ్రత్తగా ఉన్నప్పుడు ఈ రోగం ఒకసారి వచ్చినా పెద్దగా ప్రమాదంలేదు. ఈ రోగాన్ని గురించి వివరంగా దినపత్రిక డాక్టర్ కబుర్లలో వచ్చే వారంలో వ్రాస్తాను.

ఆంజనేయులు కూడ విధిలేక "మీనా! నీ సెలక్షను వేరే చెప్పాలా? వెరీ గుడ్" అంటూ అన్ని భాషల్లోను మెచ్చుకున్నాడు.

మీనాక్షి తన జీవితం ధన్యత చెందినట్లు భావించింది. నూ(గో జు లా డి న సినిమా ప్రొడ్యూసర్‌లా పులకరించి పోయింది. లంకె బిందెలు దొరికినంత సంతోషపడింది.

ఈ వార్తలన్నీ రుక్మిణీ అమ్మాళ్‌కి తెలుస్తూనే వున్నాయి. కొత్తగా సారాత్రాగిన వాడిలా గంతులెయ్య సాగింది. నర్సుకుమారి అక్కడికిపోయి చిలవలు పలవలు పెట్టి చెప్పింది. మధ్యాహ్నం అవమానం ఆమెను దహించేస్తోంది.

"గుమాస్తా ఒక గుమాస్తా పెళ్ళాం మాతో పోటీకి రావడమా? దానికెన్ని గుండెలు? అప్పోసొప్పోచేసి ఓచీర కొనడం ఘనకార్యమా? రేపు దసాపంచ్ రాగానే అయిదారు రకాలు తెయించి పడేస్తాను" ప్రతిజ్ఞ చేసింది.

నర్సుకుమారి అందుకుంది. "అలాగే చెయ్యండి. అప్పుడుకాని తిమ్మిరి అణగదు. పిసినారి ఎలక డీకొనడమా?"

"నలిపి పడేస్తాను. అప్పుడు రమ్మను పోటీకి." అనగానేండాకా మీనాక్షిని పొడిచే స్తూనే వుంది.నర్సుకుమారి ఎగదోసేది. ఈ అవకాశాన్ని ఆమె పుష్కలంగా ఉపయోగించు కుంది. "నేను మీ వర్గంలో మనిషినే. కేవలం రహస్యాలు తెల్సుకుందుకు పైకటు వున్నాను" అంది. తనపై విశ్వాస ముంచాలంది.

"తప్పకుండా" అభయం యిచ్చింది.

నర్సుకుమారికి తనకు కావలసిన అరకిలో బియ్యం, పుంజీ మిరపకాయులు, రెండు నిమ్మ కాయలు పట్టుకొని వెళ్ళింది. రుక్మిణీ అమ్మాళ్ అంతగా యివ్వదానికిష్టంలేక పోయింది. ఎందుకంటె అవి తిరిగిరావు. కాని గూఢచారి ఖర్చులు.

నర్సుకుమారి యింటికి పోయేసరికి కరివేపాకు, రెండు పచ్చిమిరపకాయలు కావల సిన అవసరం కనపడగా మీనాక్షి యింటికి వచ్చి, "చూశావా! అక్కా ... ఆ రుక్మిణీ అమ్మాళ్ ఎంత ఏడుస్తోందో" అంటూ ప్రేమ వలకపోసింది.

"అలా అందా?" మీనాక్షి కళ్ళెర్రచేసింది.

"నేను వినలేకపోయానక్కా. మనిషికంత ఈర్ష్య పనికిరాదు. ఎలికలా వుంటుంది. తాటిపీచు లాంటి జుట్టు ఎంత మంచి చీర కడితేనేం అందమా చందమా? నువ్వేచీర కట్టినా ఆదిలక్ష్మిలా వుంటావు." అని అరగంట గాత్రం పాడి అప్పు తీసుకుని సెలవు తీసుకుంది.

ఆ రాత్రి మీనాక్షికి అన్నం సహించలేదు. మనస్సు ఆనందంతో ఉక్కిరి బిక్కిరయి పోతోంది. ఎల్లుండి సప్తమి లక్ష్మింవారం హాయిగా పట్టుచీర కట్టుకుని ముందర బీచ్‌కి, తర్వాత సినిమాకి...రుక్మిణీ అమ్మాళ్ కుళ్ళిచస్తుంది.

ఆమె చెప్పిన ప్లానుకు ఆంజనేయులు ఒప్పుకున్నాడు "రెడీ."

రెండు రోజులు సరిగ్గా నిద్రపట్టలేదు. తను పట్టుచీర కట్టుకున్నట్లు, ఏవేవో లోకాల్లో విహరించినట్లు టెక్నికలర్ కలలు కంది. ఇంత మంచి చీర తయారుచేసిన టెక్స్‌టైల్ కంపెనీకి, అమ్మిన మహేంద్రా క్లాత్ ఎంపోరియం వాళ్ళకి హృదయపూర్వక మైన ధన్యవాదాలర్పించింది.

గురువారం నాడు ఓ గంట పర్మిషన్ తీసుకుని ముందుగానే ఆంజనేయులు యింటికి వచ్చాడు. కాని మీనాక్షి తయారైనట్లు అగుపడలేదు.

మీనాక్షి వసారాలో చాప, చెంబుతో సిద్ధంగా వుంది. బుజ్జిగాడు మట్టిలో ఆడుకుంటున్నాడు.

మంత్రయిన నాలుగు రోజులకే బలవంతంగా దింపేసిన రాజకీయ నాయకుడిలా ఘొల్లుమన్నాడు ఆంజనేయులు.

"ఏం...చేస్తాం...చెప్పండి."

"మంచీ ... చెడ్డా ... అంటె అలాగే వుంటుంది మీనాక్షీ" ఆంజనేయులు పెళ్ళాం తప్పు వేలెత్తి చూపించాడు.

"మూ(డోజు లేకదా ... లేచి కాఫీ పెట్టండి." కర్తవ్యాన్నిగుర్తు చేసిందిమీనాక్షీ.

* * *

మీనాక్షి ద్వితీయ వస్త్ర ధారణ మహోత్సవం కొద్ది క్షణాల్లో ప్రారంభించవలసి యుండగా అనుకోని అవాంతరం వచ్చిపడింది.

రెండు కాటా బస్తాల బరువు, నల్లగా రూపాంతరం చెందిన తెల్ల నైను పంచి, ఎడం చేతిలో కలకత్తా గోనిసంచి, కుడిచేతిలో కంచు మరచెంబు సమేతంగా పాపమ్మ రిక్షా దిగింది.

మీనాక్షి గుండె గుబేల్‌మంది. కారణ

---

ఎస్. ఎస్. — కాకినాడ.

నాకు ఆరు నెలల నుంచి కుడి చెయ్యి వాచింది. వేళ్ళు కూడా కొంచెం వాచాయి. చంకలో బిళ్ళ కట్టుటగాని, నొప్పిగాని లేదు. దద్దుర్లు వచ్చి వాటంతటవే తగ్గుతాయి. మందులు వాడాను కానీ ఫలితంలేదు.

ఒక చెయ్యి మాత్రమే వాయటం, పెల్యు లైటిస్, ఫైలేరియా, లింఫ్ గ్రంథులు (చంకల లోవి) సరిగా పనిచేయకపోవటం వల్ల జరుగు తుంది.

ఎక్కువగా పైలేరియా రోగంవల్ల ఇలా రావచ్చును. గనుక ఇదివరకు వారాలలో చెప్పిన వైద్యం చేయించుకోవాలి.

అలాకాని పక్షంలో నిపుణులయిన సర్జన్ల సలహా పొందటం మంచిది.

ఎల్. వి. యల్.. హైదరాబాద్—38.

నా వయస్సు 25 సం. లు. పెండ్లి అయి 3 సం. లు. నేను 2 సం. లుగా కాళ్ళనొప్పులతో బాధ పడుచున్నాను. ఇప్పటికి 2 సార్లు అబార్షను అయి నది. మొదట పాదాలు విపరీతమయిన నొప్పితో ప్రారంభము కాగా మందులు వాడలేదు. కూర్చొని లేవటానికి కూడా కష్టంగా ఉండేది. అబార్షను అయిన తరువాత ఎన్ని మందులు వాడినా కూడా వైట్ డిస్చార్జి అయేది. ఆపరేషన్ తరువాత మందులు వాడితే మామూలు అయింది కాని వడ వం కష్టంగా ఉంది. చాలామంది డాక్టర్లను చూస్తే ప్రయోజనం లేక పోయింది. వాటంతటవే తగ్గుతాయి అంటున్నారు. భయంగా ఉంది.

* వరుసగా అబార్షన్లు అవటం పరిశోధించ వలసిన విషయం. గర్భాశయపు నిర్మాణం సరిగా లేకపోవటం, హార్మోనుల ఉత్పత్తి తగ్గటం, కొన్ని రోగాలు (ముఖ్యంగా సుఖరోగాలు) మున్నగు వాటి వల్ల తరచూ అబార్షన్లు జరుగటానికి అవకాశం వున్నది.

నెత్తురులో, వి. డి. ఆర్. ఎల్. పరీక్ష, లేడీ డాక్టర్లవద్ద పరీక్ష చేయించుకోవటం అవసర • కాళ్ళ నెప్పులు కూడా పై కారణాల వల్ల రావచ్చును.

వి. కె. అర్., మల్లవోలు.

నాకు కొంచం పని చేసినా, ఎక్కువసేపు కూర్చొనినా విపరీతంగా నడుం నొప్పి వస్తుంది. పడుకుంటే తాత్కాలికంగా తగ్గి తిరిగి వస్తుంది. దీని నివారణోపాయం తెల్పండి.

* మీరు చేసేది ఉపాధ్యాయురాలి వృత్తి కాబట్టి ఎక్కువ సేపు కూర్చోవడం, నిలుచోనడం వల్ల ఈ నడుం నెప్పి వస్తూ వుంటుంది.

ఇది పెద్దగా రోగలక్షణం కాదు. విశ్రాంతి, మంచి ఆహారం , మలబద్ధకం రాకుండా చూసు కోవటం, ఎక్కువగా ఆకుకూరలు, పళ్ళు, పాలు తీసు కోవటం, మొదలగునవి చేయుటం వల్ల చాలా మటుకు ఈ నెప్పి తగ్గి పోతుంది.

ఎక్కువగా వచ్చినప్పుడు 'ట్రయాక్టిన్' మాత్రలు రోజుకి 1 వంతున 3 రోజులు మాత్రం వాడితే మంచిది.

# మీనాక్షి శాపం

అవిడ కళ్ళు, నోరు, చేతులు ప్రత్యేకమైన మహాత్యం కలవి. ఆంజనేయులకి స్వయాన పింతల్లి. ఆర్నెల్లకోసారయినా బంధు మిత్ర పరామర్శ చేయందే ఆవిడ నిద్ర పోలేదు. ఎక్కిన గుమ్మంలో తనకు లభించే వసరులని బట్టి ఆవిడ వుండేరోజులుపొడిగింపబడతాయి.

"రండత్తయ్యా"

పాపమ్మ తన సామాను లోపలిగదిలో భద్ర పరచుకుని హాల్లోకి వచ్చి, మీనాక్షిని పరిశీల నగా చూసి "మళ్ళీ నీళ్ళోసుకున్నావుటే" భళ్ళున నవ్వి పెళ్ళున మంచంపై వాలింది.

"నేను రోజా పోసుకుంటాలెండత్తయ్యా" పాపమ్మ రావడం ఏ మాత్రం ఇష్టంలేదన్నట్లు చూపులు విసిరి లోపలకి వెళ్ళింది.

కాని పాపమ్మ కలాంటివి లెక్క లేదు. దూషణ భూషణలు ఒకలాగే తీసుకుంటుంది 'అమ్మాయ్! మీనా కాస్త సింది కలియ పెట్టమ్మా. వెధవ ప్రయాణంలో వళ్ళు కదిలి పోయింది. ముందర కాస్త కాఫీనీళ్ళు పడేయ్" మీనాక్షి మరచి పోయిన అతిథి ధర్మాన్ని గుర్తు తెచ్చింది.

మీనాక్షి తనపట్టుచీర, ముఖ్యమైన విలువైన సామాను బీరువాలో పెట్టి తాళం వేసింది. హాల్లో వున్న అలారం టైంపీసు కూడా దాచేసింది పాపమ్మ తన కలవాటయి నట్లు చూసి "అంజిగాడేడే, అమ్మాయ్" అడిగింది.

"ఆఫీసులో వుంటారు..ఆయన్ని అర్జంటుగా కల్సుకుని వెళ్ళిపోతారా. పక్కింటి పిల్లాడ్నిచ్చి పంపుతాను"మనసులో రగులుతున్నది బయట పెట్టింది.

అనవసరంగా నోరు జారానే అనుకుని అంతలోనే సద్దుకుంది. "అంత పని నాకేం వుందే...రానీ! ఏలాగూ పదిరోజులుండేదాన్నే"

మీనాక్షికి టెంపరేచర్ తగిలింది.

అంజనేయులు రాగానే పిన్నినిచూసి మహ ఆనందపడ్డాడు. 'పిన్నీ' అంటూ కౌగలించుకున్నంతపని చేశాడు. అతడి ఆనందం వేరు. అతని కెన్నాళ్లనుంచో కందాబచ్చలి తినాలని వుంది. మీనాక్షి అలాంటి కూరలు ఎప్పుడూ వండదు ఆమెకితెలికగా ఐపోయేవంటలే కావాలి.

"ఎంత చిక్కిపోయావురా పిచ్చి తండ్రీ" పాపమ్మ ప్రేమ వర్షించింది. నువ్వు నవనవలాడేదాకా వెళ్ళనే వెళ్ళను అనుకుంది లోపల.

రాత్రి పడుకోబోయేముందు ఆంజనేయులు "ఏం మీనా! పట్టుచీర కట్టుకోలేదేం?" అనడిగాడు.

"వచ్చిందిగా మీ పిన్ని" వ్యంగ్యం విసిరింది.

"వస్తే"

"అన్ని మీకు కొత్తే. ఆ పాపిష్టి కళ్ళు పడితే ఏమైనా వుందా?"

"పూర్ సెంటిమెంట్స్"

"మీకలాగే వుంటుంది. క్రితంసారి చుక్కల చీర కట్టుకున్నాను. మీ పిన్నిగారు దీవించారు పదిలంఖనాలు చేశాను."

ఆంజనేయులేం మాట్లాడలేదు.

పాపమ్మ వచ్చి నాలుగురోజులైంది. పిండి వంటలూ గట్రా వండి పారేస్తోంది మీనాక్షి ఎన్ని సూటిపోటీ మాటలన్నా నవ్వేసి 'అనవే పిల్లా' అని ఉత్సాహపరచేది. మొండివాడు రాజు కంటే బలవంతుడు కదా! మీనాక్షేం చేస్తుంది? పోనీ తిని కూర్చుంటుందా... అంటే అదీ లేదు. అన్నిళ్ళూ ప్రదక్షిణంచేసి వస్తుంది. వాళ్ళు పరాకుగా వుంటే చిన్న వస్తువులేవయినా వుంటే పంచెలోనేదేసి తెచ్చేసి గోనె సంచిలో దాస్తుంది. సర్వలక్ష్మి ఇంట్లో నుంచి నీళ్ళు త్రాగి ఆమె లోపలికి వెళ్ళగానే గ్లాసు తెచ్చేయబోయింది. సర్వలక్ష్మి గుర్తు చేసింది.

"మరచిపోయానే పిల్లా! వయసు వచ్చి పడుతోంది" ఆ తప్పంతా వయసుకి అంటగట్టి వచ్చేసింది.

మరో ఘోరమైన పని కూడ చేసింది. మీనాక్షి తక్కిన వాటిని క్షమించగలిగినా... దాన్ని క్షమించలేకపోయింది.

పాపమ్మ రుక్మిణీ అమ్మాళ్ గడపతొక్కింది. ఆవిడ పెట్టిన అరటిపళ్ళు, మామిడిపళ్ళు తిని మీనాక్షిమీద లెక్కలేనన్ని చాడీలుచెప్పి వచ్చింది.

మీనాక్షి వాళ్ళ వంశం మంచిదికాదంది. ఎరక్కగోతిలో పడ్డామంది. ఇదంతా మా




ఆంజనేయులు దురదృష్టమంది. మీమీద అది కత్తిగట్టడం బుద్ధిలేని పనంది. మా మంచితనానికి కాలమానాలు లేవంది.

రుక్మిణీ అమ్మాళ్ సంతోషించింది.

ఇవన్నీ మీనాక్షికి తెల్సాయి. ఆటంబాంబులా ప్రేలింది. "నా యింట్లో పడి తింటూ నన్నే వీధిని ఎక్కిస్తావా? అసలు ఎవరు పిల్చారని వచ్చావ్? నీకూ మాకూ చుట్టరికం ఎక్కడా? అదెట్టిన అరటి పళ్ళతో లేనిపోనివి వాగుతావా? నీ దొంగ బుద్ధి పోనిచ్చుకున్నావుకాదు?"

పాపమ్మ అన్నీ ఒప్పుకుంది. "పెద్ద ముండనే..."

మీనాక్షి పాపమ్మ సామాను వీధిలో పెట్టింది. "ఏడింటికి రైలు వుంది. దాంట్లో పో... మళ్ళీ గుమ్మం ఎక్కక?"

"ఒరేయ్... అంజీ... చీకట్లో ఎక్కడికి పోనా" దీర్ఘాలు తీసింది.

ఆంజనేయులు మాట్లాడలేదు.

"ఆయన చెప్పేదేంలేదు... నడిక... మళ్ళీ రైలందదు."

"దబ్బుల్లేవే పిల్లా" ఆఖరి ఆయుధం ప్రయోగించింది.

కాని మీనాక్షి మెత్తబడలేదు. "ఆ కులకల్లా గోనెసంచి విప్పితే కనకవర్షం కురుస్తుంది. పోనీ నన్ను తియ్యమంటావా?"

పాపమ్మ రాంబాణంలా కదిలింది 'దీన్ని సాగదీస్తే సంచీ విప్పేలాగేవుంది,అనుకుంటూ, చిన్నగా మూల్గి "వస్తానురా అబ్బీ...పిల్లాడు జాగ్రత్త... ఈ సారి వచ్చేటప్పుడు వాడికో వెండిగిన్ని తెస్తాను. వస్తానే అమ్మాయ్.'

ఏమీ జరగనట్లు అతి సామాన్యంగాఅందరి దగ్గరా సెలవు తీసుకుని వెళ్ళిపోయింది పాపమ్మ. ఇలాంటివి ఎన్ని చూసిందో!

"వదిలింది పీడ" మీనాక్షి సంతోషించింది.

అంత అమర్యాద పూర్వకంగా పిన్ని వెళ్లిపోడం ఆంజనేయులికేమాత్రం యిష్టంలేకపోయింది. కాని అతను దాన్ని తెలిపోనీలేదు. మరోగాలి వాన అతడు భరించే దశలో లేడు.

మర్నాడు సాయంత్రం ఆంజనేయులు హడావిడిగా లోపలికి వచ్చాడు. మీనాక్షి టాయిలెట్ అవుతోంది. ఎర్రటి పట్టుచీర మంచం మీద రక్తం ముద్దలా పడి వుంది.

"ఓ పెందరాళే వచ్చారే... ముఖం కడుక్కోండి...టిఫిన్ తెస్తాను... గుళ్ళోకి వెళ్ళొద్దాం" మీనాక్షి జడల్లుకుంటూ అంది.




(గత సంచిక తరువాయి)

"నువ్వన్నది నిజమే సావిత్రీ."

"అబ్బ ... దొరగారి కిప్పటికి మాట తెమిలింది కాబోలు. ధన్యులం" అంది సావిత్రి వాటకీయంగా.

ఆ వాతావరణాన్ని చల్లబరుద్దామనే ఉద్దేశమావిడది. మోహన్ నవ్వేశాడు. నవ్వుతూనే సావిత్రిని దగ్గరకు తీసుకుని ఆమె కళ్లల్లోకి ఒకక్షణం చూసి ఇంక మాట పెంచకుండా అక్కడనుండి వెళ్లిపోయాడు. 'ఈ సావిత్రే లేకపోతే తన బ్రతుకు ఎంత దుర్భరంగా ఉండునో' అనుకుంటూ. ఆమె మాటలు అతనికి స్వాంతన కలిగించాయి.

ఆ సమయంలోనే రాధాకృష్ణ నుండి ఉత్తరం వచ్చింది లతే రాజీ కొడుకుని పెంచుతున్నట్లు. అతని మనసు ఊరట చెందింది.

## 34

సావిత్రికి ఒంట్లో బావుండడం లేదు. నెలలు నిండిన సావిత్రిని ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రి వరండాలో కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్న మోహన్‌ని పట్టుకుని బల్లమీద కూర్చో పెట్టాడు ఆనంద్. తనూ ఆపక్కనే కూర్చున్నాడు. నెప్పులొస్తున్నా కనలేక వెర్రి బాధ పడుతున్న సావిత్రిదగ్గర కూర్చోలేక కళ్ళు తుడుచుకుంటూ వీళ్లున్న చోటికి వచ్చింది సుశీల.

"ఎలావుంది సావిత్రికి?"

"ఎంత బాధపడుతుందో. భరించలేనండీ బాబూ. చూడలేకుండా వున్నాను పాపం. నిలవలేక పోతోంది. ఆ డాక్టర్ ఏం ఫర్వాలేదంటుంది. నాకు విపరీతమయినబాధగావుంది. ఏం డాక్టర్లో ఏమిటో" ఏడ్చేసింది సుశీల.

గాజు గుడ్లు వేసుకుని అలా చూస్తుండి పోయాడు మోహన్. అతనికి ఈ ప్రపంచమంతా గిరగిర తిరుగుతున్నట్లు ముక్కోటి దేవతలు తన్ను పరిహసించి 'ఈపాటి ఆనందం నీకు దక్కనిస్తామా?' అన్నట్లు, వికటాట్టహాసం చేస్తున్నట్లు అనుభూతి చెందాడు.

జీవితంతో పూర్తిగా రాజీ పడకపోయినా లోకం కోసం, సంఘం కోసం, తన కర్తవ్యమేదో సరిగా చేస్తున్నాననే మానసిక తృప్తిననుభవిస్తున్న తనకి అదికూడా లేకుండా చేస్తున్నాడా ఆ దేవుడు? అతనికేమీ కనిపించడంలేదు, వినిపించడంలేదు. మనస్ఫూర్తిగా సావిత్రిని తనకిమ్మని భగవంతుని ప్రార్థిస్తున్నాడు. మనసారా కోరుతున్నాడు. ఆ క్షణంలో అతనికింకే కోరికా లేదు. తనని ఏ కల్మషం లేకుండా ఆరాధిస్తోంది సావిత్రి. అటువంటి సావిత్రి దొరకడం తన పూర్వజన్మ ఫలం. తనకి సావిత్రి దక్కాలి. ఆమెలేని జీవితం... తన ఒంటరి జీవితం ... ఊహించలేక పోతున్నాడు.

మరో గంటకి సావిత్రికి పాప పుట్టింది. అందరి మనసుల్లోను బరువు తీరింది. పురిటి గదిలోకి వెళ్లిన మోహన్ అసలు పసిపాపను చూడలేదు. ఒళ్లంతా కళ్లు చేసుకుని సావిత్రినే చూస్తున్నాడు. తన మొరలాలకించి భగవంతుడు పంపిన సావిత్రిని రెప్ప వాల్చకుండా చూసుకుంటున్నాడు.

అప్పుడే కళ్లు విప్పిన సావిత్రికి ఒకపక్క మోహన్, మరోపక్క సుశీల, డాక్టర్, ఆనంద్, నర్సు, కనిపించారు. తను పడిన బాధంతా జ్ఞాపకం వచ్చింది. 'అయితే బ్రతికానన్న మాట.' పాపఏదీ ? తనకేంపాప ? పెదవుల కదిలకను బట్టి పాపని అడుగుతోందని గ్రహించుకుని "నీకు చక్కటి పాప పుట్టింది సావిత్రీ చూడు ఎంత బావుందో ?" అంది సుశీల.

సావిత్రి కళ్లు మెరిశాయి ఒక్క క్షణం. ఏదో మాట్లాడబోయింది.

"ఆవిడ చాలా నీరసంగా వున్నారు. పలకరించకండి. షీ విల్ బి ఆల్‌రైట్" అంటూ డాక్టర్ వెళ్లిపోయింది.

కళ్ళుమూసుకుని మగతలోకి జారిపోయిన సావిత్రిని చూసిన సుశీల కెందుకో మనసు బావుండలేదు. అంతరాంతరాలలో సన్నటి అనుమానం 'అది నిజంగా నీరసమేనా ?' అన్న అనుమానం రేఖామాత్రంగా సుశీల మనసుకి తోచింది. అయినా తను చేయ గలిగిందేమీ లేదు.

సుశీల అనుకున్నట్లుగానే సావిత్రిది మామూలు నీరసం కాదు. అది ఆమెని దివికి తీసుకపోయే సన్నాహంలోనే వుంది. మర్నాడు కూడా సావిత్రికి స్పృహరాలేదు.

"ఈ రాత్రి గడవాలి" అన్నారు డాక్టర్లు. వైద్యులందరూ వైద్యంలో సిద్ధహస్తులు. నిపుణులంతా సావిత్రిని ఈ లోకంలోకి రప్పించాలనే తాపత్రయ పడుతున్నారు, చేయగలిగిందంతా చేస్తున్నారు.

"ఈ రాత్రి గడవాలి" అనుకున్నారు. ఆ రాత్రి గడవలేదు. ఏడుస్తున్న ఆత్మీయుల్ని వాళ్లఖర్మ కొదిలేసి సావిత్రి భువి నుండి దివికి సుమంగళిగా వెళ్లిపోయింది.

**జరిగిన కథ : 12** రిట్రెంచ్‌మెంట్ వల్ల నిరుద్యోగి అయిన జూనియర్ ఇంజనీరు రాధాకృష్ణ డాక్టర్ శివరాం దగ్గర డ్రైవరుగా చేరతాడు. డాక్టర్‌కి పక్షవాతంవచ్చి ఆయన కుటుంబం చాకినాడ వెళ్లిపోతుంది. మోహన్ ఆత్మహత్యా ప్రయత్నాన్ని వివరిస్తూ ఆనంద్ రాసిన బాబు అందుకున్న రాధాకృష్ణ వాల్తేరు వెళతాడు. మిత్రులు ముగ్గురూ కలిసి వ్యాపారం ప్రారంభిస్తారు. మోహన్ వివాహితుడని తెలియని లత అతనికి దగ్గరవుతుంది. రాధాకృష్ణ ద్వారా విషయం తెలుసుకొని మోహన్ జీవితంలో నుంచి తప్పుకోవడానికి నిశ్చయించు కుంటుంది. రాధాకృష్ణకి తిరిగి ఉద్యోగం వస్తుంది. కుసుమకి వచ్చిన సంబంధం రాధాకృష్ణ ఒకప్పుడు డ్రైవర్‌గా పనిచేశాడన్న వంకతో తప్పిపోయే పరిస్థితి వస్తుంది. మరో అయిదువేలు ఎక్కువయివ్వడానికి సిద్ధపడి రాధాకృష్ణ ఆ సంబంధాన్ని ఖాయపర్చుకు రావడం కుసుమకి చాలా బాధని కల్గిస్తుంది. అనుకున్న ముహూర్తానికి కుసుమ పెళ్లి డాక్టర్ శివరాంగారి అబ్బాయి రఘుతో జరుగుతుంది. రాజీ కొడుకుని తానే పెంచుకోడానికి నిశ్చయించు కుంటుంది లత.

ఆంజనేయులు నీర్సంగా కూర్చున్నాడు. "మీనా...ప్రొద్దుట్నుంచి తిరిగినా పైసా అప్పు దొరకలేదు. రాత్రే యం.డి గారమ్మాయి పెళ్లి"

మీనాక్షి వెనక్కి తిరిగింది.

"ఏం పట్టు కెళ్లకపోతే ఎలా? బాగుండదు"


ఒక్క క్షణం ఆగి "ఈ పట్టు చీర యింకా ప్రారంభోత్సవం చెయ్యలేదు కనుక దీన్ని చదివిస్తాను. రేపు ఫస్టుకి చీర కొనే బాధ్యతనాది" పారం గణ గణా అప్పగించేశాడు.

మీనాక్షి ప్రాన్పడి పోయింది.

ఇదే సమయమని చీర పాక్‌చేసి ఆంజనేయులు కంగారుగా బయటకి వెళ్లిపోయాడు.

నర్సుకుమారి తొందర తొందరగా వచ్చి "అక్కా...శుభవార్త...ఆ రుక్మిణీ అమ్మాకి పట్టుచీరని వాళ్ల కుక్క చింపేసింది" అని చెప్పింది.

మీనాక్షిలో సంతోషరేఖలు వెలసాయి. ●



మహాలయకారిణి చల్లని చూపులతో, విశాల శీతల బాహువులతో సావిత్రిని ఎంతో ఆప్యాయంగా వాటేసుకుంది.

సుశీల కంటి నుండి నీరు వెల్లువలా పారుతోంది. మోహన్ స్థాణువై పోయాడు. కాలం కాటువేసింది. కాలచక్రపు ఇరుసు క్రింద నలిగిపోతున్నాడు తను. ఇంక లేవగలడా? అసంభవం. అసంభవం. కాలపు రుష ని కత్తుల్లాంటి కోరలు తన గుండెల్లో దిగబడ్డాయి. అంతే. ఇంక తను లేవడు. లేవలేడు. జీవచ్ఛవం లాంటి బ్రతుకు. 'సావిత్రి లేదు' 'సావిత్రి లేదు' సావిత్రి లేని తన జీవితం ...

ఆనంద్ అటు సుశీలని ఓదార్చి, పసిపాపని చూడమని చెప్పి, మోహన్ భుజంమీద చేయి వేసి నిమురుతూ కూర్చున్నాడు. తల పట్టుకుని రోదిస్తున్నాడు మోహన్ నిశ్శబ్దంగా.

మోహన్ తండ్రికి కొంచెం నలతగా వుంది. ఇంట్లో మంచంమీద ఉన్నాడాయన. మోహన్ తల్లి ఆయనకి సాయంగా ఇంట్లో వుండిపోయింది. వారికి కబురందాలి. శవాన్ని కదిలించే ఏర్పాటు చెయ్యాలి. అసలు మోహన్‌ని క్షణం వదలకూడదు. ఆనంద్ ఆలోచిస్తున్నాడు. కృష్ణవుంటే బావుండేది. ఎంత పొరబాటయింది. ఇలా జరుగుతుందనుకోలేదు. నిన్ననే అతనికి టెలిగ్రామ్ ఇవ్వవలసింది. ఎంత పొరబాటు? అతనుంటే తనక్కాస్త ధైర్యంగా వుండేది.

నిమిషాలు దొర్లాయి. సుశీల కాస్త సర్దుకుంది. కళ్లు తుడుచుకుని ఆనంద్‌ని చూసింది.

"సుశీలా?" పిలిచాడు.

"ఆ..."

పిలిచాడేగానీ ఏం మాట్లాడాలో తెలీలేదతనికి.

"కృష్ణకి టెలిగ్రాం ఇవ్వమంటారా?" అంది సుశీల తొట్టిలో పడుకున్న పాపకేసి చూస్తూ.

"ఊఁ" నీరసంగా అన్నాడు.

వెంటనే లేచి ఆస్పత్రి ఆవరణలో కొచ్చింది సుశీల. చంద్రయ్య కనిపించాడు. అతను మోహన్ ఇంటి పక్కింటి వారబ్బాయి. కోడలికెలావుందో కనుక్కు రమ్మందట మోహన్ తల్లి.

సుశీల కళ్లలో నీరు

"అయిపోయింది చంద్రయ్యా. అంతా అయిపోయింది లోపలికి వెళ్లిచూడు."

అతన్ని లోపలికి పంపి పోస్టాఫీసుకి వెళ్లింది సుశీల.
హడావిడిగా లోపలికి పరిగెత్తాడు చంద్రయ్య.

## 35

సావిత్రి అంతిమయాత్రకి వెడుతోంది. ఆ వీధిలో జనం మూగారు. ఆ అంతిమ యాత్ర. చూడ్డానికి వచ్చి పువ్వులు జల్లారు, పసుపు, కుంకుమ జల్లారు అందంగా అలంకరించిన పల్లకీలో సావిత్రి పసుపుపచ్చగా నిండుదనంతో ఈశ్వర సాన్నిధ్యాన్ని చేరుకుంటోంది. హంస ఎప్పుడో ఎగిరిపోయినా శరీరాన్ని ఇప్పుడే పంపుతున్నారు. సావిత్రిని కన్నవారి శోకం అందరి గుండెలు బద్దలు చేస్తోంది. ఆ శోకంలో సుశీల దుఃఖం కలిసిపోయింది.

పాడె లేచేసరికి బావురుమన్నాడు మోహన్. పట్టుకోడం కష్టమైపోయింది కృష్ణకి, ఆనంద్‌కి. సాగింది యాత్ర. ఇది మహాయాత్ర. పుట్టిన ప్రతి జీవి సమయమొచ్చేసరికి తరలివెళ్లే విచిత్ర యాత్ర. భగవంతుని పిలుపందుకుని సుఖంగా వెళ్లిపోయే సుదీర్ఘ యాత్ర.

చితికి నిప్పంటించి అక్కడే కూలిపోయాడు మోహన్. నిప్పంటుకుంటే ఉంటుకున్నాక మరి ఆగదు, ఆ జ్వాల. నలువైపుల విస్తరిల్లింది.

అగ్నిదేవుడు వేయి నాల్కలతో ఆవురావురుమంటూ ఆసుందర శరీరాన్ని తనలో ఇముడ్చుకుంటున్నాడు, అతని ఆకలికి, ఆకలా? కాదు విపరీతమైన క్షుత్తుకు ఆహుతై పోయింది సావిత్రి. ముగిసింది ఆ జీవితం. అంతా ముగిసిపోయింది.

* * *

"పాపను నీకిచ్చేస్తున్నాను ఆనంద్. నువ్వు పెంచుకో" అన్నాడు మోహన్ ఆరాత్రి.

"సంధిమాటలు కావు కదా?" అనుకున్నాడు ఆనంద్.

"ఏమిట్రా? మతిగాని పోయిందా?"


"మతా? ఇంకెక్కడిది? జీవితమే ముగిసిపోతే" మోహన్ కళ్లు నీళ్లకుండలయ్యాయి.

రాధాకృష్ణ మోహన్‌ని దగ్గరకుతీసుకుని "ఊరుకో మోహన్" అన్నాడు.

"ఏం ఊరుకోను? ఏం చూసుకుని ఊరుకోను? ఈ పాపని ఎవరు పెంచుతారు?"

ఒక్కతే పడకమీద బుల్లి బుల్లి చేతులు మెల్ల మెల్లగా కదుపుతూ పడుకున్న పాపను చూస్తూ అన్నాడు మోహన్.

"కాస్త పనుంది. ఈ పాపను చూసుకుంటూ ఉండండి" అంటూ పాపని అక్కడ



పడుకోబెట్టి లోపలికెళ్ళింది సుశీల అయిదు నిమిషాల్రకితం.

నిజమే! ఎవరు పెంచుతారు ? మోహన్ తల్లి ముసలిదై పోయింది. సావిత్రి తలి దం్రడులకది కుదరని పని. వాళ్ళు అంత వున్నవాళ్ళూకాదు, అదీకాక వాళ్ళింట్లోనే బోలెడు మంది బలగం.

"నువ్వు పెంచుకో" అన్నాడు మోహన్ మళ్ళీ.

"చూద్దాంలే, కాస్త నడుంవాల్చు, అ పక్కగా" అన్నాడు ఆ నం ద్ వెనక్కి వాలిపోతూ.

మూడు రా్తులు మనసగా ని్రదలేదు. శరీరం అలసిపోయింది. ని్రద కళ్ళల్లోకి జారుకువస్తోంది. అలా పక్కకి ఒరిగిపోయి ని్రదలోకి జారుకున్నాడు ఆనంద్. రాధాకృష్ణ మోహన్‌ని కూడా పడుకోమని చెప్పి తను పాపను చూస్తూ ఆడుకుంటూ కూర్చు న్నాడు సుశీల వచ్చేదాకా.

ఆ రా్రతి ఎవరికివారు ఎక్కడికక్కడ సొమ్మసిల్లి ని్రదపోయారు. మో హ న్ మా్రతం...

* * *

ఆనంద్‌ని కుదిపి లేపాడు రాధాకృష్ణ. ఆనంద్‌కి తెలివి వచ్చేసరికి ఎవరో సన్నగా ఏడుస్తుండటం వినిపించింది. కూతురు కోసం ఏడుస్తున్నారు ఆమె తలిదం్రడులు అనుకున్నాడు ఆనంద్.

"ఆనంద్. మెలకువ రాలేదూ ?"

"వచ్చింది" కళ్ళు మంటలు, కనురెప్పలు కాలిపోతున్నాయి.

"మోహన్ వెళ్ళిపోయాడు ఆ నం ద్. ఎక్కడికో. ఈ ఉత్తరం చూడు"

## మ మ త ల వం తె న

రాదాకృష్ణ ఏదో కాయితం అందించాడు ఆనంద్‌కి. ఆనంద్ ని్రద మత్తంతా ఒక్క సారి వదిలిపోయింది.

'మోహన్ వెళ్ళిపోయాడు' అన్న మాట కొరడాలా తగిలింది. అనుకున్నంత అయిం దన్నమాట. గత రెండు రోజులుగా ఏది జరగ బోతుందనుకుని కంటికి రెప్పలా కాపాడు కున్నాడో...అది జరిగిపోయింది. ఇంకేమిటీ ? నిన్నరా్రతి అందరూ ఆదమరిచి ని్రదపోతున్న ప్పుడు మోహన్ వెళ్ళిపోయుంటాడు కాయితం వణుకుతున్న చేతులతో విప్పాడు. నీటిపొర అక్షరాలను మసక చేసింది. చొక్కా అంచుతో కళ్ళు వత్తుకుని కాయితం మడత సవిరేసు కున్నాడు.

ఆనంద్,

ఈ ఉత్తరం కృష్ణకి కూడా. ఏం రాయాలో తెలీడంలేదు. ఈ పరిసరాలు చాలా దుర్భరంగా వున్నాయి వెళ్ళిపోతున్నాను, ఎక్కడికో నాకేతెలీదు. జీవితం అందించే చేదును భరించే శక్తి నాలో లేదింక. తీపి అందుకునే ముందు విధి దాన్ని తీసిపారేసింది. ఇంక నేను భరించలేను ఆ నం ద్. సా వి ్రతి మరణం నాలో చాలా కదలిక తెచ్చింది. నా కంతా ఏమిటో పిచ్చిగా వుంది. ఇంక ఈదెబ్బ లకి నేను తట్టుకోలేను,

పాపను నువ్వు, సుశీల కంటికి రెప్పలా కాపాడుతారని నాకు తెలుసు. నాన్ననిఅమ్మని, అన్నయ్య దగ్గరకు పం పెయి వారి చివరి రోజులు అన్నయ్య దగ్గర ్రపశాంతంగా గడు స్తాయని నాకు తెలుసు.

ఇం కె వ రి బా ధ్య త నాకు లేదు ఏ బాధ్యతలు తీసుకోలేనని మీకు తెలుసు, ఆ భగవంతుడికీ తెలుసు, అందుకే ఏ బంధాలూ లేకుండా చేశాడు.

చితికి నిప్పంటించనివ్వలేదు నన్ను మీ రంతా. కారణం నాకు బాగా తెలుసు. తెలిసే చేశాను. ఇంక ఈజీవితం ఇలా వెళ్ళవలసిందే. సావి్రతి ఆత్మకు శాంతి కలగాలంటే ఆమె చితికి నా స్వహస్తాలతో అగ్ని అంటించడ మొక్కటే నే చెయ్యగలిగేది పరిస్థితుల్లో. అప్పుడే ఆమె ఆత్మకు శాంతి.

అందరూ ఒళ్ళుమరిచి, అలిసిపోయి ని్రద పోతున్నారు. సావి్రతి కన్నుమూసిన క్షణమే పారిపోదామనుకున్నాను. కానీ నువ్వు నా నీడలా వున్నావు. ఎలా వెళ్ళను ?

ఈ రా్రతి, అంతా ్రపశాంతంగా వుంది.

ఈ క్షణం, దేవుడు నాకు ్రపసాదించిన క్షణం. ఈ క్షణం వదిలితే మరి రాదు. అందుకే జారవిడవ దలుచుకోలేదు. ఈ చీకట్లోకి నిర్భయంగా నడిచిపోగలను.

క్షమించండి మీ ఇద్దరూ నన్ను. ఎలా నా ్రపేమను అందించగలను ? మాటలతో మా్రతమే. అంతకంటే నేనేం చేయలేని అసమర్థుణ్ణి.

్రపాణాలు తీసుకోనని మాట ఇస్తున్నాను. ఎప్పుడు చూడాలనిపిస్తే అప్పుడు వస్తాను.

సెలవ్ !

మీ

మోహన్.

అంతవరకు బిగపెట్టుకుని వున్న దుఃఖం ఆ నం ద్ లోం చి ఉబికి పైకొచ్చింది. ఆ వుత్తరం చదవగానే. రాధాకృష్ణను పెన వేసుకుని దుఃఖిస్తున్నాడు.

"కృష్ణా, మన మోహన్."


పెదవులు బిగించి వస్తున్న దుఃఖాన్ని ఆపుకున్నాడు రాధాకృష్ణ.

తాము ముగ్గురు కలసినప్పటి నుండి ఇప్పటిదాకా ఒకరి కష్టసుఖాల్లో మరొకరు పాలు పంచుకోడం కళ్ళకు కట్టింది. మోహన్ జీవితం ఏమిటి ఇలా అయిపోయింది?

సుశీల పాపనెత్తుకుని వీళ్ళున్న చోటికి వచ్చింది. మోహన్ వెళ్ళిపోయిన వార్త ఇంట్లో ఎప్పుడో తెలిసింది. పాప సంరక్షణ సుశీలే చేస్తోంది.


"కృష్ణా, ఈ పాప తలిదం్రడులు లేని దయింది. చూశారా?" అంది సుశీల వస్తూనే.

"అలా అనకండి, సుశీలా, ఈ పాపకి మీ






రుచులు చిందేది.
కమ్మదనాలు విరిసేది.
ఉత్సాహాన్ని పెంచేది.
దాహాన్ని తీర్చేది.
ఉత్తేజాన్నిచ్చేది.
'ల్డ్ స్పాట్®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది!
విందులలో వినోదాలలో అందరికీ
ఆనందానుభూతిని కలిగిస్తుంది!
సన్నివేశం ఎలాంటిదైనా సరే
అద్భుతమైన రసపుష్టిని కూర్చేందుకు
గోల్డ్ స్పాట్ అపురూప సాధనం!




Gold Spot

® రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.
ఆరెంజ్ కమ్మదనాలు గల
'గోల్డ్ స్పాట్' ఆమోదింపబడిన
సువాసనలు, రక్షణ పదార్థాలు కలది.

AIYARS-PB 3 TL

# లక్క కథ

**ఇటిక్యాల మాణయ్య**

పరిశ్రమలకు పనికివచ్చే అనేక ముడి పదార్థాలలో లక్క ఒకటి. భారతదేశము, థాయిలెండ్ దేశాలలో లక్క ఎక్కువ మోతాదులో ఉత్పత్తి అవుతోంది. మనదేశంలో బీహార్, మధ్యప్రదేశ్, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్‌లలో లక్క ఎక్కువగా లభ్యమవుతోంది. లక్క సంస్కృత పదము. ''లక్ష(తు)''వృక్షము నుండి లభిస్తున్నందువల్ల ఈ ముడిపదార్థాన్ని ''లక్క'' అని పిలిచే ఆచారం వుంది. ఈ చెట్టును ''కాగోంద్'' అనికూడా పిలుస్తారు. లక్కనుంచి లక్ష అను పదము ఉత్పత్తి అయింది. ఎందుకనగా ఈ చెట్టుపై లక్క ఉత్పత్తిచేసే లక్షలకొలది క్రిములుంటాయి. మహాభారత కాలములో కౌరవులు పాండవులను లక్కతో నిర్మించిన గృహానికి ఆహ్వానించి సజీవ దహనం చేయ ప్రయత్నించారు. ఈ విధంగా లక్క కురుపాండవ కాలంలో కూడా ఉపయోగంలో ఉందని ఆధారం లభిస్తోంది. మొదటిసారిగా 1855 సం. లో కలకత్తాలో లక్కను శుభ్రపరిచే కర్మాగారము నెలకొల్పారు.

లక్క ఒకవిధమైన క్రిమి నోటినుండి బయటపడే ఉమ్మిద్వారా తయారవుతుంది. ఈ క్రిమిని ''లాస్సిఫర్ లాక్'' అనే పేరుతో పిలుస్తారు. ఈ క్రిమి సుమారు 0.5 మి పొడవుంటుంది. ఈ క్రిములలో ఆడ, మగ తెగలుండును. ఒక్క స్త్రీ జాతి క్రిమి సుమారు 300 గ్రుడ్లు పెడుతుంది. ఈ గుడ్లనుండి 1/3 భాగము మగజాతి క్రిములు ఉత్పత్తి అవుతాయి. స్త్రీ జాతి క్రిములు చలనము లేకుండా ఒకేచోట స్థిరంగా ఉంటాయి. స్త్రీ, పురుష క్రిముల కలయిక తర్వాత సర్వసాధారణంగా పురుష క్రిములు చనిపోతాయి. లక్క స్త్రీ క్రిములనుండి ఉత్పత్తి అవుతుంది. సామాన్యంగా స్త్రీజాతి క్రిములు 14 వారముల కొకసారి గ్రుడ్లు పెట్టాయి. ఈ క్రిములు చెట్లపై నివాస మేర్పరచుకొని ఉంటాయి. మనదేశంలో ''పాలస్'', ''కుసుమ్'', ''గాట్'', బెర్ అను చెట్లద్వారా లక్క పొందబడుతోంది. ఈ లక్క చెట్ల ఆకుల పైనుండి, కొమ్మల పైనుండి సేకరింపబడుతుంది. మొదట ఈ ముడిలక్కను చూర్ణంగాచేసి, నీటిలో వేస్తారు. ఇట్లు శుభ్రపరచిన లక్కను సిమెంటు పలకలపై ఎండబెట్టారు. ఎండిన లక్కను సంచులలో నింపి, ఈ సంచులను బొగ్గులతో కాలే పొయ్యిలవద్ద ఉంచుతారు. లక్క కరుగుతుంది. కరిగిన ఈ లక్కను వేర్వేరు అచ్చులలో పోసి, కడ్డీలు, బిళ్లల రూపములో పోత పోస్తారు. అమెరికా, బ్రిటన్, రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్‌లలో ఈ ముడి పదార్థాన్ని పరిశ్రమలలో వాడ్తారు. దీనిని గాజుల తయారీలో, సీళ్లు వేయడంలో, గ్రామఫోను రికార్డులలో ఉపయోగిస్తారు. ★

---

ఇద్దరే తలిదండ్రులు. మోహన్ కోరిక కూడా అదే. మీరు పెంచండి. ఒకసారి ఆపాపని ఇలా ఇవ్వండి. అలా తీసికెడతాను. మీరు కొంచెం వీడిదగ్గర కూర్చోండి. ధైర్యం చెప్పండి. ఇంక ఈ పాపాయి భారం మీదే''పాపను పొత్తిళ్లల్లోకి తీసుకుని సావిట్లోకి వెళ్లాడు. అక్కడంతా ఎవరో బంధువులు. మోహన్ తల్లిదండ్రులు ఎక్కడున్నారో కనుక్కుని అక్కడికి వెళ్లాడు. మోహన్‌తల్లి సొమ్మసిల్లి పడుకొని ఉంది మూల. తండ్రి దిళ్లు కానుకుని కూర్చున్నాడు. ఎక్కడలేని దైన్యం వారి మొహాల్లో స్పష్టంగా కనబడింది.

''నాయనా కృష్ణా, మా వాడు...''ఆయన గొంతు పూడుకు పోయింది.

పాపతో సహా మంచంమీద కూర్చున్నాడు రాధాకృష్ణ. మెల్లగా కబుర్లలోకి దింపి ఆయన్ను ఊరడిస్తున్నాడు.

మోహన్ చెప్పిన పని చెయ్యాలి కదా! వీరిని పెద్దబ్బాయి దగ్గరకు పంపే ఏర్పాట్లు చెయ్యాలి.

## 36

సావిత్రి మరణ వార్తే చలింపచేస్తే మోహన్ పరారీ మరింత క్రుంగదీసింది లతని. మోహన్ పరారైన రోజే కృష్ణ ఓ కార్డు

# మమతల వంతెన

రాసి పడేశాడు లతకి. చాలాచిన్న ఉత్తరం. ఎన్నో పనులమధ్య ఎలాగో వీలుచూసుకుని, లతని గుర్తు తెచ్చుకుని అదీ ఓ బాధ్యత క్రింద తీసుకుని ఉత్తరం వ్రాశాడు కృష్ణ. ఉత్తరం చిన్నదైనా కొండంత దుఃఖాన్ని అందించింది లతకి.


జీవితంలో ఓడిపోయింది ఒకసారి. అయినా నిలదొక్కుకుని రాజీపడింది. మోహన్‌ని చూసిన క్షణం చాలా అమూల్యమైందని లత అభిప్రాయం.పిచ్చిగా ప్రేమించి ఆరాధిస్తోంది. 'మోహన్', 'మోహన్' వెర్రిగా కలవరిస్తోంది. విశాఖపట్నంలో సుఖంగా ఉంటున్నాడని తెలిశాకే తన మనసు కుదుటపడింది. కానీ ఏమిటిప్పుడీ అఘాతం? తనకి తెలుసు అతను చాలా సున్నిత మనస్కుడు. ఈదెబ్బకు అతను తట్టుకోలేడు. అసలు మనిషిని శ్మశాన వైరాగ్యం కమ్ముకోదూ? ఆ వైరాగ్యంలో మనిషికి ఏ ఆలోచనలూ ఉండవు. లత మనసు మనసులో లేదు. బాగా గాయపడింది. దిగులు పెట్టుకుని చిక్కిపోతోంది. ఉత్తరం అందిన వెంటనే విశాఖ వెళ్లి రెండు రోజులుండి వచ్చింది. ఏ పని చేస్తున్నా యంత్రంలా చేసుకుపోతోంది. చేస్తున్న పనిలో శ్రద్ధ తగ్గింది. ఆస్పత్రిపని కొన్ని రోజులు మానేద్దామనుకుంది. కానీ ఏదో పనిమీద కాకినాడ వచ్చిన రాధాకృష్ణ ఆ పని చేయొద్దని సలహా ఇచ్చాడు. ఏదయినా పనిమీద దృష్టి కేంద్రీకరిస్తే మనసుకి శాంతి లభిస్తుందని చెప్పాడు. మెల్లిగా కొన్నాళ్లకి కోలుకుంది లత. మామూలు మనిషయింది. అదీ తలిదండ్రుల బలవంతంమీద, రాజీవ్ కోసరం.

మోహన్ జీవితంమీద విధి తీసిన దెబ్బ చాలా బలమైంది. అతను కోలుకోగలడా? అన్నది ప్రశ్నగా మిగిలిపోయింది లతదృష్టిలో.

## 37

రాధాకృష్ణ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి మోహన్ వ్యాపారం అంది పుచ్చుకున్నాడు. స్నేహితులిద్దరూ ఒకేచోట ఉండాలనుకున్నారు. శారదకీ కాస్త చోటు మార్పు. ఆనంద్ పాప కేరింతల్లో కాస్త తేరుకున్నాడు. ఆనంద్, రాధాకృష్ణ ఏరి ఏరి పాపకో చక్కని పేరు పెట్టారు. వందన. అందంగా నవ్వుతుంది వందన. చక్కగావుంది. సుశీల కిప్పుడు ఎడతెరపిలేని పని. ఉత్సాహంగా వుంటోంది. ఎప్పుడూ వందన ధ్యాసే.

''నన్ను మర్చిపోతున్నావు సుశీలా'' అని



విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO.LTD.
HYDERABAD
అచ్చమైన
మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం
అనుభవించండి.
53*
పైసలకు
10
వి ఎస్ టి తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుబోయే సిగరెట్!

ఆనంద్ ఎప్పుడేనా అంటే "ఊరుకోండి మరీను. వందన పరాయిదా ఏం ?" అంటూ మందలించేది. మునుపటి ఆ అలసత్వం, స్తబ్దత్వం సుశీలలో మచ్చుకైనా లేదు. చలాకీగా వందనభారం మోసేస్తున్న సుశీలని చూచి చాల సంతోషపడ్డారు ఆనంద్, రాధాకృష్ణ.

* * *

సంక్రాంతి పండుగ రోజులు. వందనకి భోగిపళ్ల పండుగ పెద్ద ఉత్సాహంగా జరిపింది సుశీల.

ఈ పండక్కి లతని ప్రత్యేకం ఆహ్వానిం




## మమతల వంతెన

చారు ఆనంద్, రాధాకృష్ణ. సుశీల కిష్టం లేదు. అయినా మునుపటంత మొండిగా వుండటంలేదు ఆమె. 'వందన మార్చేసింది సుశీలని' అనుకున్నాడు ఆనంద్. సంక్రాంతి మూడు రోజులు కొంచెం సరదాగానే గడిచినా మోహన్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనబడింది వాళ్లందరికీ.

మోహన్ వెళ్లిపోయి సంవత్సరం అయింది. అతని ఆచూకీ అసలు లేదు.

* * *

'స్నేహితుల ముగ్గురి జీవితాలు ఎంత చిత్రంగా తయారయాయి' రాధాకృష్ణ రోజూ తలుచుకుంటూ వుంటాడు ఇలాగ. మోహన్‌ని తలుచుకుని అతను దుఃఖించని క్షణం లేదు. లతకి సలహా అయితే ఇవ్వగలిగాడు గానీ తను మాత్రం ఈ దెబ్బనుంచి కోలుకోలేక పోయాడు.

ఆనంద్ ఆ దుఃఖాన్ని కొంతమరచినట్లే వున్నాడు. ఆనంద్, సుశీల జీవితాలకి వందన రాక కొత్త మలుపు. అందుకే అతనికా ఉపశాంతి. కానీ రాధాకృష్ణకు మాత్రం సావిత్రి మరణం, మోహన్ పరారీ పచ్చి పుండులా వుంది. అతను చాలా దిగులుపడిపోయి పరధ్యానంలో వుంటున్నాడు.

ఎలా వుండేవారు ముగ్గురూ ? ముగ్గురి జీవితాలు ఎలా అయిపోయాయి? నిజానికి ఆనంద్ దంపతులు పిల్లలు లేని కారణంగా ఎంతో చిరాగ్గా, మనోవేదనతో వుండేవారు. మోహన్ జీవితం ఒడ్డున పడిందనుకుంటే చూస్తూ చూస్తూ వుండగా ముంచేసింది. ముగ్గురిలో తన బ్రతుకే మెరుగు. ఇప్పుడు ఆనంద్ కూడా బాగానే వున్నాడు. కానీ కృష్ణకి మనశ్శాంతి లేకుండా పోయింది. ఈ జీవితం ఎందుకు కొందరికి ముళ్లకంపనే అందిస్తుంది ? మరి కొందరికి పువ్వుల మాలనే అందిస్తుంది? జీవితమంటే ఓ రకమైన భయం. ఈ బాటనిండా రాళ్లు, ముళ్లు ... వెంటనే రాధాకృష్ణకి ఎప్పుడో శారదతో పెళ్లయిన కొత్తలో చూచిన జలపాతం, అక్కడ తనన్న మాటలు గుర్తుకు వచ్చాయి. ఈ మధ్య మరి మరీ జ్ఞాపకం వస్తున్నాయి. నీటి ప్రవాహం లాంటి జీవితం. ఆ ప్రవాహం మధ్య బండరాళ్లు. ఆ బండలన్నీ తప్పించుకుని సెలఏరు గల గల

### కృత్రిమ చర్మం

అమెరికాలో అక్రాన్ పిల్లల ఆస్పత్రిలో గల డాక్టర్ హోవర్డ్స్ ఐజిల్, డాక్టర్ ఆరాన్ ఫ్రీమన్ అనే ఇద్దరు డాక్టర్లు పంది చర్మాన్ని ఉపయోగించి మానవ చర్మాన్ని తయారు చేసే పద్ధతి కనుగొన్నారు. వీరు మానవుని, కాలిన శరీరం నుంచి అంగుళం చర్మాన్ని తీసి చిన్న చిన్న ముక్కలుగ కోసి పంది చర్మంపై పరచారు. అది 3 వారాలలో 50 అంగుళాల చర్మంగా పెరిగింది. దీన్ని శరీరం కాలిన వ్యక్తి చర్మానికి అంటించారు. పంది చర్మం ఎండి ఊడిపోయింది. మానవ చర్మం రోగికి అతికి పోయింది. ఇలా ఏర్పడిన కొత్త చర్మం మీద వెంట్రుకలు మొలవవు. చెమట పట్టదు. చాలా సాఫీగా వుంటుంది అంటున్నారు.

శబ్దం చేసుకుంటూ విసురుగా పోతుంది. అలాగే జీవితం కూడా. బండరాళ్ల లాంటి కష్టాలని, అడ్డులనీ లెక్కచేయదు. అలా అలా సాగిపోతుంది. ప్రతిరోజూ ఇలాంటి ఆలోచనలే రాధాకృష్ణకి. అతనికీ బ్రతుకు బొత్తిగా బావుండలేదు. మనిషి నీరసపడి పోతున్నాడు కూడా.

"కృష్ణా ! నువ్వు మరీ చిక్కిపోతున్నావు ఈమధ్య. ఎందుకు ? మోహన్‌మీద బెంగ కాదుకదా !" అడిగాడు ఆనంద్ ఓనాడు. నవ్వేశాడు రాధాకృష్ణ. ఆ నవ్వు నీరసంగా, దిగులుగా వుంది.

"చెప్పు కృష్ణా" రెట్టించాడు ఆనంద్.

"ఏం చెప్పను ? అయినా తెలిసి ఏం చేస్తావు ?" ఎదురు ప్రశ్నవేశాడు.

"నిజమే. తెలిసి ఏం చేస్తాను? మోహన్‌ని తేగలనా ?" ఆనంద్‌లో నిరుత్సాహం.

"ఛ... బాధపడకు. నిజానికి బెంగగానే వుంది నాకు. కానీ బెంగెట్టుకుని చేసేదేం వుంది... ఇంతే ఈ జీవితంలో మనం చేయలేనివి కొన్ని వున్నాయి. డబ్బుంటే ఏదియినా చేయగలం అనుకుంటాం. ఇప్పుడు మనకు డబ్బు కొరతలేదు. ఆ డబ్బుతో మోహన్‌ని తెమ్మకోగలమా ?" చెమ్మగిల్లిన కళ్లతో

అన్నాడు రాధాకృష్ణ. ఆనంద్‌కి ఆశ్చర్యంగా వుంది. మోహన్ జీవితం కృష్ణని ఇంతగా కదిలించిందా? మరి... మరి... తనెందుకు ఇంత ధీమాగా వున్నాడు.

'వందన' 'వందన' అంటూ హృదయాంతరాలలో కేక. నిజమే! వందనరాక తన జీవితాన్నే మార్చింది. ఎక్కడలేని ఉత్సాహం ఆ పాప ఆట పాటలుచూసి. రాధాకృష్ణ మామూలు మనిషి కావడానికి మరో కొంత కాలం పట్టింది.

*   *   *

కొన్నిసంవత్సరాలు కాలగర్భంలో కలిశాయి.

యంత్రాల్లా జీవితాలు తయారయాయి. నెలకో, రెండు నెలలకో ఒకసారి లత వైజాగ్ వెళ్ళి పిల్లలతో గడిపి రావడం ఒకటే జరిగిన ప్రత్యేకత. వందననిచూసి వెడుతుంది లత. లేకపోతే ఆమెకి తోచదు.

[ఇంకా వుంది]

# ప్రశ్నావళి

### కె. రామలక్ష్మి

సి. ఎ. ఎస్. పేరేరు.

ఏ అంశాల ఆధారంగా ఒక వ్యక్తిని గొప్ప వ్యక్తిగా పేర్కొనవచ్చు ?

అది మన అవసరాన్ని బట్టికదా ఉంటుంది ?

జి. ఆర్. వరంగల్లు.

స్త్రీ ప్రేమ పొందుటకు ముఖ్యంగా కావలసినది ఏమిటి ?

స్త్రీ ఒక 'వస్తువు'గా కాక ఒక వ్యక్తిగా ఆదరించాల మనస్సు తరువాతే డబ్బు, హోదా, చదువు వగైరా.

ఎమ్. కె. ఆర్. విజయవాడ.

నే చెప్పిందే రైటు అనే వాళ్ళని ఏం చేయాలి ?

ఒక్క తెలివి తక్కువవాళ్ళని తప్పించి— ఎవరూ—ఎల్లప్పుడూ రైటుకాదు. అంచేత అలా అనుకునేవాళ్ళని— ఇగ్నోర్.

ఎమ్. ఎస్. బి. కావలి.

నేను ఎన్నో తప్పులు తెలిసో తెలియకో చేస్తూ ఉంటాను .. అన్నందరూ తెలివితక్కువ వాడంటారు . . .

నో ఎండర్ !

డి. పి. బిలాస్‌పూరు.

అమాయకులు, దుష్టులకు గల తేడా ఏమిటి ?

ఏం లేదు. అమాయకులు చేతకానితనంవల్ల. దుష్టులు—అతి తెలివిచేత మనని బాధిస్తుంటారు.

పి. యస్. హైద్రాబాదు.

నా కీఉద్యోగం మారాలని వుంది. కాని ధైర్యం లేదు ఏం చేయను ?

ధైర్యం లేకుండా ముందంజ వేయాలని ప్రయత్నించడం అర్థంలేని పని. ఉన్న పని సరదాగా చేయడం అలవాటు చేసుకో తమ్ముడూ, అసహ్యించుకుంటూ చేస్తే పని భారంగా తోస్తుంది.

సి. ఎ. ఎల్. గుంటకల్.

మా అత్తగారికి పదిహేనుమంది సంతానం. మా మామగారు పట్టించుకోరు . . .

మీరేనా కళ్ళు తెరవండి . . అత్తగారి అడుగుజాడలంటూ ఎట్టి ప్రాకులాడక . . . తిట్టుకుంటూ కొట్టుకుంటూ— తిండి పెట్టలేక, అగిలి ప్రశ్న చూపలేక— పేదరి పడి పెరగవలసిన దురవస్థ— పిల్లలకి కలుగనివ్వకూడదు.

కె. పి. ఆర్. సికింద్రాబాదు.

మీరేమని ప్రార్థిస్తారు ?

నేను చిన్నతనం నుంచీ క్రైస్తవ సంస్థల్లో చదువుకున్నాను. అంచేత "భగవాన్, పొగిడేవారి నుంచి నన్ను కాపాడు" అని ప్రార్థిస్తాను. ఎందుకంటే పొగడ్తలు "దొంగ నోట్లు". వాటి కోసం మనలోని కక్కుర్తి "మంచి నోట్లు" ఇచ్చేలా చేస్తుంది !

మీకు పాపభీతి ఉందా ?

ఉంది. నైతిక సూత్రాలన్నీ అనంతమయిన కాలంమీద లిఖించబడి ఉంటాయనీ, ప్రతి అబద్ధానికీ, ప్రతి పాప కార్యానికీ, ప్రతి కోర్కెకీ, ప్రతి ఆహానికీ— చివరికి ఖరీదు ఇవ్వవలసే ఉంటుందనీ— నమ్ముతున్నాను.

బి. వి. ఎస్. ఏలూరు.

ఏమండీ ఆడవారికి చదువుకోవడానికి అవకాశములు మగవారితో సమానంగా ఉండనక్కర లేదు. చదువుకున్న ఆడవారికి సంసారం మీద అభిలాష తక్కువ అయిపోతోంది . .

ఏ పాత రాతియుగం మనిషివయ్యా మహానుభావా ! . . . పోనీ ఆ అవకాశాలు మీరు తగ్గించుకొని హాయిగా సంసారం చేస్తూ— నాలుగు గోడల మధ్యా ఉండడానికి ప్రయత్నించకూడదా? ..

డి. వి. ఎస్. హైద్రాబాదు.

భార్యాభర్తల అనుబంధానికి సరియైన నిర్వచనం ఏమిటి ?

అది అనిర్వచనీయం. వ్యక్తులుగా ఒకరి నొకరు గౌరవించుకొంటూ, ప్రేమికులుగా ఆరాధించుకొంటూ—తల్లిదండ్రులుగా బాధ్యతలు—పంచుకుంటూ . . . ఉంటె— ఆ అనుబంధం పటిష్టమవడమే కాదు— శాశ్వత మవుతుంది.

కె. ఎమ్. ఆర్. కాకినాడ.

కోపానికి విరుగుడు లేదా ?

ఏకేం ? ఉంది. ఆలోచించడానికి కొంచెం వ్యవధి తీసుకోవడమే.

కష్టాలు లేని ఇల్లు ఉంటుందా ?

ఆ ఏ ఇంట్లో, అయితే పిల్లలు తాము పెద్దయ్యాక తమ తల్లిదండ్రుల్లాగా ఉండాలని కోరుకుంటారో ఆ ఇంట— పెద్దగా కష్టాలు ఉండవు.

ఎస్. వి. ఆర్. నందిగామ.

అనుబంధం ఆత్మీయత అనురాగం ఆప్యాయత— ఇవి కరువయిన మనిషి దేని కోసం బ్రతకాలి ?

అయ్యో ప్రస్తుతం కరువులేనిది దేనికో— ఆలోచించండి !

# నటి జూనియర్ శ్రీరంజని

## అకాల మరణం

ప్రముఖ నటి శ్రీమతి జూ. శ్రీరంజని ఏప్రిల్ 27 న మద్రాసులో అకాలమృతి చెందారు. ఈమె వయసు 40 సంవత్సరాలు.

తెలుగు చలనచిత్ర చరిత్రలో గొప్ప సంచలనం తెచ్చిన "గుణసుందరి కథ" (1949) లో నాయికగా సినిమారంగంలో ప్రవేశించారు. ఇప్పటికి దాదాపు ఎంద — తెలుగు, తమిళ చిత్రాల్లో నటించారు. ఈమె నటించిన ఆఖరి చిత్రం మధు పిక్చర్స్‌వారి "ఇంటి కోడలు."

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచనలు, వ్యాసాలు, బొమ్మలు మొదలైనవన్నీ పంపవలసిన చిరునామా :

సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వారపత్రిక,
గాంధీనగరం, విజయవాడ-3.

వ్యక్తుల పేర పంపరాదు — సం.

## హైదరాబాద్ నోట్ బుక్

(7వ పేజీ తరువాయి)

"ప్రజలు జీవితంపట్ల తులనాత్మక దృష్టిని అలవరచుకోవాలి" అని ఉపదేశించడం, ఆమె విద్వత్తుకు అనువంశిక సంస్కారానికి అనుగుణంగా వుంది. కాని ఈ తులనాత్మక దృష్టి ఎలా అలవరచుకోవాలో అర్థం కాదు. విద్యావిధానం ఆదర్శప్రాయమై జీవిత పద్ధతిని రూపొందించ దగినదిగా ఉండాలనడం మాత్రం ఆశ్చర్యంగానే వుంది. అధికారంలో వున్న ప్రతివారూ ఇలా ప్రాచీన గ్రంధాలను ఉదహరించి ఉపదేశించడం ఫ్యాషనయింది. శ్రీమతి మహిషి బాధ్యతగల మంత్రిణి గదా! కేంద్రంతో అలాటి విద్యా విధానం రూపొందించరాదూ? జీవితం పట్ల సమాన దృష్టి, సర్వ మానవ సౌభ్రాత్రం మనదేశంలో పుస్తకాల్లో వున్నాయే కాని, మనఃప్రవృత్తిలో కాదు. అధికారులు ఇలాటి స్నాతకోత్సవోప దేశాలుమాని విద్యార్థులకు ఏమి కావాలో చెబితే మంచిది.

**ఉపశ్రుతి :**

"కపులను వివరింపుము" ఒక పరీక్షలో ప్రశ్న. "జరుగుబాటు కపులు, తిరుగుబాటు కపులు, విరుగుబాటు కపులు—అవి కపులు ముత్తెంగులు" విద్యార్థి సమాధానం. ●



మద్రాస్ యూనివర్సిటీ సెంటినరీ ఆడిటోరియంలో యువనిర్మాత శ్రీ ఆనంద్ అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీతార ఆశాపరేక్ అనేక రకాల నృత్యాలు ప్రదర్శించింది.

**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna**